ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-10-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 257 పేజీలు : 10+4 వెల : 6.50



నేటి నుంచి ఎడ్‌సెట్ తుదిదశ కౌన్సెలింగ్ 6లో

సింఎం కెసిఆర్‌తో మాజీ మంత్రి పొన్నాల భేటీ 9లో




అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆయన విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ, యుపి మంత్రి నందగోపాల్ తదితరులు

### శాంతి, సౌభ్రాతృత్వం, రాజనీతిజ్ఞతల

## కలబోత అగ్రసేన్ మహారాజ్

### గొప్ప పాలనాదక్షుడాయన: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**మోడీ నేతృత్వంలో గొప్ప ఆర్థిక శక్తిగా భారత్: యుపి మంత్రి నందగోపాల్**

**సామాజికాభివృద్ధిలో వైశ్‌సమాజానిదే కీలక పాత్ర: డా॥ గిరీష్ కుమార్ సంఘీ**

ఘనంగా అగ్రసేన్ మహారాజ్ 5147వ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఆక్టోబర్ 15, ప్రభాతవార్త:** శాంతి, సౌభ్రాతృత్వంతో సమాజంలోని అన్నివర్గాల సంతులితఅభివృద్ధే ధ్యేయంగా అగ్రసేన్ మహారాజ్ రాజనీతిజ్ఞతతో పరిపాలన చేశాడని కేంద్ర పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. అగ్రసేన్ మహారాజ్ త్యాగ నిరతి, సహృదయతకు మారు పేరుగా నిలిచారనీ, సంపద ≫2

# పేదలకు కెసిఆర్ బీమా



తెలంగాణభవన్‌లో ఆదివారం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి బి ఫాం అందజేస్తున్న సిఎం కెసిఆర్. చిత్రంలో మంత్రి కెటిఆర్, ఎంపి నామా నాగేశ్వరరావు తదితరులు

- ఆసరా పింఛన్లు రూ. 5 వేలకు పెంపు
- 'సౌభాగ్యలక్ష్మి' కింద మహిళలకు రూ. 3 వేలు
- 'రైతు బంధు' సాయం రూ.16 వేలు
- దివ్యాంగుల పింఛన్ రూ. 6 వేలకు పెంపు
- 'ఆరోగ్య రక్ష' పరిమితి రూ. 5 లక్షలు
- తెల్లరేషన్ కార్డుదారులకు 'అన్నపూర్ణ' సన్నబియ్యం
- అర్హులైన పేదలకు రూ.400కే వంటగ్యాస్
- ఉద్యోగులకు మళ్లీ పాత పెన్షన్ విధానం
- అధికారంలోకి వచ్చిన ఆరేడు నెలల్లో హామీల అమలు
- బిఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిన సిఎం కెసిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్15:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించింది. బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల హామీలను మీడియాకు వెల్లడించారు. తమ పార్టీయే మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన కెసిఆర్.. అనేక ప్రజాకర్షక హామీలను ప్రకటించారు. తాము మూడోసారి అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు కొత్త హామీలను ఆరు నెలల్లోనే అమలు చేస్తామని చెప్పారు. అన్ని వర్గాల పరిగణలోకి తీసుకున్నామన్న సిఎం... రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం.. దాన్ని పేదలకు పంచడమనే విధానంతోనే తొలి నుంచి తమ ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. గతంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని... ఈసారి కూడా అలాగే చేస్తామన్నారు. గత ఎన్నికల ప్రణాళికలో చెప్పని అంశాలను సైతం అమలు చేసిన ఘనత తమదేనన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బిఆర్ఎస్ ప్రభుత్వమే ఎన్నికవుతుందని బలంగా విశ్వసిస్తున్నామని, మేం ఇచ్చే ఆ హామీలను మళ్లీ అధికారంలోకి వచ్చిన ఆరు,ఏడు నెలల్లో అమలు చేస్తామన్నారు.

**సిఎం కెసిఆర్ ప్రకటించిన కీలక హామీలివే...**

కెసిఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా: తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్‌క కార్డు కలిగి ఉన్న ప్రతి పేద ఇంటికి రైతు బీమా తరహాలోనే ఎల్ఐసి ద్వారా రూ.5లక్షల జీవిత బీమా. దీని ద్వారా దాదాపు 93లక్షల కుటుంబాలకు లబ్ధి. ఆసరా పింఛను రూ.5,016కి పెంపు: ప్రస్తుతం రూ.2,016 ఇస్తుండగా... తొలి సంవత్సరంలో రూ.3,016కు పెంచుతారు. ఏటా రూ.500ల చొప్పున ఐదేళ్లలో రూ.5,016 ఇస్తారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలకు పెంపు: దివ్యాంగుల పింఛను తొలి ఏడాది రూ.5వేలకు పెంపు. ఏటా రూ.300ల చొప్పున ≫9




ఆదివారం హుస్నాబాద్ బహిరంగ సభకు హాజరైన ప్రజలు. వేదికపై అభివాదం చేస్తున్న సిఎం కెసిఆర్

## రాయి, రత్నం తేడా తెలుసుకోండి

### కేంద్రం సహకరించకున్నా అద్భుత విజయాలు సాధించాం

### హుస్నాబాద్ 'ప్రజా ఆశీర్వాద' బహిరంగ సభలో సిఎం కెసిఆర్

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి/ హుస్నాబాద్, అక్టోబరు15, ప్రభాతవార్త:** దేశానికి మార్గదర్శిగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపేందుకు తాపత్రయపడుతున్నామని....తెలంగాణ అభివృద్ధి కోసం ఇక్కడి చైతన్య పరులైన ఓటర్లు ఆలోచించి ≫2



## పోల్ పోరు

### బిఆర్ఎస్‌కు బాలసాని బైబై

#### కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నాహాలు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ ఆ పార్టీకి గుడ్‌బై చెప్పారు. భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న బాలసానిని తప్పించి మరో నేత తాతా మధును నియమించడం పట్ల గత కొంతకాలంగా అసంతృప్తితో రగిలిపోతున్నారు. బాలసానిని బుజ్జగించడానికి మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌చేసిన ప్రయత్నాలు కూడా ఫలించకపోవడంతో మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు కూడా ఆయనతో మాట్లాడినా ఫలితం లేకుండా పోయింది. మరోవైపు బాలసాని లక్ష్మీనారాయణకు రాజకీయ గురువుగా ఉన్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్‌లో చేరడంతో పాటు ఖమ్మం అసెంబ్లీ సీటు కూడా తుమ్మలకే దక్కిన నేపథ్యంలో తుమ్మలతో కలిసి నడవడానికే బాలసాని ≫2

### రాహుల్, ప్రియాంక కొండగట్టు పర్యటన రద్దు

#### మారిన రూట్ మ్యాప్

**మల్యాల, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కొండగట్టు అంజన్న దర్శనం అనూహ్యంగా రూట్ మ్యాప్ మారిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 18న జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు నుండి ప్రారంభం కానున్న బస్సు యాత్ర రద్దయినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలిసింది. ఈనెల 18న రాహుల్, ప్రియాంక గాంధీ తెలంగాణలో ఎన్నికల ప్రచార శంఖారావాన్ని పూరించేందుకు మొట్టమొదటిగా కోరిన కోరికలను తీర్చే కొండగట్టు అంజన్న ఆలయం నుండి మొదలు పెట్టేందుకు రంగం చేసినప్పటికి భద్రత కారణాల దృష్ట్యా రాహుల్ పర్యటన ≫9

## కాంగ్రెస్ 'గెలుపు గుర్రాలు'



### 55 మందితో తొలి జాబితా విడుదల

### ఇంకా కొలిక్కిరాని 'లెఫ్ట్' చర్చలు

### తుమ్మల, పొంగులేటి పేర్లకు అడ్డంకిగా మారిన వామపక్షాలు

**హైదరాబాద్, అక్టోబర్ 15,ప్రభాతవార్త:** తెలంగాణ శాసనసభ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల తొలి జాబితా కాంగ్రెస్ విడుదల చేసింది. కాంగ్రెస్ ఏఐసిసి జన రల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ విడుదల చేస్తూ ప్రకటన జారీచేశారు. ఈ జాబితాలో టిపిసిసి మాజీ ఉపాధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆయన భార్య పద్మవతికి సీట్లుదక్కాయి. భారత రాష్ట్ర సమితి నుంచి రాజీనామాచేసి వచ్చిన మల్కాజిగిరి ఎంఎల్ఏ హన్మంతరావు కోరిక కూడా నెరవేరింది. ఆయన కొడుకు మైనంపల్లి రోహిత్‌కు మెదక్ టికెట్టుకేటాయించారు. హన్మంతరావుకు మల్కాజిగిరి సీటు ఖరారైంది. మొత్తంగా 55 మందికి తొలి జాబితాలో చోటు లభించింది. సీటుదక్కిన వారిలో సిట్టింగ్ ఎమ్మెల్యే సీతక్క, తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్రఅధ్యక్షురాలు మొగిలి సునీతతో పాటు ఐదుగురు మహిళా అభ్యర్థులు కూడా వున్నారు. రెండు ఎస్టీ నియోజకవర్గాల అభ్యర్థులపేర్లు, 12 ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లు ఖరారు చేశారు. లోక్‌సభ సభ్యులైన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వెంకటరెడ్డిలు కూడా సీట్లు పొందిన జాబితాలో వున్నారు. ఏడుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లు లభించాయి. సామాజిక సమీకరణాలు చూస్తే బ్రాహ్మణులకు రెండు నియోజకవర్గాలు, ముస్లింలకు మూడు నియోజకవర్గాలు, రెడ్లకు 18, వెలమ07ఎస్సీ 12,ఎస్టీ2 సీట్లు దక్కాయి. తొలి లిస్టులో బిఆర్ఎస్‌నుంచి ఇటీవల చేరిన ఖమ్మం అభ్యర్థిగా ప్రచారం జరిగిన తుమ్మల నాగేశ్వరావు, పాలేరదు అభ్యర్థి శ్రీనివాసరెడ్డి పేరు లేదు. శనివారం రాహుల్‌గాంధీ వీరికి టికెట్లు ఇస్తున్నామని వ్యక్తిగతంగా కలిసి చెప్పారు. మరోవైపు వామపక్షాలతో ఇంకా చర్చలు కొలిక్కిరాలేదు. చాలా కాలంగా స్క్రీనింగ్ కమిటీ చర్చోపచర్చలు కొనసాగించి తాత్కాలిక జాబితాను కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల సంఘంకు అందజేసింది. వివాదాలు లేని నియోజకవర్గాలలో అభ్యర్థులను ప్రకటించారు. పాతబస్తీలో ఎంఐఎంకు ధీటుగా ఏడుగురు అభ్యర్థులను ప్రకటించినది. ఇంకా 64 సీట్లు కు అభ్యర్థులు ప్రకటించాల్సి వుంది. తెలంగాణలో మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలు వుంటాయి. కామారెడ్డికి బదులు ఎల్లారెడ్డి టికెట్టు కావాలని షబ్బీర్ అలీ ప్రకటించడంతో అక్కడ టికెట్టు ప్రకటన చేయలేదు. ఇబ్రహింపట్నంలో రేవంత్‌కు కొమటిరెడ్డి వెంకటరెడ్డికి పొసగడంలేదు. ఫలితంగా ప్రకటన వాయిదా పడింది. అదేవిధంగా 20స్థానాలకు ఏకాభిప్రాయం కుదరక వాగ్వాదాలతో వర్గాల సిఖపట్లు జరుగుతున్నాయిఅనికార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. సూర్యాపేట అంబర్‌పేట ఖైరతాబాద్ వంటి నియోజకవర్గాలపై చర్చ వాడివేడిగా కొనసాగుతూనే వుంది. వామపక్షాల కారణంగా ఖమ్మం, పాలేరు అభ్యర్థుల ప్రకటన ఆగింది. ఉభయ ఖమ్మంలో నల్లేరపై 10 నియోజకవర్గాల్లో నడక అని చెప్పుకుంటున్న ఇంకా ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించకపోవడం ఏంటని బిజెపి బిఆర్ఎస్ నేతలు లిస్టుచూసి ≫2



ఆదివారం మండవ నివాసానికి వెళ్లిన రేవంత్, తుమ్మల తదితరులు

## 'చేయి'కలిపిన మండవ!

### ఇంటికి వెళ్లి కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానించిన పిసిసి చీఫ్ రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్15:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన నేతలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, మండవ వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌లోకి వేళ్లేందుకు సన్నద్ధమయ్యారు. ఈ ఇద్దరూ టిడిపి హయాంలో చక్రం తిప్పిన నేతలే.. ప్రత్యేక రాష్ట్రం రావడం. ఆ తర్వాత తెలంగాణలో టిడిపి హయాంలో చక్రం తిప్పిన నేతలే. ప్రత్యేక రాష్ట్రం రావడం.. ఆ తర్వాత తెలంగాణలో టిడిపి బలగం తగ్గడంతో రేవూరి... బిజెపి తీర్థం పుచ్చుకోగా... మండవకు ఇంటికెళ్లి మరీ కెసిఆర్ గులాబీ కండువా కప్పారు. పార్టీలు అయితే మారారు కానీ... ఏళ్లు గడుస్తున్నా ఈ ఇద్దరికీ ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదనే ఆరోపణలు మాత్రం అభిమానులు ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో అయినా తమను గుర్తించి టిక్కెట్లు ఇవ్వడం లేకుంటే కనీస ప్రాధాన్యత అయినా పార్టీ పెద్దలు ఇస్తారని భావించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో బిజెపి నుంచి బయటకు రావాలని రేవూరి... బిఆర్ఎస్ నుంచి బయటకు రావాలని మండవ భావించారని సమాచారం. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే ఒకప్పుడు కలిసి పనిచేసిన తన మిత్రులతో టిపిసిసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి టచ్‌లోకి వెళ్లారు. మండవ వెంకటేశ్వరరావు నివాసానికి టిపిసిసీ చీఫ్ రేవంత్‌రెడ్డి స్వయంగా వెళ్లారు. ఆయనతో పాటు ఖమ్మం జిల్లా కీలక నేత, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మరో మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి వెళ్లారు. అదీగాక ≫9

## వాడపల్లిలో 'కట్టల గుట్టలు'

### నోట్లతో పాటు కారును స్వాధీనం చేసుకున్న పోలీసులు



వాడపల్లిలో ఆదివారం నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 15 ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ గైడ్ ప్రకారం అంతర్ రాష్ట్ర చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి తనిఖీలు..క్షణక్షణం అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రభావితం చేసే నగదు,మద్యం, మాదకద్రవ్యాలు అక్రమ రవాణాను అరికట్టడానికి మూడు అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు చేస్తున్నట్లు జిల్లా ఎస్‌పి కె.అపూర్వ రావు తెలిపారు. మాడ్గులపల్లి టోల్‌గేట్ వద్ద ఎస్ఐ, సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా ఒక తెలుపు రంగు వాహనం అపకుండా వెళ్లగా ఇదే విషయాన్ని మాడ్గుల పల్లి పోలీసులు రాత్రిపూట విధులు నిర్వహిస్తున్న మిర్యాలగూడ డిఎస్‌పిని అప్రమత్తం చేశారు. మిర్యాలగూడ డిఎస్‌పి టూటౌన్ సిఐ నర్సింహ్మారావును అప్రమత్తం చేయగా అయన ఈదులగూడె సిగ్నల్ వద్ద కారను అపడానికి ప్రయత్నించంగా సదరు వాహనం అపకుండా వెళ్లగా వాడపల్లిలోని అంతరాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును మళ్లీ అప్రమత్తం చేశారు. అక్కడ ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్ బృందాలు బారికేడ్‌లు వేసి వాహనాన్ని అపి తనిఖీ చేయగా అందులో ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండగా వారిని విచారించి వాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలోని సీట్ క్రిందభాగంలో రహస్య గదులు తయారు చేసుకొని అందులో 3 కోట్ల నాలుగు లక్షల రూపాయలు అక్రమగా డబ్బు దాచినట్లు గుర్తించడం జరిగిందన్నారు. అనుమానితులు విపుల్‌కుమార్, అమర్‌సిన్హ్‌జాల ర్యాష్ డ్రైవింగ్ హైవేపై ప్రయాణికుడికి ప్రమాదం కలిగించడం, తనిఖీ చేసే పోలీస్‌అధికారికి విధేయత చూపకపోవడం వాహన రూపం మార్చి ప్రత్యేకమైన చాంబర్ ఏర్పాటు చేసినందుకు వివిధ సెక్షన్ల కిందకేసులు నమోదు చేసినట్లు ఎస్‌పి అపూర్వరావు తెలిపారు.డిఎస్‌పి వెంకటగిరి అధ్వర్యంలో సిఐలు నర్సింహ్మారావు, సత్యనారాయణ, ఎస్ఐలు రవికుమార్, క్రాంతికుమార్, సిబ్బందిని ఎస్‌పి అభినందించారు. కాగా ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో జిల్లా ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా ఇప్పటి వరకు 2800 మందిని బైండోవర్ చేయడం జరిగిందని జిల్లా ఎస్‌పి అపూర్వరావు తెలిపారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లగించి శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే డయల్ 100గాని సంబంధిత పోలీస్ అధికారులకు తెలియజేయాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా పోలీస్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు రూ.7.39 కోట్ల నగదు, 40లక్షల విలువ గల మద్యం, 1.71 కోట్ల విలువ గల గంజాయి, 80 లక్షల విలువ గల గోల్డ్ పట్టుకున్నట్లు తెలిపారు.

### బిజెపి జాబితా, మేనిఫెస్టో

## మరింత ఆలస్యం!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్15:** బిజెపి తెలంగాణ అభ్యర్థుల జాబితా విడుదలకు మరో మూడు రోజుల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ ఇంకా తెలంగాణకు చెందిన అభ్యర్థులపై ఎలాంటి చర్చ చేయలేదని సమాచారం. రేపో,మాపో కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశమై దీనిపై కసరత్తు చేయనున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ఎన్నికల కమిటీ కసరత్తు అనంతరం బిజెపి తొలి అభ్యర్థుల జాబితాను ప్రకటించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దీంతో కమలం పార్టీ టికెట్ ఆశిస్తున్న వారంతా ఉత్కంఠతో ఎదురు చూస్తున్నారు. మరోవైపు ఎన్నికల వేళ పకడ్బందీ మేనిఫెస్టోతో ముందుకెళ్లేలా కాషాయ దళం కసరత్తు చేస్తోంది. విద్య,ఆరోగ్యం,నిరుద్యోగం,ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం,సేద్యం,సాగునీరు, ≫9



అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లో మాంగ్యారామ్ థాయల్, తన్మయ్ అగర్వాల్, నిశికా అగర్వాల్, ఆశీష్ నరెడి, ముసద్దీలాల్ అగర్వాల్‌కు వైశ్యరత్న అవార్డులు అందజేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా॥గిరీష్ కుమార్ సంఘీ, యుపి మంత్రి నందగోపాల్ తదితరులు

# శాంతి, సౌభ్రాతృత్వం, రాజనీతిజ్ఞతల కలబోత అగ్రసేన్ మహారాజ్

>> సృష్టికి మానవ వనరులను సిద్ధం చేసిన గొప్ప పాలనాదక్షుడు అగ్రసేన్ మహారాజ్ శ్లాఘించారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని అగ్రసేన్ మహారాజ్ విగ్రహం వద్ద అఖిల భారతీయ వైశ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 5147వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ ఆ రోజుల్లోనే నిజమైన సోషలిస్టు భావజాలంతో ప్రతీ ఒక్కరూ దేశం కోసం కష్టించాలనే తత్వాన్ని ఆచరించాడనీ, అటువంటి గొప్ప పాలకుడు భావి తరాలకు ఆదర్శనీయమని పేర్కొన్నారు. వైశ్ సమాజం వ్యాపారరంగంలో నిజాయితీతో ఏ విధంగా అభివృద్ధి చెందాలో ఆచరణాత్మకంగా చూపిన గొప్ప వ్యక్తి అగ్రసేన్ మహారాజ్ అని కొనియాడారు. ప్రజల అభివృద్ధి, వికాసానికి అగ్రసేన్ మహారాజ్ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజల ఆర్థిక స్వావలంబనకు ఇతోధికంగా తోడ్పడ్డారనీ, కానీ నేడు ప్రస్తుత ప్రభుత్వాలు ఉచితాలతో ప్రజల శక్తియుక్తులను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు లబ్ధి కోసం ఉచిత పథకాలతో ప్రజలను మభ్యపెడితే శ్రీలంక, పాకిస్తాన్ దేశాల మాదిరిగా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందన్న విషయాన్ని గ్రహించాలని సూచించారు. ప్రభుత్వం విద్య, ఆరోగ్యం అంశాలపై అగ్రసేన్ మహారాజ్ ప్రాధాన్యత ఇచ్చారనీ, ఇదే స్ఫూర్తితో అగ్రసేన్ వారసులు ఉచితాలకు మద్దతు ఇవ్వొద్దని ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అగ్రసేన్ మహారాజ్ విధానాలను ఆచరిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని విశ్వగురువుగా పునఃస్థాపితం చేయడానికి కృషి చేస్తున్నారని అన్నారు. అగ్రసేన్ మహారాజ్ స్ఫూర్తితో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వచ్ఛ పరిపాలన, ఉద్యోగ కల్పన, పారిశ్రామిక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో శరవేగంగా అభివృద్ధిని సాధిస్తున్నదని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కృషితో భారత దేశం ప్రస్తుతం ప్రపంచ దేశాలలో అత్యంత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశాల జాబితాలో నాలుగో స్థానంలో నిలచిందని చెప్పారు. అలాగే, ఎంతగా మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తే దేశం అంతగా అభివృద్ధి చెందుతుందనే ధ్యేయంతో కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.లక్షా 20 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అలాగే, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో జాతీయ, అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్మాణాలు చేపట్టామనీ, త్వరలోనే మొత్తంగా 125 విమానాశ్రయాల నిర్మాణం పూర్తవుతాయని చెప్పారు. భారత దేశం శాంతికాముక దేశమనీ, ఉత్తరప్రదేశ్ పరిశ్రమలు, పెట్టుబడులు, ఎన్ఆర్ఐ శాఖ మంత్రి నందగోపాల్ గుప్త మాట్లాడుతూ 2014నరేంద్ర మోడీ ప్రధాని పదవికి ముందు ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, వారణాసి, ఇలా దేశంలో ఏదో ఒక ప్రాంతం బాంబుల మోతతో దద్దరిల్లేదనీ, ప్రస్తుతం నరేంద్ర మోడీ ప్రధాని పదవిని చేపట్టిన తరువాత తీసుకున్న చర్యల కారణంఆ ఉగ్రవాదుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని చెప్పారు. గతంలో అమెరికా, ఇజ్రాయెల్ వంటి దేశాలపై దాడి జరిగితే ఆ దేశాలు వెంటనే తిరిగి శత్రు దేశాలపై ప్రతీకారం తీర్చుకునేవనీ, ఇటీవల పుల్వామా ఘటనలో పాకిస్తాన్ భారత దేశ సైనికులపై దాడికి పాల్పడితే వెంటనే భారత సైనికులు ఆ దేశంలోకి వెళ్లి ఉగ్రమూకలను హతమార్చి ప్రతీకారం తీర్చుకుందని చెప్పారు. భారత ప్రధాని మద్దతు ఇస్తే తమ దేశంలో ఏ సమస్య అయినా పరిష్కారం అవుతుందని ప్రపంచ దేశాలు విశ్వసించే స్థాయికి ప్రస్తుతం భారత్ చేరుకోవడం గర్వించదగ్గ విషయమని చెప్పారు. అభివృద్ధిలో ఉత్తర ప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్నదనీ, రాష్ట్రంలోని వివిధ రంగాలలో రూ.3 లక్షల 50 వేల కోట్ల పెట్టుబడులకు సంబంధించి త్వరలోనే పారిశ్రామికవేత్తలకు భూమి కేటాయింపులతో పాటు మిగతా అన్ని మౌలిక వసతులు కల్పించే ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అభివృద్ధితో దేశ స్వరూపాన్ని పూర్తిగా మార్చివేశారని, దీంతో ప్రపంచ దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు. ఏ సమస్యను కూడా సమస్య మాదిరిగా చూడకుండా చాలెంజ్‌గా తీసుకుని పరిష్కరించుకోవాలన్నారు. అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు డా.గిరీష్ కుమార్ సంఘీ మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ క్షత్రియుడు అయినప్పటికీ నరబలి, హింసా వాదాన్ని వ్యతిరేకించి వైశ్యుడుగా మారాడని పేర్కొన్నారు. దేశంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిలో వైశ్ సమాజ సంఘాలు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ఈ విషయాన్ని పాలకులు గుర్తించాలని సూచించారు. ప్రతీ ఇంట్లో ఉద్యోగంతో పాటు ప్రతీ గ్రామం ఎగుమతి కేంద్రంగా మారాలనీ, సంపద పంపిణీ, సామాజిక న్యాయంతోనే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. దేశంలో అవినీతిని తగ్గిస్తే త్వరలోనే దేశం అభివృద్ధిలో చైనాను మించి పోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీహార్‌లో మాదిరిగా కుల గణన కాకుండా చాతుర్వర్ణ ప్రాతిపదికన జనాభా గణన చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతీ వ్యక్తి కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవాలనీ, వ్యాపార, ఉద్యోగ రంగం ఏది ఎంచుకున్నా సమస్యలు వచ్చినప్పుడు ఛాలెంజ్‌గా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం, విద్య అంశాలపై తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. యూపీ మంత్రి నందగోపాల్ స్వశక్తితో ఎదిగారనీ, ఆయనపై ఆర్డీఎక్స్‌తో దాడి జరిగినా, దేవుడు ఆయనను రక్షించి ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. కాగా, ఈ కార్యక్రమం సందర్భంగా పలు రంగాలలో విశేష ప్రతిభ కనబరచిన ముసద్దీ లాల్ అగర్వాల్(ప్రముఖ వ్యాపారి), మాగేరాం తాయల్(భాగ్యనగర్ కావాడ్ సేవా సంగ్), ఆశిష్ నరేడి(అకాడిమిసియన్), నిష్కా అగర్వాల్(ఇంటర్నేషనల్ అథ్లెటిక్), తన్మయ్ అగర్వాల్(క్రికెట్ ప్లేయర్)లకు వైశ్ రత్న అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారిని. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సన్మానించారు..అఖిల భారతీయ వైశ్ ఫెడరేషన్ జాతీయ సీనియర్ వైఎస్ ప్రెసిడెంట్ బద్రి విశాల్ బన్సల్ సభకు అధ్యక్షత వహించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి గోపాల్ మోర్ సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐవైఎఫ్ జాతీయ కార్యదర్శి సురేశ్ అగర్వాల్ ఢిల్లీవాల,కార్యక్రమ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్, అగ్రవాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు మనీష్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు. ఉన్నత సమాజ హితం, మానవ పరివర్తన కోసం మహారాజ శ్రీ అగ్రసేన్ చేసిన బోధనలు నేటి సమాజానికి మార్గదర్శకత్వమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. 5147 సంవత్సరాలుగా అగ్రసేన్ అగర్వాల్ జయంతోత్సవాలు నిర్వహించడం అద్భుతమన్నారు. తాను ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే గిరీష్ కుమార్ సంఘీ పట్టుదల, సంకల్పంతో మహారాజ శ్రీ అగ్రసేన్ విగ్రహం ఏర్పాటు జరిగిందని, ఈ ప్రాంతాన్ని మహారాజ అగ్రసేన్ చౌక్‌గా నామకరణం చేయటం తనకెంతో గర్వంగా ఉందన్నారు. అగ్రసేన్ జీ కోరుకున్న కుల, మత రహిత సమాజం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. అగ్రసేన్ జీ ఆశీస్సులు తీసుకున్న వారెవరికైనా అంతా మంచే జరుగుతుందని, ఇది తన స్వీయ అనుభవమని వివరించారు. అంతకు ముందు మహారాజ శ్రీ అగ్రసేన్ 5147వ జయంతి ఉత్సవాలను, జ్యోతి ప్రజ్వలనంతో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, యూపీ మంత్రి నందగోపాల్, ఏఐవైఎఫ్ చైర్మన్ గిరీష్ సంఘీ అట్టహాసంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అఖిల భారత వైశ్ ఫెడరేషన్ జాతీయ కన్వీనర్ ప్రమోద్ అగర్వాల్ సరైవాల, తెలంగాణ టూరిజం శాఖ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్, హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల రైల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరదవాది లక్ష్మీనారాయణ, ఉప్పల శారద తదితరులు పాల్గొనగా, మనీష్ కుమార్ అగర్వాల్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:15/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 391745
2nd Prize Rs.7000/- 12875
3rd Prize Rs.3500/-
27741 28105 29429 38070 43142
48603 51916 54603 54938 69497
4th Prize Rs.200/-
0293 0655 1327 2147 3238 3856 4030
5792 5978 8036
5th Prize Rs.100/-
1059 3331 3448 6350 6406 6663 7033
8260 8765 8926
6th Prize Rs.50/-
0279 1543 3050 4756 5763 7593 9466
0365 1717 3136 4780 5881 7694 9471
0510 1777 3242 4785 5952 7700 9515
0594 1972 3277 4791 5957 7860 9665
0617 1982 3384 4824 6390 7947 9753
0686 2115 3484 4874 6434 8042 9892
0705 2401 3527 5020 6607 8177 9941
0707 2421 3562 5109 6800 8239 9945
0745 2428 3615 5127 6823 8350 9965
0762 2635 4144 5229 6877 8355 9991
0840 2675 4188 5381 7106 8707
0995 2907 4388 5462 7170 8802
1295 2934 4410 5467 7354 8840
1313 2958 4489 5484 7566 8965
1542 3012 4613 5662 7571 9100

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 687432
2nd Prize Rs.7000/- 58164
3rd Prize Rs.3500/-
11615 12600 16124 34096 46167
52963 79640 80608 80663 89539
4th Prize Rs.200/-
1680 3277 3923 4442 4623 5267 5485
5997 7232 9313
5th Prize Rs.100/-
0147 0442 0480 1142 2044 3863 7437
8404 8530 9483
6th Prize Rs.50/-
0200 1557 2861 5118 5898 7281 9001
0312 1559 3376 5194 6105 7288 9056
0325 1838 3587 5203 6120 7546 9153
0448 1846 3634 5226 6158 7669 9230
0584 2112 3653 5231 6332 7709 9373
0759 2122 3668 5292 6401 7774 9405
0880 2171 3885 5360 6462 7880 9514
0923 2276 4034 5392 6597 7983 9542
0937 2325 4104 5401 6764 8147 9736
1210 2396 4162 5578 6781 8311 9973
1212 2435 4168 5603 6788 8356
1220 2467 4264 5615 7106 8418
1293 2542 4299 5632 7110 8609
1438 2591 4732 5740 7251 8751
1555 2654 4814 5803 7252 8853

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:15/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 761696
2nd Prize Rs.7000/- 94146
3rd Prize Rs.3500/-
09671 24111 38146 38257 50952
62767 67399 68164 73989 95049
4th Prize Rs.200/-
0095 1452 1762 1950 2397 3324 3879
6643 8972 9680
5th Prize Rs.100/-
0261 1270 3331 4163 4354 4445 4489
5167 8481 8692
6th Prize Rs.50/-
0074 1070 3179 3878 5494 6830 8832
0078 1288 3227 3937 5541 6921 8895
0180 1290 3268 4241 5643 6946 8929
0201 1724 3344 4324 5738 7068 8931
0232 1820 3397 4526 5888 7239 9077
0270 2158 3472 4567 6064 7330 9561
0363 2164 3528 4596 6127 7507 9720
0384 2450 3543 4672 6161 7890 9729
0496 2476 3639 5009 6281 8064 9748
0511 2496 3670 5045 6303 8142 9920
0624 2694 3700 5176 6328 8430
0644 2712 3770 5302 6430 8665
0713 2768 3840 5350 6474 8674
1024 2777 3851 5424 6564 8736
1060 2819 3860 5476 6686 8811

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 886123
2nd Prize Rs.7000/- 32292
3rd Prize Rs.3500/-
03945 07993 12858 38202 42352
53276 57938 63437 74519 86961
4th Prize Rs.200/-
0039 0842 1150 2230 3144 4406 4709
6026 6908 7638
5th Prize Rs.100/-
1704 2091 3201 3306 4663 4902 7215
7428 8568 8593
6th Prize Rs.50/-
0377 1537 2828 4676 5625 7759 9290
0450 1597 3110 4687 5775 7907 9350
0472 1733 3722 4718 5876 7962 9383
0722 1874 3723 4789 5942 7970 9540
0740 1884 3761 4813 6127 8025 9607
0760 1955 3967 4978 6277 8188 9645
0848 2028 4167 5037 6345 8224 9705
0902 2175 4199 5094 6378 8253 9720
1149 2181 4252 5206 6482 8308 9800
1197 2232 4293 5264 6602 8320 9973
1217 2235 4351 5297 7087 8442
1408 2581 4361 5371 7118 8465
1438 2682 4425 5530 7235 8565
1439 2716 4592 5586 7647 8658
1528 2818 4671 5593 7670 9102

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:15/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 287501
2nd Prize Rs.7000/- 91962
3rd Prize Rs.3500/-
27942 29821 32992 43230 46401
50714 79710 83106 85215 99985
4th Prize Rs.200/-
1936 2552 2960 3869 5762 6132 6355
7737 9319 9631
5th Prize Rs.100/-
0147 0386 1464 3637 4495 6728 7328
7963 9149 9908
6th Prize Rs.50/-
0066 2023 4025 5347 6981 8028 9137
0119 2093 4360 5458 7173 8097 9288
0122 2231 4395 5883 7284 8216 9384
0559 2417 4417 5935 7354 8374 9424
0563 2666 4489 6153 7495 8378 9445
0791 2697 4562 6229 7507 8515 9571
0819 2699 4709 6252 7553 8527 9600
0898 2997 4754 6409 7570 8611 9659
0958 3016 4825 6493 7582 8695 9807
1348 3152 4838 6520 7658 8814 9896
1499 3442 4847 6625 7693 8831
1625 3465 4887 6632 7738 8866
1687 3693 4908 6785 7769 8943
1868 3696 4954 6842 7787 9033
2017 3846 5049 6927 7973 9099

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 276149
2nd Prize Rs.7000/- 36166
3rd Prize Rs.3500/-
10764 12366 14292 21941 23071
57796 71583 71700 82101 91162
4th Prize Rs.200/-
1138 2430 3387 4168 4481 5143 6506
7268 8846 9018
5th Prize Rs.100/-
1197 1487 2745 3903 4903 5708 6242
6585 7650 7707
6th Prize Rs.50/-
0070 1323 2895 4400 6311 7395 8866
0139 1454 3066 4415 6456 7424 9031
0205 1617 3075 4529 6525 7665 9069
0229 1642 3096 4634 6829 7794 9320
0307 1779 3193 4716 6830 8009 9522
0420 1828 3478 4833 6907 8155 9755
0436 1841 3648 4851 6968 8206 9772
0518 1926 3752 4860 6976 8268 9856
0795 1935 3988 5172 7012 8529 9974
0805 1958 4117 5340 7034 8554 9981
1076 2412 4181 5448 7163 8563
1106 2460 4264 5464 7170 8566
1188 2630 4275 5468 7197 8615
1205 2709 4337 5714 7198 8736
1241 2759 4339 6006 7293 8844

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:15/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 143206
2nd Prize Rs.7000/- 66042
3rd Prize Rs.3500/-
00171 20431 34344 43528 45600
48216 63502 73763 85935 88650
4th Prize Rs.200/-
0078 2891 3191 3331 3624 4253 4669
7175 8397 8882
5th Prize Rs.100/-
1692 1809 2528 3087 4818 6412 6503
7055 8225 8817
6th Prize Rs.50/-
0130 1980 3420 4315 5713 7519 9150
0184 2126 3448 4342 5939 7804 9160
0463 2394 3532 4497 5952 7847 9279
0482 2435 3534 4523 6336 8043 9298
0535 2551 3580 4524 6416 8179 9462
0886 2591 3767 4533 6704 8212 9665
0958 2625 3963 4573 6724 8295 9695
1071 2696 4125 4740 6732 8307 9769
1147 2768 4143 5214 6987 8444 9958
1437 2785 4158 5319 7237 8720 9965
1470 2796 4160 5331 7251 8844
1653 2982 4197 5360 7390 8951
1771 3230 4221 5396 7473 9004
1921 3241 4249 5487 7504 9136
1958 3274 4254 5507 7507 9146

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 379711
2nd Prize Rs.7000/- 56681
3rd Prize Rs.3500/-
00158 17597 24936 25397 29194
37375 53831 56453 59402 69873
4th Prize Rs.200/-
0582 0705 1493 2073 3482 5094 5941
7393 9380 9696
5th Prize Rs.100/-
0379 0661 3359 3515 3654 4699 6974
8173 8620 8705
6th Prize Rs.50/-
0044 1765 2988 4478 5681 7329 8892
0083 1803 2993 4538 5701 7407 9111
0099 1875 3024 4556 5878 7658 9184
0519 1903 3176 4560 6021 7692 9215
0650 1958 3205 4569 6071 7761 9414
0667 2095 3267 4573 6136 8010 9530
0816 2172 3446 4725 6152 8018 9918
0851 2182 3729 4802 6542 8150 9929
1013 2440 3975 5183 6581 8317 9973
1145 2558 4086 5204 6788 8441 9990
1223 2566 4193 5310 6925 8558
1278 2657 4227 5462 6980 8568
1424 2684 4245 5620 7118 8683
1691 2781 4276 5636 7126 8761
1704 2924 4377 5651 7168 8817

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:15/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 126920
2nd Prize Rs.7000/- 49600
3rd Prize Rs.3500/-
03240 12754 32918 35501 42743
50113 50736 72376 76688 95917
4th Prize Rs.200/-
1737 3477 4271 4944 6388 6528 7269
8906 9620 9824
5th Prize Rs.100/-
1097 1357 1449 1982 5397 5895 8119
8346 8995 9784
6th Prize Rs.50/-
0073 1526 2742 4394 5660 7069 9250
0135 1537 2842 4544 6038 7108 9349
0240 1729 2867 4593 6045 7112 9383
0350 1970 3266 4658 6260 7224 9473
0359 2099 3363 4705 6292 7410 9516
0388 2110 3438 4762 6335 7506 9609
0666 2148 3799 4815 6403 7738 9797
0679 2163 3951 5100 6414 7794 9946
0704 2182 4038 5168 6577 7807 9952
0818 2387 4066 5236 6625 8072 9956
1065 2394 4118 5257 6888 8645
1323 2533 4186 5374 6910 8665
1336 2543 4187 5393 7013 8893
1397 2613 4237 5421 7045 8991
1432 2646 4262 5648 7049 9208

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 838602
2nd Prize Rs.7000/- 56696
3rd Prize Rs.3500/-
13056 14088 24586 30460 40766
50303 60580 67240 68728 84627
4th Prize Rs.200/-
1480 1937 2875 3167 4575 5314 5942
7329 8989 9209
5th Prize Rs.100/-
1094 1178 1635 2107 2917 2952 3260
4611 7053 9293
6th Prize Rs.50/-
0033 1852 3406 5269 6681 7770 9010
0155 1869 3512 5297 6770 7892 9084
0670 2270 3515 5356 6965 8018 9155
0764 2310 3608 5601 6981 8060 9331
0801 2311 3682 5712 6992 8090 9472
1010 2479 3827 5930 7022 8130 9542
1032 2480 4070 5972 7122 8191 9590
1228 2523 4369 6054 7125 8206 9655
1261 2693 4407 6089 7132 8299 9850
1492 2708 4873 6152 7160 8320 9872
1576 2838 4929 6187 7232 8460
1611 2844 5052 6492 7288 8736
1638 3037 5128 6591 7349 8815
1704 3153 5130 6660 7675 8822
1742 3233 5217 6676 7687 8845

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:15/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 735437
2nd Prize Rs.7000/- 68715
3rd Prize Rs.3500/-
13376 13926 35820 46689 57328
57870 79786 81261 92237 92717
4th Prize Rs.200/-
0846 1529 1533 1591 1715 3078 3261
5859 7679 8557
5th Prize Rs.100/-
0492 1526 1692 3055 3334 5477 6266
7559 7666 9359
6th Prize Rs.50/-
0151 1567 3340 5531 6437 7827 9029
0185 1605 3616 5570 6448 7960 9215
0224 1700 3636 5684 6488 8070 9391
0333 1759 3820 5747 6657 8106 9453
0859 1884 3875 5773 6736 8294 9539
0965 1956 3919 5863 6758 8323 9639
1073 2433 4070 5882 6855 8344 9658
1093 2722 4330 5887 7082 8582 9738
1214 2800 4338 5909 7174 8625 9873
1234 2809 4382 5910 7186 8713 9973
1339 2831 4690 6101 7306 8753
1404 2882 4738 6283 7323 8783
1519 3093 4857 6287 7344 8798
1538 3225 5136 6336 7632 8976
1562 3253 5262 6364 7716 9003

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 967116
2nd Prize Rs.7000/- 34528
3rd Prize Rs.3500/-
12477 23562 45642 56489 56889
67703 78717 89423 91352 91844
4th Prize Rs.200/-
0792 1846 2002 3797 3830 4197 4946
5041 5046 8051
5th Prize Rs.100/-
1138 1895 2799 2838 3338 3370 4620
7629 8283 9381
6th Prize Rs.50/-
0108 0841 2638 4417 5733 7517 9022
0153 0942 2658 4477 6148 7627 9035
0192 1089 2825 4503 6230 7677 9167
0239 1190 3022 4569 6236 7869 9197
0267 1294 3337 4770 6244 7929 9356
0298 1295 3483 4886 6311 8007 9426
0325 1429 3536 4948 6589 8161 9453
0444 1563 3624 4949 6813 8259 9691
0467 1693 3671 5047 6926 8341 9865
0505 1702 3798 5156 6983 8445 9869
0516 1939 3873 5199 7051 8469
0587 2057 4011 5284 7195 8504
0638 2294 4023 5291 7217 8601
0675 2503 4067 5470 7393 8851
0729 2566 4226 5539 7476 9004

# కాంగ్రెస్ 'గెలుపు గుర్రాలు'

>> ఎకసెక్కాలు చేసే విధంగా మారిందని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. మధిర భట్టి విక్రమార్క పొదెం వీరయ్య భద్రాచలం నుంచి అభ్యర్థులుగా ప్రకటించడం జరిగింది.

**కాంగ్రెస్ జాబితాలో పేర్లు**

1 .బెల్లంపల్లి (ఎస్సీసి) -గడ్డం వినోద్
2. మంచిర్యాల- కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు
3.నిర్మల్- కుచడి శ్రీనివాసరావు
4.ఆర్మూర్- ప్రొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి
5.బోధన్ -పి.సుదర్శన్‌రెడ్డి
6.బాల్కొండ -సునీల్‌కుమార్ ముత్యాల
7.జగిత్యాల -టి.జీవన్‌రెడ్డి,
8.ధర్మపురి (ఎస్సీ)-అడ్లూరి లక్ష్మణ్ కుమార్
9. రామగుండం-ఎంఎస్‌రాజ్‌ధాకూర్
10.మంథని- శ్రీధర్‌బాబు
11.పెద్దపల్లి -చింతకుంట విజయ రమణారావు
12.వేములవాడ- ఆదిశ్రీనివాస్
13.మానకొండూర్(ఎస్సీ)- డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారయణ
14.మెదక్ - మైనంపల్లి రోహిత్‌రావ్
15.ఆందోల్(ఎస్సీ) -సి.దామోదరన రాజనర్సింహ
16.జహిరాబాద్(ఎస్‌సి) -ఆగం చంద్రశేఖర్
17. సంగారెడ్డి- తూర్పు జయప్రకాశ్‌రెడ్డి
18.గజ్వేల్-తూముకుంట నర్సా రెడ్డి,
19.మేడ్చల్- తోటకూర వర్జేస్‌యాదవ్
20.మల్కాజ్‌గిరి- మైనంపల్లి హన్మంతరావు
21.కుత్బుల్లపూర్ కోలన్‌హన్మంతరెడ్డి.
22.ఉప్పల్-ఎం.పరమేశ్వర్‌రెడ్డి.
23.చేవెళ్ళ (ఎస్‌సి) పమేన భీమ్‌భారత్
24.పరిగి-టి.రామ్ మోహన్‌రెడ్డి
25. వికరాబాద్(ఎస్ సి) గడ్డం ప్రసాద్‌కుమార్
26.ముషిరాబాద్-అంజన్‌కుమార్ యాదవ్ మందాడి
27.మలక్‌పేట-షేక్ అక్బర్
28.సనత్‌నగర్-డా.కోట నీలిమా
29.నాంపల్లి- మహ్మద్ ఫిరోజ్ ఖాన్
30.కార్వాన్ ఉస్మాన్‌బి మహ్మద్ అల్‌హాజ్రీ
31.గోషామహల్- మొగిలి సునీతరావు
32.చంద్రాయణగుట్ట- బోయ నగేష్(నరేష్)
33.యాకత్‌పూర్- కె.రవిరాజు
34. బహదురపుర-రాజేశ్‌కుమార్ పులిపాటి
35. సికింద్రాబాద్- ఆడమ్ సంతోష్‌కుమార్
36.కొడంగల్- అనుమల రేవంత్‌రెడ్డి
37.గద్వాల -సరితతిరుపతయ్య
38.అలంపూర్ (ఎస్‌సి) డా.ఎస్‌ఎ సంపత్‌కుమార్
39.నాగర్‌కర్నూల్- కూచకుళ్ళ రాజేష్‌రెడ్డి
40.అచ్చంపేట(ఎస్‌సి)-డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ
41.కల్వకుర్తి - కసిరెడ్డి నారాయణరెడ్డి
42.షాద్‌నగర్-కె.శంకరయ్య,
43.కొల్లాపూర్ -జూపల్లి కృష్ణారావు
44.నాగార్జునసాగర్- జయవీర్ కుందుకూరు
45.హుజూర్‌నగర్ -నలమడ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
46కోదాడ- నలమడ పద్మావతి రెడ్డి
47.నల్లగొండ -కొమటిరెడ్డి వెంకటరెడ్డి
48.నకిరేకల్(ఎస్‌సి)- వేముల వీరేశం
49.ఆలేరు-బీర్లబీరయ్య
50 స్టేషన్‌ఘనపూర్(ఎస్‌సి) -సింగాపూరం ఇందిర
51.నర్సంపేట- దొంతి మాధవరెడ్డి
52.భూపాలపల్లి-గండ్ర సత్యనారాయణరావు
53.ములుగు (ఎస్టీ) ధనసరి అనసూయ(సీతక్క)
54.మధిర (ఎస్‌సి)- భట్టి విక్రమార్క
55.భద్రాచలం(ఎస్‌టి) -పోదెం వీరయ్య

## వారం - వర్జ్యం

తేది : 16-10-2023, సోమవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
విదియ రా.1.13, స్వాతి రా.7.35,
వ.రా.1.24-3.03,
దు.మ.12.16-1.03,
2) మ.2.37-3.24, చిత్త కార్తె
శుభసమయం ఉ.9.15-9.40
రాహుకాలం ఉ.7.30-9.00 వరకు

## వారాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు తొలగి ఊరట చెందుతారు. వస్తు లాభం.

**వృషభం :** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. స్వల్ప ధనలాభం.

**మిథునం :** అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుతుంది. వాహన యోగం.

**కర్కాటకం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**సింహం :** ఆస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**కన్య :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**తుల :** క్రయవిక్రయాలలో స్వల్పలాభాలు పొందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుతుంది. అరుదైన ఆహ్వానాలు.

**ధనుస్సు :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్య వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**మకరం :** పెట్టుబడులకు అనుకూలమైన కాలం. గృహ, వాహన యోగాలు పొందుతారు

**కుంభం :** విందు, వినోదాలు. సంతానం నుండి శుభవార్తలు అందుకొంటారు. వస్తు కొనుగోలు.

**మీనం :** కుటుంబ సభ్యుల నుండి సహాయసహకారాలు అందుతాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కం, హైదరాబాద్

# బిఆర్ఎస్‌కు బాలసాని బైబై

>> నిర్ణయించుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావుతో గత కొంతకాలం నుండే టచ్‌లో ఉన్న బాలసాని సమయం చూసుకొని ఆదివారం అధికారికంగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు కేసీఆర్‌కు తన రాజీనామా లేఖను పంపారు. అదలా ఉండగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరో నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆదివారం బాలసాని ఇంటికి వెళ్లి ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ మేరకు బాలసాని నుండి సానుకూల స్పందన వ్యక్తమైందని తుమ్మల నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. బాలసాని లక్ష్మీనారాయణతో పాటుగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన మరో నలుగురు ఖమ్మం కార్పొరేటర్లు సైతం ఈ భేటీలో పాల్గొనడం ప్రాధ్యాతను సంతరించుకుంది. బాలసానితో పాటుగా మరికొందరు నేతలు నేడో రేపో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారు.

# రాయి, రత్నం తేడా తెలుసుకోండి

>> ఆగం కాకుండా నిర్ణయం తీసుకోవాలని బిఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ అన్నారు.ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. హుస్నాబాద్ ఒకనాడు నెర్రలు పడిన నేల బీటలు వారిన భూముల స్థానంలో నేడు తెలంగాణ ప్రభుత్వం అండగా పచ్చటిపొలాల నడుమ ఓ వైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని సాధించుకుని ముందుకు పోతోందని చెబుతూ హుస్నాబాద్ ప్రాంతమొక్కటే కాకుండా తెలంగాణ రాష్ట్రమంతటా మిషన్‌భగీరథతో ఇంటింటికి రక్షిత నీటితో పాటు మిషన్‌కాకతీయతో చెరువులు కుంటలు పునరుద్దరించకుని భూగర్భజలాలను ఇనుమడించుకుని అడగులు వేస్తోందని ఆనాటి కాంగ్రెస్ పాలనలో పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు,కాలిపోయే మోటర్లతో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని నేడు ఆ ఇబ్బందులను తొలగించడానికి 24 గంటలు వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో గత ఎన్నికల్లో ఇక్కడి నుండి ప్రజా ఆశీర్వాదం పొంది 88 సీట్లు సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో ఇదే హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతో 95 నుండి 105 సీట్ల గెలుపుకు నాందికావాలన్నారు.

ఈ ప్రాంతంలోని కరువును పారదోలేందుకు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి తిరిగి ముఖ్యమంత్రి హోదాలో వచ్చి 1లక్ష 6వేల ఎకరాలకు సాగునీరందిస్తానన్నారు.నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎక్కడ చూసినా లక్ష్మిదేవి నాట్యం ఆడినట్లు పచ్చని పంట పొలాలలతో కళకళలాడుతోందన్నారు.ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మిషన్ భగీరథ పథకం ద్వార మంచినీరు అందిస్తున్నామని పెర్కొన్నారు.ఒక్క చాన్స్ ఇవ్వమని అడుగుతున్న పార్టీల నాయకులకు 60ఏండ్ల అవకాశం ఇచ్చినా చేసింది శూన్యమన్నారు.ఆనాటి కాంగ్రెస్ పాలనలో వలసలు,కరువు, సాగునీరు,త్రాగునీరు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

తెలంగాణ ఏర్పడకముందు రాష్ట్రంలో ఘోరమైన,దారుణమైన పరిస్థితులు ఉండేవని నేడు పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్ని రంగాల్లో నెంబర్‌వన్‌గా నిలుస్తున్నామన్నారు.ఎన్నికల్లో ఆపద మొక్కులు మొక్కే వారిని నమ్మవద్దని కేంద్రం సహకరించకున్నా,ప్రతిపక్షాలు ఎన్నికుట్రలు చేసినా అద్భుత విజయాలు సాధిస్తూ తెలంగాణ ముందుకు సాగుతోందన్నారు.75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో దళితులు ఇప్పటి వరకు ఇంకా అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గుచేటని వారిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో దళితబంధు అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.గొప్ప ఎజెండాతో ఈ ఎన్నికల్లో బిఆర్ఎసహ ముందుకు సాగుతోందన్నారు. ఈ ఎజెండా రైతులు,పేదల ఎజెండా అన్నారు.ఈ బహిరంగ సభలో ప్రజల సాక్షిగా ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు మూడవ సారి ఎన్నికల బరితో నిలిచేందుకు బిఫాం అందించారు.వచ్చే ఎన్నికల్లో రాయి ఏదో రత్నం ఏదో గుర్తెరిగి ఓటరు నిర్ణయం తీసుకోవాలన్నారు.మంత్రి హరీష్‌రావు,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్,హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ మాట్లాడారు.సభలో మాజీ పార్లమెంట్ సభ్యులు కెప్టెన్ లక్ష్మికాంతరావు,హన్మకొండ జిల్లా చైర్మెన్ సుధీర్‌కుమార్,సిద్దిపేట జిల్లా చైర్‌పర్సన్ రోజారాధాకృష్ణశర్మ,సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి,రవిందర్‌రావు,మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,ఎంపిపి లకావత్ మానససుభాష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


పండుగ వేడుకలు
ఉచిత బహుమతుల బొనాంజ
CMR
FAMILY MALL
TELANGANA
www.cmrtelangana.com
WHATSAPP SHOPPING 8881881194
1+1 OFFERS
COMBO OFFERS
కాంబో ఆఫర్స్
1+2 OFFERS
ప్రతి ₹1000 పైబడిన వస్త్రాల కొనుగోలుపై
విలువైన ఉచిత బహుమతులు
డబుల్ బొనాంజ.. ఆఫర్స్‌తో పాటు గిఫ్ట్స్
* T&C Apply
ప్యాట్నీసెంటర్ హెడ్ పోస్టాఫీసు ఎదురుగా ఫోన్: 27804733
మల్కాజిగిరి భవాని నగర్ ఫోన్: 27060600
దిల్‌సుఖ్‌నగర్ వెంకటాద్రి థియేటర్ ప్రక్కన ఫోన్: 24062999
చింతల్ మెయిన్ రోడ్ ఫోన్: 23086666
నిజాంపేట భవ్యాస్ ఆనందం ఎదురుగా ఫోన్: 23890099
బాలాపూర్ బాలాపూర్ x రోడ్స్ ఫోన్: 29336666
సిద్దిపేట పాత బస్టాండ్ ప్రక్కన ఫోన్: 228899
మహబూబ్‌నగర్ క్లాక్‌టవర్ సర్కిల్ ఫోన్: 221999
మంచిర్యాల బస్టాండ్ ఎదురుగా ఫోన్: 254888


దసరా దీపావళి
ఉచిత బహుమతుల బొనాంజ
అంతర్జాతీయ ఫ్యాషన్లు ₹99 నుండే ప్రారంభం
ప్రతి ₹1000 పైబడిన వస్త్రాల కొనుగోలుపై
విలువైన ఉచిత బహుమతులు
1+1 & 1+2
COMBO OFFERS
సకుటుంబ వస్త్ర ప్రపంచం
చందన బ్రదర్స్
షాపింగ్ మాల్
తెలంగాణ
ముందెన్నడూ లేని విధంగా
అన్నింటిపై ఆఫర్లు..
అందరికీ సంతోషాలు !!
* T&C Apply
ప్యాట్నీసెంటర్ సికింద్రాబాద్, Ph : 27892525
జహీరాబాద్ మెయిన్‌రోడ్, 08451-299999
షాద్‌నగర్ పరిగిరోడ్, 08548-299999
తుర్కయంజల్ మెయిన్‌రోడ్, ఫోన్ : 29338888
వికారాబాద్ ఆలంపల్లి రోడ్, ఫోన్ : 08416-233333
పట్టు చీరలు ॥ హై-ఫ్యాన్సీ చీరలు ॥ ఫ్యాన్సీ చీరలు ॥ చుడీదార్స్ ॥ డ్రస్‌మెటీరియల్స్ ॥ జంట్స్ రెడీమేడ్స్ ॥ కిడ్స్‌వేర్ ॥ ఫర్నిషింగ్

వార్త

యువ హృదయం తొందరగా స్పందిస్తుంది. కాని దాని నిర్ణయాలు బలహీనంగా ఉంటాయి.

-హరిస్

# కాటేస్తున్న 'కాల్‌నాగు'లు

కుల,మత, వర్గ,లింగ బేధాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడులకు తలొగ్గో, దక్షిణకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటారని నాటిరాజ్యాంగ నిర్మాతలు ఊహించలేకపోయారు. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి పీల్చిపిప్పిచేస్తూ కోట్లాది రూపాయలు దోచుకుంటూ తప్పించుకోగలుగుతున్నారు. అందుకే నేరాల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. నేరగాళ్లు బరితెగించిపోతున్నారు. ప్రధానంగా ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా వైట్‌కాలర్ నేరాలు అదుపుతప్పిపోతున్నాయి. కాల్‌మనీ వ్యవహారం పరిశీలిస్తే ఎంతటి ఘోరాలకు, దారుణాలకు దారిస్తున్నదో బోధపడుతున్నది. కొన్ని సందర్భాల్లో పోలీసుల దర్యాప్తులో బయటపడుతున్న విషయాలను పరిశీలిస్తే ఆవేదనే కాదు ఆందోళన కలుగుతుంది. సకాలంలో డబ్బులు చెల్లించని మహిళలను బెదిరించి లైంగిక దాడులకు పాల్పడుతున్నారనే వార్తలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. డబ్బులు వసూలు చేస్తున్న విధానాలు, వారు ప్రవర్తిస్తున్న తీరు, వేస్తున్న వడ్డీలు విస్తుగొలుపుతున్నాయి. అవసరానికి డబ్బు కావలసిన వారు ఈ కాల్‌నాగుల ఫోన్‌నెంబర్‌కు కాల్ చేస్తే ఆగమేఘాలపై ఫోన్ చేసిన వారి ఇంటిముందు వాలిపోతారు. అవసరమైన ప్రామిసరీ నోట్‌లు, కాగితాలు తదితర సామాగ్రితో వచ్చి డబ్బులిచ్చి అవసరమైన చోట్ల సంతకాలు పెట్టించుకొని ఆస్తులకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్ తీసుకొని డబ్బు అందచేస్తారు. పరిస్థితిని, అవసరాన్ని బట్టి నెలకు ఆరు రూపాయల నుండి పది, పదిహేను రూపాయల వరకు వడ్డీ రాసుకుంటారు. వడ్డీకి వడ్డీ చక్రవడ్డీ వేసే విధానాన్ని అవలంబిస్తారు. అప్పు తీసుకున్నవారు అంత తొందరగా రుణసహాయం లభించినందుకు తాత్కాలికంగా సంతృప్తి చెందుతారు. అవసరం అలాంటిది. ఆతర్వాత మొదల వుతుంది. అందుకే అప్పు ఆనందంతో మొదలై విషాదం తో ముగుస్తుందంటారు. తీసుకున్న లక్ష రూపాయలకు తొమ్మిది లక్షలు చెల్లించినా అప్పు తీరలేదంటే వడ్డీలు, కిస్తీల విషయం అర్థం చేసుకోవచ్చు. వడ్డీలకే కాదు వారు డబ్బు వసూళ్లకు వచ్చిపోయేందుకు అయిన ఖర్చును కూడా ఇందులో కలుపుతారు. ఇక సెల్‌ఫోన్‌లలో, వాట్సాప్‌లలో బెదిరించే కార్యక్రమాలు అన్నీఇన్నీ కావు. అప్పు తీసుకున్నవారి బంధుమిత్రుల సెల్‌ఫోన్ నెంబర్లు సేకరించి రాయరాని భాషలో మెసేజ్‌లు పంపుతున్నారు. ఈ అవమానాలు భరించలేక ఇప్పటికే ఎందరో ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. గతంలో చిత్తూరు జిల్లాలో శంకర్ అనే వ్యక్తి తన భార్యాఇద్దరు పిల్లలతోసహా చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తెలంగాణలో ఒక వ్యవసాయాధికారిణి అవసరం కోసం అప్పు తీసుకొని వడ్డీలపై వడ్డీలు చెల్లించలేక వారు మాటలతో పెట్టే చిత్రహింసలు భరించలేక ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలెన్నో జరిగాయి, జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఈ కాల్‌నాగులతోపాటు కేరాఫ్ అడ్రస్ లేని గుర్తింపు పొందని ఫైనాన్స్ కంపెనీలు, చిట్‌ఫండ్ కంపెనీలు అన్నీఇన్నీ కావు. పట్టణాల్లోనే కాదు మండల కేంద్రాల్లో చివరకు గ్రామాల్లో శివారు ప్రాంతాలకు కూడా విస్తరించాయి. కోట్లాది రూపాయలు వసూలు చేసుకొని బోర్డు తిప్పేస్తున్న కంపెనీల గూర్చి చెప్పక్కర్లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే గత ఐదేళ్లలో పది, పదిహేనువేల కోట్ల రూపాయల వరకు ప్రజలను ముంచిన కంపెనీలు ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా కాల్‌మనీ వ్యాపారుల కిరాతకానికి ఎన్నో కుటుంబాలు ఛిద్రమైపోయాయి. అయితే చాలా సంఘటనలు పోలీసుల దృష్టికి రావడం లేదు. ఫిర్యాదులు చేయడానికి బాధితులు అంతగా ధైర్యం చేయడం లేదు. ఫిర్యాదు చేయడం వల్ల ఒరిగేదీ ఉండదనే నమ్మకమే వారిని ఆవైపు అడుగులు వేయనీయడం లేదు. ఎన్నో వేధింపులు, అవమానాలు తట్టుకోలేక ఎందరో మహిళలు బలవంతంగా తనువులు చాలించడానికైనా సిద్ధపడుతున్నారే తప్ప పోలీసు స్టేషన్ మెట్లెక్కడానికి ఇష్టపడడం లేదు. పోనీ ధైర్యం చేసి ఎవరైనా పోలీసు స్టేషన్‌కు వెళ్లితే వారు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పలేక ఎందుకు ఫిర్యాదు చేయడానికి వచ్చామని బాధపడుతున్నవారు కూడా లేకపోలేదు. మమ్మల్ని అడిగి డబ్బులు తీసుకున్నారా? తీసుకున్నప్పుడు డాక్యుమెంట్లు ఇస్తున్నప్పుడు తెలియదా? నీ అవసరానికి తీసుకున్నావు కదా! అంటూ ప్రశ్నల వర్షం కురిపిస్తారు. ఇవన్నీ దాటుకొని న్యాయస్థానాల ముందుకు వెళ్లినా నేరాలకు ఎంత వరకు రుజువు అవుతాయో చెప్పలేని పరిస్థితి. న్యాయస్థానాలకు సాక్ష్యాలే కీలకం. కేసులకు సంబంధించిన సాక్ష్యాలను పకడ్బందీగా సేకరించి న్యాయస్థానం ముందు రుజువు చేయడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. నేరస్తుల్లో అంతకంతకు ధైర్యం పెరిగిపోతున్నది. భోగస్ ఫైనాన్స్ కంపెనీలు పెట్టి లక్షలాది మంది అమాయకుల కష్టార్జితాన్ని కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలం సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్య రోదనగా మారి కొందరు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ అరాచకాలను కూకటివేళ్లతో పెకిలించి వేయాల్సిన సమయమిది. అవసరమైతే చట్టాన్ని కూడా సవరించాలి.

మనిషి మనసులో ఉత్సాహం అణగారితే, ప్రపంచంలో దాన్ని మించిన పేదరికం లేదు.



హెచ్.డబ్ల్యు. ఆర్నాల్డ్

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారతారు.



ఎడ్మండ్ బర్క్

## ప్రజావాక్కు

### పంటల బీమా అమలు చేయాలి

**భారతదేశంలో** ప్రస్తుతం వ్యవసాయరంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. నకిలీ విత్తనాలు,నాసిరకం,ఎరువులు, ముఖ్యంగా అతివృష్టి,అనావృష్టివంటి వాటితో రైతులుఅనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడక పలు చోట్ల కరవు సంభవించింది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పంట నష్టం ఏర్పడినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదాతలను ఆదుకోవడం వారి బాధ్యత. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 2.20 కోట్ల ఎకరాల సాగుభూమి ఉందని ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. రైతులు పండిస్తున్న పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదు.ఒక్క తెలంగాణ రాష్ట్రంలో తప్ప మిగితా అన్ని రాష్ట్రాల్లో ఫసల్ బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనివల్ల ఇక్కడి కర్షకులు అందరూ ఈ పథకానికి అనర్హులుగా మిగిలి నష్టపోతున్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకాలన్నీ రాష్ట్రంలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### ఆర్థిక బకాయిలు చెల్లించాలి

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థికపరమైన బకాయిలు ఆర్జితసెలవు బకాయిలు,జీవిత బీమా బకాయిలు, పిఎఫ్ బకాయిలు, డిఎ బకాయిలు, 11వ పిఆర్సీ బకాయిలు గత రెండుసంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో అనేక పర్యాయాలు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వం దృష్టికితేవడం జరిగింది. అయినప్పటికీ ఉపాధ్యాయులకు సంబంధించి ఆర్థికబకాయిలు చెల్లింపులు జరగలేదు. ఉపాధ్యాయులు వారి కుటుంబ అవసరాల కోసం పిల్లల చదువుల కోసం, పిల్లల వివాహాల కోసం ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన బకాయిలు తక్షణం మంజూరు చేయాలి. పలు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన బాటపడుతున్నాయి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### బెల్టు షాపులు?

**రాష్ట్రంలో** ప్రతి గ్రామంలో మరీ ముఖ్యంగా మండల కేంద్రాల్లో బెల్టుషాపుల సంఖ్యరోజురోజుకు పెరుగుతుంది. బెల్ట్ షాపులవలన వైన్స్ షాపుల గిరాకీ తగ్గుతుంది. బెల్టు షాపుల యజమానులకు నోటీసులు ఇచ్చి ఎక్కడ బెల్టుషాపులు తెరవకుండా ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షణచేసి రద్దు చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### సిపిలు, కలెక్టర్‌లపై ఎన్నికల వేటు

**కేంద్ర** ఎన్నికల సంఘం చారిత్రాత్మక నిర్ణయంతో తెలంగాణలో చాలామంది జిల్లాపోలీసు అధికారులను,కలెక్టర్లను,కొంత మంది రాష్ట్ర అధికారులను బదిలీ చేసి వారికి ఎలాంటి ఎన్నికల బాధ్యతలు ఇవ్వవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం ఎన్నికల చరిత్రలో ఒక కలకలం. వారి విధులలో చాలా నిర్లక్ష్యం వహించి ప్రతిపక్షాలను చాలా ఇబ్బందిపెట్టడం, హింసించడం, అధికార పక్షం వారి మాటలు వినటంతో ప్రతిపక్షాలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తుంది. చాలా వరకు జిల్లా పోలీసు అధికారులుగా కింది నుండి ప్రొమోషన్‌పై వచ్చిన వారిని నియమించడం జరిగింది. తాజా ఐపిఎస్ అధికారులు ఉన్నా వీరికే రాజకీయపరంగా ప్రాధాన్యం దొరికింది. తాజా ఐపిఎస్ అధికారులు కూడా సంతోషంగా లేరు. నాన్ క్యాడర్ వారు అధికార పార్టీ వారుచెప్పినట్లు చేస్తారు. కాబట్టి వారికి జిల్లా పోస్టింగులు వచ్చాయి. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికలను స్వేచ్ఛాయుత వాతావరణంలోనిర్వహించాలనే ఆలోచనతో పోలీసు, ఇతర అధికారులను ఎన్నికల విధుల నుండి తప్పించింది.

-డాక్టర్ జయప్రకాశ్‌రెడ్డి, నల్గొండ

### రాజకీయ పార్టీల అనుబంధ సంఘాలు

**తెలంగాణ** రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే ఎన్నికలకు గాను ప్రాంతీయపార్టీలు, జాతీయపార్టీలు 119 అభ్యర్థుల ఎంపికల కోసం నిమగ్నమై ఉన్నారు. రాజకీయ పార్టీలతోపాటుగా వాటి అనుబంధ సంఘాలకు బాధ్యతలను అప్పచెప్పడంలో డైనమిక్, సీనియర్ లీడర్, మాట్లాడేవారిని, జన ఆకర్షణ ప్రజలతో మమేకమైన కార్యకర్తలు, అభిమానులు నాయకుల వేటలో రాజకీయ పార్టీలు ఓట్లురాబట్టడానికి ప్రయత్నిస్తున్నారు. అనుబంధ సంఘాలలో ముఖ్యంగా విద్యార్థిసంఘాలు,యువజన సంఘాలు, కులసంఘాలు,ఎస్సీ,ఎస్టీ,బిసి,రైతుసంఘాలు మహిళా సంఘాలు,కార్మిక సంఘాల నేతలు తమపార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తమ సేవలను వినియోగించుకోవడం కోసం రాజకీయపార్టీల అన్వేషణ చేస్తున్నాయి.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### ఆరోగ్య స్కీమ్ అమలు చేయండి

**ఎపి ఆదర్శ** పాఠశాలల సిబ్బందికి ఆరోగ్య స్కీమ్ వర్తింప చేయాలి.అత్యవసరం పరిస్థితుల్లో హెల్త్‌కార్డులు అవసరం ఏర్పడుతుంది. హెల్త్‌కార్డులు జారీపై ప్రీమియం చెల్లింపు ప్రక్రియ ప్రారంభించాలి. ఆదర్శపాఠశాల సిబ్బందికి అన్ని వసతులతో కూడిన ఆరోగ్యస్కీమ్‌ను అమలు చేయాలి.

-పి.రాజు, శ్రీకాకుళంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# హ్యాట్రికా.. గెలుపా..సంకీర్ణమా!

*తెలంగాణ ఎన్నికలు ఒక రాజకీయ రణ క్షేత్రాన్ని తప్పించుకోతున్నాయి.అయితే అధికార ప్రాంతీయ పార్టీకి రెండు జాతీయ పార్టీలకుమధ్య జరిగేపోరు ఆసక్తిని కలిగించేది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, మొదటిసారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ త్రిముఖపోరులో సంకీర్ణప్రభుత్వఏర్పాటులో కీలకం కావాలని బిజెపి ప్రయత్నాలకి తెలంగాణ రాష్ట్రప్రజలు ఏవిధంగా స్పందిస్తా రు, ఎవరికి పట్టం కట్టబోతున్నారు నవంబర్ 30నజరిగే ఎన్నికలే తేల్చబోతున్నాయి.అయితే ఈసారి ఎన్నికల ఫలితాలలో అనూహ్య పరిణామాలే చోటు చేసుకోబోతున్నాయి అని అనేక జాతీయ, స్థానిక సర్వే సంస్థలు తమ సర్వేలను వెల్లడి చేస్తున్నాయి.*



డాక్టర్ తిరునవారి శేషు

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నగారామోగింది. నవంబర్ 30న తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి ఎన్నికలు జరగబోతున్నాయి. గత రెండు పర్యాయాలు జరిగిన శాసనసభ ఎన్నికలకి భిన్నంగా మొదటిసారి రాష్ట్రంలో అధికార బిఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బిజెపిల మధ్య త్రిముఖ పోరు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2014లో టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల మధ్య ముఖాముఖీ పోరు జరిగితే 2018 శాసనసభ ఎన్నికలలో మాత్రం టిఆర్ఎస్‌కి కాంగ్రెస్ నాయకత్వంలోని ఐదు పార్టీల మహాకూటమికి మధ్యనే పోటీ జరిగింది. కానీ మూడోసారి జరగబోతున్న శాసనసభ ఎన్నికలలో మూడవ పక్షంగా బిజెపికూడా పోటీ పడుతుండడంతో రాష్ట్ర రాజకీయాలు మరింత వేడెక్కినాయి. దక్షిణ భారతంలో కేరళలో రెండు కూటముల మధ్య, తమిళనాడు ఆంధ్రప్రదేశ్‌లో రెండు ప్రాంతీయ పార్టీల మధ్య, కర్ణాటకలో రెండు జాతీయ పార్టీల మధ్య పోటీ నెలకొని ఉంటే తెలంగాణలో మాత్రం అందుకు భిన్నంగా రెండు జాతీయ పార్టీలు అధికార ప్రాంతీయ పార్టీని ఎన్నికలలో ఎదుర్కోబోతున్నాయి. తెలంగాణతోపాటు మిజోరాం, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లాంటి మరొక నాలుగు రాష్ట్రాలకు ఎన్నికలు జరగబోతున్నాయి. అయితే తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి తెలంగాణ ఎన్నికలు ప్రాధాన్యతను సంతరించుకోవడమే కాదు గెలుపు మూడుప్రధాన రాజకీయ పార్టీలకు కీలకంగా మారిపోయింది. ముఖ్యంగా బిఆర్ఎస్ శాసనసభ ఎన్నికలలో గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంటేనే దేశ రాజకీయాలలో విస్తరించాలనే తన లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్లగలుగుతుంది. అలాగే కాంగ్రెస్ పార్టీ తన విజయపరంపరను కర్ణాటక నుండి తెలంగాణ వరకు కొనసాగించగలిగితే దక్షిణాదిలో తన బలాన్ని పెంచుకొని 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి మరింత బలపడే అవకాశం కాంగ్రెస్‌కి ఉంటుంది. ఈసారి ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపికి లోక్‌సభ స్థానాలు తగ్గుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో ఎదురైన అపజయం తర్వాత తెలంగాణలో కూడా ఓటమి ఎదురైతే ఆ ప్రభావం బిజెపిని దక్షిణాదిలో బలహీనపరుస్తుంది కాబట్టి తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో గెలుపుని మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. గెలుపు కోసం సర్వశక్తులు ఒడ్డబోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత మొదటిసారి త్రిముఖ పోరు జరగబోతుంది. గెలుపుపై మూడు పార్టీలు బిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపిలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. 95 నుండి 105 స్థానాలలో గెలిచి హ్యాట్రిక్ విజయం సాధిస్తామని బిఆర్ఎస్ చెప్తుంటే 70 నుండి 75 స్థానాలలో గెలిచి విజయం సాధిస్తామని కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుంది. ఇక ఈ రెండు పార్టీలకు భిన్నంగా బిజెపి నాయకత్వంలో తెలంగాణలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతుందని బిజెపి నాయకుడు బిఎల్ సంతోష్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల తర్వాత 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలనాటికి (ఐదు నెలల కాలంలో) రాష్ట్రంలోని మూడు ప్రధాన రాజకీయ పార్టీల బలాబాలాలలో చెప్పుకోదగిన మార్పులే వచ్చాయి. 2019 లోక్‌సభ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ 12 శాతం ఓట్లు కోల్పోతే కాంగ్రెస్‌పార్టీ కేవలం తన ఓటు బ్యాంకుని ఒక్క శాతం మాత్రమే పెంచుకోగలిగింది. కానీ బిజెపి మాత్రం తన ఓట్లశాతాన్నిదరిదాపు 13 శాతం పెంచుకోగలిగింది. అలాగే నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ బిజెపిలు తమ ఓటు బ్యాంకుని ఓట్ల శాతాన్ని పెంచుకోగలుగుతాయనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. అదే జరిగితే బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకు కావలసిన మెజార్టీని అందుకోలేని పక్షంలో ఎవరు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతారు? ఏ రెండు పార్టీల మధ్యఅవగాహన ఏర్పడుతుందనే చర్చ రాజకీయ వర్గాల్లో విస్తృతంగా జరుగుతుంది.



మూడు ప్రధాన రాజకీయ పార్టీలు తమ రాజకీయ వ్యూహాలు ఎత్తుగడలతో పాటు ఓటర్లను ఆకర్షించడానికి తమవైపుకి తిప్పుకోటానికి మేనిఫెస్టోలు సిద్ధం చేస్తున్నాయి. అధికార బిఆర్ఎస్ పార్టీ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలోకి తీసుకోవడం విఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లాంటి చర్యలతోపాటు గృహలక్ష్మి, బిసిలకు మైనార్టీలకు లక్ష రూపాయల రుణం లాంటి కొత్త పథకాలతో దరిదాపు 93 లక్షల మంది కొత్త ఓటర్లను ఆకర్షించడానికి ప్రయత్నాలు చేస్తూ మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుతం ఉన్న సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మరింత ప్రయోజనం చేకూర్చే విధంగా హామీలు ఇవ్వబోతుంది. కర్ణాటక ఎన్నికలలో ఐదు గ్యారెంటీలతో విజయాన్ని సొంతం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌లతోపాటు గ్యారెంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి గెలుపు సాధించాలని భావిస్తుంది. భారతీయ జనతాపార్టీ కూడా మహిళా బిల్లు, పసుపు బోర్డు ప్రకటన, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు లాంటి నిర్ణయాలతోపాటు మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ పథకాలు, హామీలతో ఓటర్లను ఆకర్షించి గెలుపు సాధించాలనే లక్ష్యంతో ముందుకెళ్లబోతుంది. సంక్షేమ పథకాలు అధికార బిఆర్ఎస్ గెలుపులో కీలకపాత్ర పోషిస్తున్నాయి. కాబట్టి అధికార పార్టీకి దీటుగా సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లి గెలవాలని విపక్షాలు వ్యూహాలు రూపొందించుకుంటున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలకు ముందు తెలంగాణలో రాజకీయ పరిస్థితులు టిఆర్ఎస్ వర్సెస్ బిజెపిగా కొనసాగాయి. కానీ కర్ణాటక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు మారిపోయినాయి. కర్ణాటకలో భారతీయజనతా పార్టీ ఓటమి బండి సంజయ్ అధ్యక్ష బాధ్యతల నుండి తప్పుకోవడం లాంటి పరిణామాలతో బిజెపికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైతే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు గ్యారంటీలతో కాంగ్రెస్ బలం పుంజుకోవడం వలన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు రాజకీయాలు బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా మారిపోయినాయి.ఎంత కాదనుకున్నా ఎన్ని విశ్లేషణలు చేసినా కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై ప్రభావం చూపించాయి. అంతేకాదు కాంగ్రెస్ పార్టీకి కొంత రాజకీయ సానుకూల వాతావరణాన్ని కల్పించాయి. తెలంగాణ రాజకీయ సమరాంగణంలో బిజెపి కొంత వెనుకబడినట్లు కనిపించింది కానీ ప్రధానమంత్రి తెలంగాణలో రెండురోజులు పర్యటించిన తరువాత చేసిన రాజకీయ విమర్శలు, ఇచ్చిన హామీలు మళ్లీ బిజెపిలో కొత్త ఉత్సాహాన్ని నింపాయనే చెప్పాలి. తెలంగాణ ఎన్నికలలో తన బలాన్ని పెంచుకోవడానికి ప్రధాన రాజకీయ శక్తిగా ఎదగడానికి బిజెపి కూడా సర్వశక్తులు వడ్డబోతున్నట్లుగానే కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత బీఆర్ఎస్ వరుసగా రెండుసార్లు అధికాంలోకి వచ్చింది. తన 9సంవత్సరాల పాలనా కాలంలో ప్రభుత్వంపై ప్రజలలో సహజంగానే కొంత వ్యతిరేకత ఏర్పడుతుంది.అయితే ఈ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లు కాంగ్రెస్, బీజేపీల మధ్యన చీలిపోతే మరొకసారి హ్యాట్రిక్ విజయం సాధిస్తామనే ధీమాతో అధికార పార్టీ ఉంది. కాంగ్రెస్ కూడా ఇదే ఆందోళన వ్యక్తంచేస్తూ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లనుచీల్చడం ద్వారా బిజెపి, బిఆర్ఎస్‌కి లబ్ధి చేకూర్చాలని చూస్తుందనే ఆరోపణలు చేస్తుంది. కర్ణాటకలో జేడిఎస్ మూడోపక్షంగా ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లను చీల్చినా కాంగ్రెస్ భారీ మెజార్టీతోనే విజయం సాధించగలిగింది. కానీ గుజరాత్‌లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్‌పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడం వలన భారతీయ జనతాపార్టీ విజయాన్ని సాధించగలిగింది. ప్రజలకి ప్రభుత్వాలపై వ్యతిరేకత వచ్చినప్పుడు, ప్రభుత్వాలను మార్చాలని అనుకున్నప్పు డు గెలిచే పార్టీకి తమ ఓట్లనుప్రజల బదలాయిస్తారనే విషయాన్ని అనేకఎన్నికలు రుజువు చేశాయి. ప్రభుత్వ ప్రజావ్యతిరేక ఓట్లను చీల్చినా కాంగ్రెస్ భారీ మెజార్టీతోనే విజయం సాధించగలిగింది. తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలలో గెలిచే పార్టీకి రాజకీయంగా కలిసివచ్చే అంశమే కాబట్టి గెలుపుకోసంమూడురాజకీయ పార్టీలుసర్వశక్తులు వడ్డబోతున్నాయి.కాబట్టి తెలంగాణ ఎన్నికలు ఒక రాజకీయ రణ క్షేత్రాన్ని తప్పించుకోతున్నాయి.అయితే అధికార ప్రాంతీయ పార్టీకి రెండు జాతీయ పార్టీలకుమధ్య జరిగేపోరు ఆసక్తిని కలిగించేది. హ్యాట్రిక్ విజయం కోసం బీఆర్ఎస్, మొదటిసారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ త్రిముఖపోరులో సంకీర్ణప్రభుత్వఏర్పాటులో కీలకం కావాలని బిజెపి ప్రయత్నాలకి తెలంగాణ రాష్ట్రప్రజలు ఏవిధంగా స్పందిస్తారు, ఎవరికి పట్టం కట్టబోతున్నారు నవంబర్ 30నజరిగే ఎన్నికలే తేల్చబోతున్నాయి.అయితే ఈసారి ఎన్నికల ఫలితాలలో అనూహ్య పరిణామాలే చోటు చేసుకోబోతున్నాయి అని అనేక జాతీయ, స్థానిక సర్వే సంస్థలు తమ సర్వేలను వెల్లడి చేస్తున్నాయి. ●

# నగదు బదలీలపై నిఘాతో అక్రమాలకు అడ్డుకట్ట!

**నేదునూరి కనకయ్య**

తెలంగాణ రాష్ట్రంలో, అసెంబ్లీ ఎన్నికల సమయం సమీపిస్తుంది.ఎన్నికల నిర్వహణపై కేంద్ర ఎన్నికల సంఘం మూడు రోజులు కసరత్తు ప్రారంభించింది. గురువారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో జరిగే నగదు బదిలీలపై నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తామని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిన వారిమీద కఠిన చర్యలు ఉంటాయని ఎన్నికల నిర్వహణలో భాగస్వాములయ్యే అధికార్లపై నిఘా వుంటుందని ఎన్నికల్లో పనిచేసిన అధికార్లు ప్రత్యేక నిఘావ్యవస్థ (రాడర్) పరిధిలో ఉంటారని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ పేర్కొనడం అభినందనీయం. డబ్బు లావాదేవీలపై తక్షణమే అప్రమత్తం చేసే వ్యవస్థను బలోపేతం చేయడం ఎన్నికల్లో డబ్బులు విచ్చలవిడి వినియోగానికి అడ్డుకట్ట వేస్తామని ప్రకటించడం,ఎన్నికల్లో ధనప్రవాహాన్ని అడ్డుకునే చర్య ఆన్‌లైన్ నగదు బదిలీ వివరాలను తెలుసుకునేందుకు బ్యాంకులు (ఏ.ఐ) కృత్రిమ మేధా సాంకేతికతను వినియోగిస్తామని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎ.న్పి.సి.ఐ)నురంగంలోకి దింపడం హర్షణీయం.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఓటర్లకు నగదు,మద్యం బహుమతులు, లాప్‌టాప్‌లు, సైకిల్స్, చీరలు, దోతులు ఎరగా చూపడం ఓటుకు నోటు ఇవ్వడం, తీసుకోవడం రెండూ నేరమే అని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఓటర్లకు డబ్బు, మద్యం బహుమతుల పంపిణీ చేసే వారిని కట్టడి చేయడం పరోక్షంగా ఎన్నికల అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడం ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల మధ్య అనుసంధానం కోసం సి.వి.జి.ట్ యాప్‌ను ఏర్పాటు చేయటం వల్ల ఎన్నికల్లో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు.దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ' ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో నగదుడబ్బు కేసులు ఎక్కువ నమోదైనాయి. రాష్ట్రంలో ప్రతి 1000 మంది పురుష ఓటర్లకు 998 మంది మహిళా ఓటర్లు నమోదు కావడం లింగ నిష్పత్తిలో మెరుగుదల హర్షణీయం.ఎన్నికల కమిషన్ కె.వై.సీ అంటే నో యువర్ క్యాండిడేట్ ద్వారా అభ్యర్థుల క్రిమినల్ గతచరిత్ర చెక్‌చేసుకునే అవకాశం కల్పించడం స్వాగతించదగిన అంశం. 80 ఏళ్ల వృద్ధులకు ఇంటి నుండే ఓటు వేసే సౌకర్యం కల్పించడం వల్ల పోలింగ్ శాతం పెరుగుతుంది. ఎన్నికల కమిషన్ ఒకరికి బదులు మరొకరు ఓటు వేయకుండా కఠినచర్యలు తీసుకోవాలి. ఫ్యామిలీ సభ్యులు అందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటువేసే సౌకర్యం కల్పించాలి. ఎన్నికల కమిషన్ అభ్యర్థులు తమ నేరచరిత్రను పత్రికా ప్రకటనల్లో బహిరంగ పరచాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా అభ్యర్థిని ఎందుకు ఎంపికచేశారనే కారణాలను రాజకీయ పార్టీలు వివరించాలని పేర్కొవడంవల్ల చట్టసభల్లోకి నేరచరితుల ప్రవేశాన్ని అడ్డుకునే అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు నామినేషన్ సమయంలో తప్పుడు అఫిడవిట్లు, తప్పుడు కులధృవీకరణ సర్టిఫికెట్ దాఖలు చేసిన వారిపై గెలిచిన తర్వాత హైకోర్టు' సుప్రీంకోర్టులో కేసులు వేయడం పదవీకాలం ముగిసే సమయానికి గెలిచిన అభ్యర్థి ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీచేయడానికి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థుల నేరచరిత్ర వారిమీద రిజిస్టర్ అయిన కేసులు స్థానికపోలీస్ స్టేషన్ లేదా జిల్లాస్థాయి క్రైంబ్యూరో డిజిటల్‌సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఎన్నికల కమిషన్ ఒకవారం రోజుల్లో అభ్యర్థుల నేర చరిత్ర, వారి ఆస్తులు అప్పులకు సంబంధించిన సమగ్రమైన సమాచారాన్ని సేకరించి చెక్ చేయాలి. సమాచారంలో తేడా తేలితే అభ్యర్థి నామినేషన్ తిరస్కరించాలి. ●

# కులమతాలకు అతీతంగా ఓటుహక్కు వాడాలి

**డాక్టర్ తాతా సేవకుమార్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రోజురోజుకీ కేంద్ర ప్రభుత్వంలోనూ, అభివృద్ధిలోనూ ఉనికిని కోల్పోతుంది. అప్పుల ఊబిలో కూరుకుపోతుంది. అందుకు కారణాలు అనేకం.కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకి ఎపిలో ఉనికి లేకపోవడం, అధికారంలోకి స్వయంగా వచ్చే అవకాశాలు లేకపోవడం, ప్రత్యేక హోదా విషయంలో మాటతప్పడం వంటివి కొన్ని కారణాలు. రాష్ట్రంలోని ఒక పార్టీతో బహిరంగ పొత్తు పెట్టుకుంటే ఆ పార్టీ రాష్ట్రంలో ఓడిపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అన్న ఆలోచనలు, బహిరంగ పొత్తు లేకుండా ఏదో ఒకపార్టీతో లోపాయికారీ పొత్తు పెట్టుకుంటే పరిస్థితులు ఎలా ఉంటాయి అన్న ఆలోచనలు బిజెపి పెద్దల బుర్రలు తొలిచేస్తున్నాయి అన్నది వినిపిస్తున్నవార్త. కమ్యూనిస్టు, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్, జాతీయ పార్టీలు ఉన్నా అవి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చే పరిస్థితులు లేవు. ఆ పార్టీలతో పొత్తులు ఎవరికీ ఇష్టం ఉండదు. అలాంటి పొత్తుల గురించి మాట్లాడుకోవడం అంటేనే ఏదో తెలియని ఇబ్బంది కనపడుతుంది.ఇక ఆంధ్రప్రదేశ్‌లో మిగిలింది మూడు పార్టీలే. అందులో జనసేన ఒంటరిగా పోటీ చేసే సాహసమే చేయదు. బిజెపితో పొత్తులో ఉండి కూడా టిడిపితో బహిరంగ పొత్తునుప్రకటించింది. జనసేన, బిజెపితో ఇప్పుడు కలిపి లేదని అటు వాళ్లు చెప్పడం లేదు. ఇటు బిజెపి నుండి జనసేన బయటకు వచ్చిందని వీళ్ల బహిరంగంగా చెప్పడం లేదు. అంతేకాక బిజెపిని కూడా టిడిపి, జనసేన కూటమిలోకి తీసుకువచ్చి వైసీపీకి బుద్ధిచెప్తామని జనసేన నాయకుడు ఇంకా అక్కడక్కడ అంటూనే ఉన్నారు.ఇంకో విషయం ఏమిటంటే ఆంధ్రప్రదేశ్‌లో బలంగా ఉన్న టిడిపి, వైసిపిలు, ఎన్డీయే కూటమిలో గాని, ఇండియా కూటమిలో గాని బహిరంగంగా లేవు. ఏ కూటమితోనైనా లోపాయికారీ ఒప్పందం ఏమైనా ఉందేమో తెలియదు. అయితే రాష్ట్రంలోని జనసేన, టిడిపి,వైసీపీలు బిజెపితో పొత్తుకు సిద్ధంగా ఉన్నాయని ఆ పార్టీల అదినాయకుల మాటలను బట్టి తరచూ ఢిల్లీ వెళ్లి బిజెపి పెద్దలను కలుసుకోవడం చూస్తే అనిపిస్తుంది. అయితే అందరి మాటలు వింటున్న బిజెపి పెద్దలు ఎవరికి స్పష్టంగా ఏమిచెప్పినట్లు కనపడటం లేదు.గతంలో కేవలం జనసేన మాత్రమే బిజెపితో చేతులు కలిపింది అనుకుంటే ఇప్పుడు టిడిపి పిలక కూడా బిజెపి చేతిలోనే ఉంది. వైసీపీ పిలక మొదటి నుంచి బిజెపి చేతుల్లోనే ఉంది.మూడు పార్టీలు ఏవిధంగా చూసినా బిజెపిపెద్దల దగ్గర పూర్తిగా తలదించుకొని ఎస్ బాస్ అని తల ఊపడంతప్ప రాష్ట్రం గురించి ప్రజల సమస్యలగురించి, ప్రాజెక్టుల గురించి తలెత్తి అడిగే పరిస్థితులు పూర్తిగా మంట కలిసిపోయాయని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. కేంద్రంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో రెండు పార్టీలలో ఏ పార్టీ



అధికారంలోకి వచ్చినా మరోఐదేళ్లు ఇప్పుడున్న పరిస్థితులకుభిన్నంగా పరిస్థితులుండవు అన్నది మాత్రం స్పష్టం. ఆయా పార్టీల అదినాయకులను ముద్దాయిలుగా ముద్రవేసి వాళ్లపిలకలు చేతిలో పెట్టుకొన్న బిజెపి పెద్దల ముందు మిగిలిన పార్టీల నాయకులు చేయగలిగింది ఏమీ లేదు. కేంద్రానికి అనుకూలమైన మరో ముఖ్య అంశం 2026లో నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాది అన్ని రాష్ట్రాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా లోక్‌సభ సీట్లు తగ్గిపోతాయి. ఉత్తరాది రాష్ట్రాల్లో లోక్‌సభ సీట్లుపెరుగుతాయి. అప్పుడు దక్షిణాది రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం ఏర్పాటులో ఉనికిని కోల్పోతాయి లేదా ఆ ఉనికి నామమాత్రం అవుతుంది. ఈ పరిస్థితులలో ఇప్పుడు ఐదు కోట్ల ఆంధ్రులు చేయగలిగింది ఏమిటి? ప్రతి ఒక్క ఆంధ్రుడు ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. దేశంలో గాని, రాష్ట్రంలో కాని అధికార,ప్రతిపక్షాలు కుర్చీల కోసం పోరాటమే గాని ప్రజాహితపాలన,ప్రజాసమస్యల పరిష్కారం, అభివృద్ధి గురించి ఆలోచించడం లేదు. అయితే ఇక్కడ ఒక్క విషయం ప్రతి ఆంధ్రుడు తీవ్రంగా ఆలోచించాల్సిన అవసరంఉంది.ఇప్పుడురాష్ట్రం చాలా క్లిష్టపరిస్థితులలో ఉంది. ఆ దుస్థితి నుంచి రాష్ట్రాన్ని రక్షించుకోవడం పూర్తిగా ఓటరుల చేతిలోనే ఉంది. మనం ఓట్లు వేయకుండానే ప్రస్తుత పాలకులు అక్కడ కూర్చున్నారా? మన రాజ్యాంగం ఐదేళ్లకు ఒకసారి మనకు 'ఓటు' అనే వజ్రాయుధాన్ని మన చేతిలో పెట్టింది. దీన్నిదుర్వినియోగం చేస్తున్నాం. పైగా ఎవరైనా ప్రశ్నిస్తే ఎవరు మంచోళ్లు, అందరూ అంతే అని ఎదురుదాడికి దిగుతున్నాం.ఓటర్లు ఒకటి ఆలోచించాలి. నేడు ఏ రాష్ట్రంలో ఏ ఎన్నికలు జరిగినా అన్ని నియోజకవర్గాల్లోనూ ప్రతి నియోజకవర్గానికి 30 నుంచి 40 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. కులం, మతం, పార్టీ, ప్రాతిపదికన రెండు, మూడు పార్టీల అభ్యర్థులను మాత్రమే చూస్తున్నాం తప్ప మిగిలిన వారిని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వారిలో ప్రజాసేవకు జీవితం అంకితం చేసిన వారు ఎందరోఉంటున్నారు. మనం వారిని గుర్తిస్తున్నామా? చదువుకున్న వారు కూడా అదే పరిస్థితి. నేను నా కుటుంబం ఓటేస్తే వాళ్లు గెలుస్తారా? మా ఓట్లు వృధాఅవుతాయి. అని రాజకీయ పార్టీలు ఎలాంటి వారిని నిలబెట్టినా పార్టీలను, కులాలను చూసి ఓటేయడం గత 40 సంవత్సరాలుగా ఒక చెడు అలవాటైపోయింది.అందువల్లనే ప్రజాసేవకులు, నిజాయితీపరులు, నిస్వార్థపరులు అసలు ఎన్నికల్లో పోటీ చేయాలంటేనే భయపడే పరిస్థితులు వచ్చాయి. డబ్బు, కండ, బలం గలవారికి టికెట్లు ఇస్తున్నాయి పార్టీలు. పూర్వపు చరిత్ర చూస్తే గతంలో ఎంతో మంది స్వతంత్ర అభ్యర్థులు గెలుపొంది, మంచి పాలన అందించారు. ఇప్పుడు స్వతంత్ర అభ్యర్థులు గెలుపుమాట దేవుడెరుగు.అసలు పోటీచేయాలని ఆలోచించేందుకే సాహసం చేయాల్సివస్తుంది. ఎక్కడైనా స్వతంత్ర అభ్యర్థి గెలిస్తే ఆ అభ్యర్థి అంతకుముందు ఒక పార్టీ అభ్యర్థి అయి సీటు రాక రెబల్‌గా పోటీ చేసి గెలిచిన సందర్భాలే తప్ప స్వతంత్రంగా గెలిచిన వారు ఎవరూలేరు.అంటే ఓటర్‌స్థాయి ఎంతగా దిగజారిపోయిందో అర్థమవుతుంది. అయినా సమాజ అభ్యుదయవాదులు ఎప్పుడూ పోటీ చేస్తూనే ఉంటారు. ఓటర్లు ఇప్పుడు అలాంటి మంచి వారిగురించి, రాష్ట్రం గురించి ఆలోచించాల్సిన సమయం అత్యవసరమైంది. ప్రతిఒక్క ఓటరు ఆలోచించి, ఇతరులను ఆలోచింపచేసి పార్టీలకు కులాలకు, మతాలకు అతీతంగా డబ్బు, మద్యం, ఇతర తాయిలాలకు లొంగకుండా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని మంచి వారికే ఓటేయ్యాలి. ●

# అఫ్ఘానిస్థాన్‌లో మూడోసారి భూకంపం!

**కాబూల్, అక్టోబరు 15:** పేదరికంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అఫ్ఘానిస్థాన్‌ను వరుస భూకంపాలు భయపెడుతున్నాయి. తాజాగా ఆదివారం మూడోసారి భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత భూకంపలేఃనిపై 6.3గా నమోదైనట్లు అమెరికా జియోలాజికల్ సర్వే వెల్లడించింది. పశ్చిమ అఫ్ఘానిస్థాన్‌లో ఇది చోటుచేసుకొంది. హెరాత్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో దాదాపు 8 కిలోమీటర్ల ఉపరితలం కింద ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు గుర్తించారు. ఈ భూకంపంలో ప్రాణనష్టం వివరాలు తెలియరాలేదు. ఈ నెల 7న హెరాత్ ప్రావిన్స్‌లో వచ్చిన భూకంపానికి ఇప్పటికే 2 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఆ దేశ చరిత్రలోనే అత్యంత తీవ్రమైన భూకంపాల్లో ఇది కూడా ఒకటిగా నిలిచింది. ఈ భూకంపంలో ప్రాణా లు కోల్పోయిన వారిలో 90 శాతం మంది పిల్లలు, మహిళలే. ఈ భూకంప కేంద్రం ఉన్న జెండాజెన్ జిల్లాలో 1,200 మందికిపైగా మరణించారు. ఇక 11న తేదీన మరోసారి 6.3 తీవ్రతతో ఇక్కడ భూకంపం వచ్చింది. ఈ దెబ్బకు వందల సంఖ్యలో ఇళ్లు నేల మట్టం అయ్యాయి. పాఠశాలలు, హెల్త్ క్లినిక్‌లు, గ్రామంలోని కీలక కార్యాలయాలు కూడా ఈ భూకంపంలో దెబ్బ తిన్నా యి. ఇక్కడ సహాయక చర్యల్లో కూడా తీవ్రజాప్యం జరుగుతోంది. తొలిసారి భూకంపం సంభించినప్పుడు.. బాధితులను ఆదుకోవడానికి ఎవరూ రాలేదు. స్థానికులే తమ ప్రయత్నాలు చేసి.. క్షతగాత్రులను శిథిలాల కింద నుంచి వెలికితీశారు.



# దేశంలో కరోనా తాజా కేసులు - 27

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 27 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,99,588కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,67,211మంది కోలుకోగా 340మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,037కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,782కి చేరగా,80,23,146మంది వరకు కోలుకున్నారు.1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,358కి చేరింది.అందులో 68,35,292మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు.

# త్రిశూల వ్యూహంతో ఇజ్రాయెల్





## హమాస్‌ను తుడిచిపెట్టడమే తొలి లక్ష్యం
## కొనసాగుతున్న ఉగ్రవాదుల మెరుపు దాడులు..
## తిప్పికొడుతున్న ఇజ్రాయెల్ సైనికులు
## సరిహద్దుల్లో భారీగా మొహరించిన ఉభయపక్షాల దళాలు

**జెరూసలెం, అక్టోబరు 15:** ఇజ్రాయెల్ ఆకస్మిక మెరుపు దాడులకు దిగిన హమాస్ ఉగ్రవాదులు వేల సంఖ్యలో ఇజ్రాయెలియన్లను హతమార్చారు. దీనికి ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైతం పాలస్తీనా మెరుపుదాడులకు దిగింది. అయితే ఇజ్రాయెల్ భారీ స్కెచ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. హమాస్‌పై ప్రతీకారం తీర్చుకోవడానికి పూర్తి స్థాయిలో సైన్యాన్ని మోహరిస్తున్నట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. హమాస్ మిలిటెంట్లను తుడిచిపెట్టాలనే లక్ష్యంతో ఇజ్రాయెల్ ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. అదే సమయంలో విపరీతమైన భూతల దాడులతో గాజా నగరాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకురావడానికి చూస్తున్నట్లు తెలుస్తోంది.
మొత్తంగా హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించడం, హమాస్ నాయకత్వాన్ని తుదముట్టించడం, గాజాను స్వాధీనం చేసుకోవడం.. ఇలా త్రిశూల వ్యూహంతో ఇజ్రాయెల్ ముందుకు సాగుతోంది. ఇందుకు అనుగుణంగా ఇప్పటికే గాజాపై భూ, వాయు, సముద్ర మార్గాల ద్వారా ఏకకాలంలో దాడులు చేసేందుకు సిద్ధం అవుతోంది. 2006 తర్వాత ఇజ్రాయెల్ చేస్తున్న భారీ ఆపరేషన్ ఇదే. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు మూడు మార్గాల్లో దాడికి ఉన్నామని ప్రకటించింది. ఆ దేశ సైన్యం గాజా సరిహద్దు వెంట పెద్ద సంఖ్యలో సైనికులను మోహరించి, చివరి కమాండ్ ఆదేశాల కోసం ఎదురుచూస్తోంది. హమాస్‌ను నాశనం చేయడం, వారి చేతిలో మరణించిన ప్రతి ప్రాణానికి వడ్డీతో సహా తిరిగి ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఐడిఎఫ్ ప్రధాన ప్రతినిధి డేనయల్ హగారి స్పష్టం చేశారు. హమాస్‌లకు కంచుకోటగా ఉన్న గాజా తొలుత బాంబులతో దెబ్బతీసి హమాస్ ఉగ్రవాదులను మానసికంగా, శారీరకంగా, ఆర్థికంగా దెబ్బతీసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది.

**సరిహద్దుల్లో 30 వేల మంది సైన్యం..**

ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ ఇజ్రాయెల్‌లోని గాజా సరిహద్దులో 30 వేల మంది సైనికులను మోహరించింది. వారు ముఖ్యమైన గ్రౌండ్ ఆపరేషన్‌కు ప్రణాళిక చేస్తున్నారు. ఇప్పటికే 10 వేల మంది సైనికులు గాజాలో అడుగుపెట్టారు.

**గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్‌కి ఐరోపా సమాఖ్య హెచ్చరిక**

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి సంబంధించి హింసాత్మక దృశ్యాలతో యూట్యూబ్ ఉన్న విషయాన్ని ఐరోపా సమాఖ్య గూగుల్ సిఇఒ సుందర్ పిచాయ్ దృష్టికి తీసుకెళ్లింది. వీటిని తక్షణం తొలగించాలని కోరింది. నిబంధనలు పాటించని పక్షంలో సంస్థపై జరిమానా విధించాలి వస్తుందని కూడా హెచ్చరించింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి సంబంధించి హింసాత్మక అసత్య కంటెంట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అనేక అవాస్తవ కథనాల తాలూకు విడియోలు వైరల్‌గా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో ఐరోపా సమాఖ్య అప్రమత్తమైంది. వివిధ ఆన్‌లైన్ వేదికలపై దృష్టి సారించింది. వీటి వ్యాప్తికి కారణమవుతున్న ఎక్స్‌పై ఇయు ఇప్పటికే దర్యాప్తు మొదలెట్టింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌ల మాతృ సంస్థ మెటాను కూడా హెచ్చరించింది.
ఈ నేపథ్యంలో తాజాగా గూగుల్ సంస్థ సిఇఒ సుందర్ పిచాయ్‌ను కూడా ఇయు హెచ్చరించింది. హింసాత్మక, అవాస్తవ కంటెంట్ యూట్యూబ్‌లో వైరల్ అవుతోందంటూ పేర్కొంది. ఇలాంటి కంటెంట్ వ్యాప్తికి కట్టడి చేసేందుకు ఇయు తెచ్చిన డిజిటల్ చట్టాన్ని గురించి కూడా తన లేఖలో ప్రస్తావించిన ఇయు వీటి కట్టడికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించింది. ఈ విషయంలో కంపెనీ అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి కంటెంట్‌ను తొలగించాలని హెచ్చరించింది. కచ్చితంగా ఇయు నిబంధనలకు లోబడే ఉండాలని స్పష్టం చేసింది.
మైనర్ల గోప్యత, భద్రత దృష్ట్యా ఈ కంటెంట్ వ్యాప్తికి తక్షణం అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించి అవసరమైతే ప్రభుత్వ అధికారులు, యూరోపోల్‌ను కూడా సంప్రదించాలని సూచించింది. ఈ విషయాన్ని సుందర్ పిచాయ్‌తోపాటూ యూట్యూబ్ సిఇఒకు కూడా స్పష్టం చేసింది. 'ఇయులో మీ ప్లాట్‌ఫామ్స్‌ను వినియోగిచస్తున్న లక్షలాది మంది పిల్లలు, టీనేజర్లను రక్షించేందుకు కంటెంట్ విషయంలో మీ కంపెనీ నిర్దుష్ట నిబంధనలు పాటించాలి' అని లేఖ ద్వారా తెలియజేసింది. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే జరిమానా కూడా వేస్తామని హెచ్చరించింది.



ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి వచ్చిన భారతీయులు

## అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్‌కు
# 25-35 స్థానాలు ఖాయం

### మిజోరం ముఖ్యమంత్రి జోరంతంగా

**ఐజ్వాల్, అక్టోబరు 15:** మిజోరాం అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ మిజో నేషనల్ ఫ్రంట్ తిరిగి అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోరంతంగా ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 40 అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ 25 నుంచి 35 సీట్లు గెలుచుకుంటుందని చెప్పారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తమ పార్టీ ఊడ్చేసిన రీతిలోనే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఆ పార్టీ చతికిలపడుతుందని పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో జోరంతంగా జోస్యం చెప్పారు.



'అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో మేము చాలా బిజీగా ఉన్నాం. ఈ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు సాధించి, తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని గట్టి నమ్మకంతో ఉన్నాం. మా పార్టీ 25 నుంచి 35 సీట్లు గెలుచుకుంటుందని అంచనా వేస్తున్నాను. కాంగ్రెస్‌కు ఒకటి రెండు సీట్లు వచ్చినా అది లక్కీనే. అది కూడా రాకపోవచ్చు. బిజెపికి సైతం రెండు సీట్లు వస్తే రావచ్చు. అది కూడా రాకపోయే అవకాశం ఉంది. ఎన్నికల్లో మాకు జోరం పీపుల్‌స మూమెంట్ (జెపిఎం) ప్రధాన ప్రత్యర్థి. ఆ పార్టీ 10 సీట్లు గెలుచుకుంటే లక్కీనే. ఆ ప్రకారం చూసినప్పుడు మేము ప్రభుత్వం ఏర్పాటు చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి' అని జోరంతంగా తెలిపారు. కొవిడ్ సమయంలో కూడా మిజోరం అభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడిందని అన్నారు. ఐదేళ్ల అధికారంలో ఉన్నామని, దురదృష్టవశాత్తూ కోవిడన మహమ్మారి కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఆర్థికపరమైన ఆటుపోట్లు తలెత్తాయని, ఈ సమయంలో కూడా తాము శక్తివంచన లేకుండా రాష్ట్రంలో అభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లామని చెప్పారు.

**వరుసగా రెండోసారి..**

కాగా, 2023 ఎన్నికల్లో కూడా గెలిచి వరుసగా రెండోసారి అధికారం చేపట్టాలని ఎంఎన్‌ఎఫ్ పట్టుదలగా ఉంది. మిజో శాంతి ఒప్పందంపై అప్పటి ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ సంతకం చేసిన తర్వాత 1987లో మిజోరం రాష్ట్రం ఆవిర్భవించింది. అప్పటి నుంచి మూడుసార్లు ఎంఎన్‌ఎఫ్ అధికారం చేపట్టింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్‌ఎఫ్ 26 సీట్లు గెలుచుకుని అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 5 సీట్లు, బిజెపి ఒక సీటు గెలుచుకుంది. జెపిఎం 8 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది.

## తమిళనాట 11 జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం



**పెరంబూర్ (చెన్నై), అక్టోబరు 15:** దక్షిణ తమిళనాడు ప్రాంతంలో నెలకొన్న ఉపరితల ఆవర్తనం కారణంగా రాష్ట్రంలోని 11 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని ప్రాంతీయ వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. ఆ ప్రకారం.. అరియలూరు, పెరంబలూరు, తిరుచ్చి, దిండుగల్, తేని, కారైక్కాల్, కోయంబత్తూరు జిల్లాల్లోని కొండ ప్రాంతాలు, తిరువారూర్, తంజావూర్, పుదుకోట, నాగపట్టణం తదితర జిల్లాల్లో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసే అవకాశముందన్నారు. రాజధాని నగరం చెన్నైలో ఆకాశం మేఘావృతంగా ఉంటూ, కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం తెలియజేసింది.

# గాజాపై ఇజ్రాయెల్ దాడులు ఆక్షేపణీయం

## ఆత్మరక్షణ పరిధి దాటి కొనసాగుతున్నాయి : చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీ ఆరోపణ



**బీజింగ్, అక్టోబరు 15:** గాజాపై ప్రతిదాడికి దిగిన ఇజ్రాయెల్ చర్యను చైనా తీవ్రంగా తప్పుబట్టింది. ఇజ్రాయెల్ తమ రక్షణకు మించి గాజా పౌరులపై దాడులు కొనసాగిస్తోందని ఆరోపించింది. ఇజ్రాయెల్ తమ ఆత్మరక్షణ పరిధికి మించి దాడులు చేస్తోందని ఆరోపించింది. గాజా పౌరులపై ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలని కోరింది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. గాజా-ఇజ్రాయెల్ మధ్య శాంతి నెలకొనడమే తాము కోరుకుంటున్నట్లు చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ తెలిపారు. గాజాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను ఆయన వ్యతిరేకించారు. 'గాజా పౌరులపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దాడులను నిలిపివేయాలి. శాంతియుతంగా చర్చిస్తేనే.. ఈ వివాదానికి సరైన పరిష్కారం లభిస్తుంది. ఇజ్రాయెల్-హమాస్ వివాదంలో ఇతర దేశాలు సంయమనం పాటించాలి. అలాగే పాలస్తీనా సమస్యలపై ఐక్యరాజ్య సమితి తన వంతు పాత్ర వహించాలి' అని అన్నారు.
ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై సౌదీ అరేబియా మంత్రి ప్రిన్స్ బిన్ ఫర్హాద్‌తో చైనా నేతలు మాట్లాడిన తర్వాత వాంగ్ యీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ పరిస్థితిని మరింత తీవ్రం చేయకుండా.. వీలైనంత త్వరగా శాంతి చర్చలు జరపాలని వాంగ్ యీ సౌదీ అరేబియా నేతకు సూచించినట్లు చైనా విదేశాంగమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నేపథ్యంలో వచ్చే వారం చైనా రాయబారి ఇరాన్, సౌదీ అరేబియాల్లో పర్యటించనున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.
అంతేకాకుండా.. ఇజ్రాయెల్-హమాస్ వివాదం మరింత విస్తరించకుండా నిరోధించేందుకు చైనా సహకారాన్ని అమెరికా కోరినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. పాలస్తీనాకు స్వతంత్రత కల్పించినప్పుడే ఈ పరిస్థితి మారుతుందని చైనా హమాస్ దాడులకు మద్దతుగా మాట్లాడింది. తమ దేశంపై హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడులను బీజింగ్ స్పష్టంగా ఖండించక పోవడంపై చైనాలోని ఇజ్రాయెల్ రాయబారి కార్యాలయం తీవ్ర నిరావ వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

# తెలంగాణలో 80 లక్షల ఎకరాల్లో సాగు

## సకాలంలో అందుబాటులో విత్తనాలు
## ఎరువులు 18.64 లక్షల టన్నుల అవసరం
## ఒక్క యూరియా 9.8 లక్షల టన్నులు
## వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ప్రస్తుతం వానాకాలం పంటల సాగు సీజను ముగియనుండగా, మరోపక్క యాసంగి సాగు ప్రారంభం కానుంది. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ శాఖ యాసంగి ప్రణాళికను సిద్ధం చేసింది. రానున్న యాసంగి సీజనులో వివిధ సాగు నీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, కుంటలలో నీటి లభ్యత, విద్యుత్ సరఫరాను పరిగణలోకి తీసుకుని తెలంగాణ వ్యాప్తంగా 80 లక్షల ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేయాలని లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఉంది. ఇందుకు అనుగుణంగా విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు చేస్తోంది. గత యాసంగి సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 74 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు పండించారు. దీని కంటే రానున్న యాసంగి సీజనులో అదనంగా మరో 6 లక్షల ఎకరాల్లో మొత్తంగా 80 లక్షల ఎకరాల్లో పంటలను సాగు చేయాలని నిర్ణయించింది. ఇందుకుగాను యాసంగి పంటల సాగుకు అవసరమైన విత్తనాలను అందుబాటులోకి ఉంచేందుకు వ్యవసాయ శాఖ చర్యలు చేపడుతోంది. యాసంగిలో విత్తనాలను ఉంచేందుకు ప్రత్యేక దృష్టి పెట్టింది. రైతుకు అందుబాటులో ఎరువులు, విత్తనాలు ఉంచేలా చర్యలు చేపట్టింది. ఇందుకు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా తెలంగాణలో విత్తనాల నిల్వల వివరాల సమాచారాన్ని సేకరిస్తోంది. విత్తనాలకు ఎక్కడా కొరత లేకుండా నాటే సమయానికి అందుబాటులో ఉంచేందుకు సిద్ధమవుతోంది. మరోపక్క ఎరువుల విషయానికి వస్తే యాసంగి పంటల సాగు కోసం అన్ని రకాల ఎరువులు కలిపి 18.64 లక్షల టన్నుల వరకూ అవసరం అవుతాయి.
ఇందులో ప్రధానంగా 9.8 లక్షల టన్నుల యూరియా తప్పనిసరిగా వినియోగిస్తారని కేంద్రానికి సమర్పించిన నివేదికలో స్పష్టం చేయడంతో 9,2 లక్షల టన్నులను కేటాయించింది. కాగా రాష్ట్రంలో వరి సాగుకు నీరు, ఖర్చులు, ఎరువులు, పురుగు మందులు తదితర వాటికి కింద ఎక్కువ ఖర్చు చేయాల్సిన అవసరం ఉందని, అదే కూరగాయలు, వాణిజ్య పంటల సాగు అయితే అవన్నీ మిగులు తాయని ఉద్యాన శాఖ ఇప్పటికే ఒక ప్రతిపాదన చేసింఇత. ఎకరం పొలంలో వరి సాగుకు అవసరమయ్యే నీటితో సీతాఫలం పంటను 7.50 ఎకరాల్లో వేయవచ్చని చెబుతోంది. సీతాఫలం సాగుకు ఎకరానికి 57,900 రూపాయలు ఖర్చవుతుండగా, దిగుబడి అయితే 65 నుండి 75 క్వింటాళ్ల వరకూ దిగుబడి వస్తుంది. అయితే సీతాఫలంపై ఎకరం పొలానికి 2.80 లక్షల రూపాయల మేర ఆదాయం వస్తుంది. దీంతో ఖర్చులు పోను నికర ఆదాయం రైతుకు ఎకరానికి 2.20 లక్షల రూపాయలు మిగులుతుంది. అదే వరి పంటను సాగు చేస్తే ఎకరానికి నికర ఆదాయం 12,500 రూపాయలు మాత్రమే వస్తుందని పేర్కొంది. వరి సాగుకు ఎకరానికి రోజుకు 60 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, 25 వేల రూపాయల వరకూ ఈ పంట సాగుకు ఖర్చవుతుంది. అలాగే పత్తి సాగుకు అయితే ఎకరానికి రోజుకు 28 వేల లీటర్ల మేర సాగు నీరు అవసరం ఉండగా, ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఖర్చువుతుంది. నికర ఆదాయం 14 వేల రూపాయలు రైతుకు మిగులుతుంది. అల్లం సాగుకు ఎకరానికి రోజుకు 32 వేల లీటర్ల నీరు అవసరం ఉండగా, సాగు వ్యయం 69 వేల రూపాయలు అవుతుందని, ఖర్చులు పోను నికర ఆదాయం 2,16,000 రూపాయలు ఉంటుందని, బెండకాయల సాగుకు ఎకరానికి 32 వేల లీటర్ల సాగు నీరు అవసరం ఉండగా, 50 వేల రూపాయలు ఖర్చవుతుండగా 1,03,000 రూపాయలు నికర ఆదాయం లభిస్తుంది. ఈ విధంగా పండ్లు, కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు వంటి ఏ ఇతర పంటలు తీసుకున్నా వరి పంట కన్నా తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం సంపాదించ వచ్చని తేల్చిచెప్పింది.



ఆదివారం న్యూఢిల్లీ లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# మరో వారం మండే ఎండలే

## 34 నుండి 37 డిగ్రీల ఉష్ణోగ్రతలకు అవకాశం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. సాధారణంగా ఈ సమయానికి నైరుతి రుతు పవనాల సీజన్ ముగిసి, ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించడంతో సహజంగానే వాతావరణం చల్లగా ఉంటుంది. కానీ చలికాలంలో క్రమంగా తగ్గాల్సిన ఉష్ణోగ్రతలు ఎండా కాలం మాదిరి పెరుగుతుండటంతో ఎండలు మంట పెడుతున్నాయి. సగటున 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో రాష్ట్రంలో వాతావరణం వేసవి సీజన్‌ను తలపిస్తోంది. అయితే మరో వారం రోజులు మండే ఎండలు తప్పవని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో గరిష్టంగా 34 నుండి 37 డిగ్రీల వరకూ, కనిష్టంగా 18 నుండి 21 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని తెలిపింది. అదే గ్రేటర్ హైదరాబాద్‌లో గరిష్టంగా 33 నుండి 35 డిగ్రీలు, కనిష్టంగా 20 నుండి 22 డిగ్రీల సెల్సియస్ నమోదు అయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. కాగా గత 24 గంటల్లో అత్యధికంగా ఆదిలాబాద్‌లో గరిష్టంగా 36 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 21.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. వివిధ ప్రాంతాల్లో నోదైన ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే భద్రాచలంలో గరిష్టంగా 34.6 డిగ్రీలు, కనిష్టంగా 25.5 డిగ్రీలు, హకీంపేట్‌లో 32.9 డిగ్రీలు, 21.1 డిగ్రీలు, దుండిగల్‌లో 33.5 డిగ్రీలు, 22.2 డిగ్రీలు, హన్మకొండలో 34.5 డిగ్రీలు, 22.5 డిగ్రీలు, హైదరాబాద్‌లో 32.9 డిగ్రీలు, 22.2 డిగ్రీలు, ఖమ్మంలో 35 డిగ్రీలు, 26.6 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 32.5 డిగ్రీలు, 24 డిగ్రీలు, మెదక్‌లో 34.6 డిగ్రీలు, 19.8 డిగ్రీలు, నల్లగొండలో 34.4 డిగ్రీలు, 23.2 డిగ్రీలు, నిజామాబాద్‌లో 35.3 డిగ్రీలు, 23.1 డిగ్రీలు, రామగుండంలో గరిష్టంగా 34.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు, కనిష్టంగా 23.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.


**డిఫెన్స్ ఎస్టేట్స్ ఆఫీస్**
**ఇ-వేలం ప్రకటన**

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా సమాచారం నిమిత్తం ప్రకటించునది ఏమనగా, (ప్లాస్సీ లైన్, న్యూ బోయిన్‌పల్లి సికింద్రాబాద్ వద్ద ఒక FD REGT) ప్రతిపాదిత స్థలం నుండి నరకుట/తొలగింపబడే 37నం॥ల పచ్చని/ఎండిన చెట్లు, 03.11. 2023 ఉ.11.00గం.లకు ఇ-వేలం ద్వారా విక్రయించబడును. 19.10.2023 మరియు b 20.10.2023 ఉ.11.00 గం.వద్ద ఆ చెట్లు కంట్రాక్టరులకు చూపించబడును. స్థానిక మిలిటరీ అథారిటీ (మొబైల్ నం. 8800275814) సంప్రదించడం ద్వారా ఉద్దేశంగల బిడ్డర్‌లు సదరు చెట్లను చూడడం మరియు తనిఖీకి అనుమతించడం జరుగుతుంది. దయచేసి ప్రభుత్వ, ఇ-వేలం పద్ధతి యొక్క పోర్టల్‌ను ఇ-వేలంలో పాల్గొనడానికి, https://eauction.gov.in/eAuctpm/app వద్ద దర్శించండి.

సం/-
డిఫెన్స్ ఎస్టేట్స్ అధికారి
T&AP సర్కిల్, సికింద్రాబాదు.



మృతుల కుటుంబసభ్యులను ఓదారుస్తున్న ప్రతాప్‌రెడ్డి

# విద్యుత్‌షాక్‌తో తండ్రి, కొడుకు మృతి

**గజ్వేల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లిన తండ్రి, కొడుకు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందిన సంఘటన గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గజ్వేల్ మండలం జాలిగామ గ్రామానికి చెందిన కనకయ్య(50) రోజు మాదిరిగానే ఉదయాన్నే పొలం పనుల నిమిత్తం వ్యవసాయ క్షేత్రానికి వెళ్లాడు. ఈ క్రమంలో విద్యుత్ తీగలు పొలంలో తెగిపడి ఉండగా ఇది గమనించని కనకయ్య విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. కనకయ్య ఇంటికిరాకపోవడంతో అతని ఇద్దరు కుమారులు పొలం వద్దకు వెళ్లి వెతికే క్రమంలో పెద్ద కుమారుడు భాస్కర్(28) సైతం విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందాడు. వారితో పాటు వెళ్లిన కనకం (కుక్క) కూడా విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందింది. ఇది గమనించిన భాస్కర్ తమ్ముడు వెంటనే స్థానికులకు సమాచారం ఇవ్వడంతో వారు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మృతుడు భాస్కర్‌కు భార్యతో పాటు ఒక కొడుకు ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రైతులు పొలాలకు వెళ్ళే సమయంలో విద్యుత్ వైర్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



వంటిమామిడిలో దగ్ధమవుతున్న స్టీల్ దుకాణం

# విద్యుదాఘాతంతో స్టీల్ దుకాణం దగ్ధం

## యజమానికి గాయాలు, రూ.10 లక్షల ఆస్తి నష్టం

**ములుగు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** విద్యుదాఘాతంతో స్టీల్ దుకాణం దగ్ధమైన సంఘటన ములుగు మండలం వంటిమామిడి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. వంటిమామిడి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి రాజీవ్ రహదారి పక్కన ఓ షట్టర్‌లో స్టీల్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం 11గంటల ప్రాంతంలో షాపులో పనిచేస్తుండగా ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై మంటలు చెలరేగాయి. ఇది గమనించిన చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకుని నీళ్ల పోసి మంటలు ఆర్పే ప్రయత్నం చేయగా మంటలు అదుపులోకి రాలేదు. ఫైరింజన్‌కు సమాచారం అందించగా ఆలస్యంగా అక్కడికి చేరుకోవడంతో అప్పటికే సగం దుకాణం దగ్ధమైంది. దుకాణ యజమాని శ్రీనివాస్‌కు సైతం గాయాలయ్యాయి. ఇదిలా ఉండగా హైదరాబాద్‌లో స్టీల్ సామాగ్రి తేవడానికి గానూ శనివారం రూ.లక్ష నగదును దుకాణంలో పెట్టగా వాటితో పాటు సామాగ్రి దగ్ధమైందని యజమాని శ్రీనివాస్ తెలిపారు. ఈ సంఘటనలో సుమారు రూ.10 లక్షల వరకు నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాయాలకు గురైన శ్రీనివాస్‌ను స్థానికులు ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ములుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇబిసి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## కాంగ్రెస్ పార్టీకి ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబర్ 15, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అగ్రవర్ణ పేదల అభ్యున్నతికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఇబిసి జాతీయ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన ఆదివారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో అగ్రకులాలు 80 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ దారిద్ర్యంలో జీవనం కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకులాలుగా పిలవబడే రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులు, క్షత్రియులు, కమ్మ, వెలమ, ముస్లిం తదితర కులాల వారు కనీస వసతులైన కూడు, గూడు, తినడానికి తిండి లేకుండా అలమటిస్తున్నారని పేర్కొన్నారు. అనేక మంది ఉన్నత చదువులు చదువుకోవడానికి ఆర్థిక స్థోమత లేక విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలులేక జీవితం క్లిష్టతరంగా మారిందన్నారు. సమాజంలో మిగతా బలహీన వర్గాలకు అమలు చేస్తున్న పథకాలన్నీ అగ్రవర్ణ పేదలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఇబిసి వర్గాల సంక్షేమం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.5 వేల కోట్లు కేటాయించి, ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా జరిగే అన్ని నియామకాల్లో ఎస్సీ, ఎస్టీలకు మాదిరిగా వయో పరిమితి నిబంధనను వర్తింపజేయాలనీ, ఇబిసిలకు స్వయం ఉపాధి, పావలావడ్డీ రుణ సౌకర్యం, గృహ వసతి కల్పించాలని ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి శ్రీధర్ బాబుకు అందజేసిన వినతిపత్రంలో కోరారు.



సమావేశంలో పాల్గొన్న కురుమ సంఘం సభ్యులు

# కురుమ సంఘం నూతన అధ్యక్షుడుగా బాలమల్లు

**దుబ్బాక,(అక్బర్‌పేట భూంపల్లి) అక్టోబర్ 15, ప్రభాతవార్త:** అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని మండల కమిటీ అధ్యక్షులు ఆదివారం ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాల్ లో మండల పరిధిలోని అన్ని గ్రామాల కురుమ సంఘం సభ్యులు సమావేశం కావడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా అక్బర్‌పేట భూంపల్లి మండల కురుమ సంఘం అధ్యక్షునిగా కోనపురం బాలమల్లు ని కార్యవర్గా సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. మా ఎన్నికకు సహకరించిన సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కోరే ఎల్లయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజమల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్తి వెంకటేశం, జిల్లా సెక్రటరీ చౌదర్‌పల్లి మహంకాళి, యూత్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు జంగం కొమరయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అలాగే అన్ని గ్రామాల కమిటీలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రత్నాలయంను సందర్శించిన గవర్నర్ తమిళిసై

## నవ దుర్గా యాగం కుంకుమార్చన, పూర్ణాహుతి పూజలో పాల్గొన్న గవర్నర్

## మూడు రోజుల పాటు జరిగిన యాగం ముగింపు

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) అక్టోబరు 15, ప్రభాతవార్త:** రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్య రాజన్ దర్శించుకున్నారు. నవదుర్గా యాగం పూజా కుంకు మార్చన, పూర్ణాహుతి కార్యక్రమంలో ఆమె పాల్గొని పూజలు చేశారు. మూడురోజుల పాటు నవదుర్గా యాగం యజ్ఞహోమం పూజలు ఘనంగా జరిగాయి. ఈ యాగం ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆదివారం రాత్రి మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంను గవర్నర్ సందర్శించారు. రత్నాలయంలో మూడు రోజుల నుంచి జరుగుతున్న నవ దుర్గా యాగం కార్యక్రమంలో పాల్గొనటానికి విచ్చేయటంతో ఎనిమిది మంది మహిళలు (మాతృ సభ సభ్యులు) గవర్నర్‌కు స్వాగతం పలికారు. 12మంది మహిళలు నీరాజనం పలకగా, కేరళ 5మంది వాద్యం స్వాగతం పలికారు. రత్నాలయం ట్రస్ట్ నుంచి రమావెంకటేశం, చైర్మన్ వెంకటేశంలు గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌ను శాలువాతో సత్కరించి కుంకుమబొట్టు పెట్టి స్వాగతించారు. రత్నాలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని గవర్నర్ తమిళిసై దర్శించుకుని పూజలు చేసి హారతి తీసుకున్నారు. ఆ తరువాత యాగం సందర్భంగ ఏర్పాటు చేసిన యాగశాలను గవర్నర్ సందర్శించారు. యాగశాల పీఠం వద్దకు చేరుకుని కుంకుమార్చన ఎనిమిది మంది మహిళలు మాతృసభ సభ్యులతో గవర్నర్ పాల్గొన్నారు. ఆ తరువాత పూర్ణాహుతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ నవ దుర్గా యాగం పూజా కార్యక్రమాన్ని సందర్శించిన గవర్నర్ తమిళిసైని శాలువాతో సత్కరించి మెమొంటోను, ప్రసాదంను అందజేశారు. కుంకుమార్చన పూజలో 1,008మంది మహిళలు మాత్రమే ఆ పూజలో పాల్గొనటం జరిగింది. ఆ తరువాత పూర్ణాహుతిలో పాల్గొనటం జరిగింది. మూడు యాగాలను నిర్వహించారు. కాళరాత్రి యాగం, మహా గౌరి యాగం, మహాసిద్ధిత యాగం కార్యక్రమాలు కడప పుష్పగిరి పీఠానికి చెందిన శ్రీవిద్యాశంకరజీ భారతీస్వామీజీ పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించటం జరిగింది. దీనిలో రత్నాలయం ట్రస్టు చైర్మన్ వెంకటేశం, కుటుంబసభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు విచ్చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. రత్నాలయ ప్రాంగణం అంత కూడ మూడు రోజుల నుంచి భక్తులతో కిటకిటలాడింది. 13నుంచి15వ తేదీ వరకు నవ దుర్గా యాగం పూజలు రత్నాలయ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు.



శామీర్‌పేట సమీపంలోని అలియాబాద్ చౌరస్తా వద్ద గల రత్నాలయంలో జరిగిన నవ దుర్గా యాగం కుంకుమార్చన,పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర్యరాజన్,పాల్గొన్న భక్తులు, తదితరులు

# ప్రతి బిజెపి కార్యకర్త గెలుపునకు కృషి చేయాలి

## రాజ్యసభ సభ్యుడు డాక్టర్ బంగారు లక్ష్మణ్

## కెసిఆర్ పాలనలో అభివృద్ధి లేదు : మురళీధర్‌రావు

**హైదరాబాద్ (కెపిహెచ్‌బికాలనీ), అక్టోబర్ 15, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా టి బిజెపి నాయకుల కృషి చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బిఆర్‌ఎస్ అవినీతి పాలనను మరింత బలంగా తెలంగాణ ప్రజలకు తెలియజేస్తూ ప్రచారంలోనూ ముందంజలో ఉన్నారని రాస్యసభసభ్యులు డాక్టర్ బంగారు లక్ష్మణ్ అన్నారు. ఆదివారం కూకట్‌పల్లి అసెంబ్లీ పరిధిలోని ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్స్‌లో అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియో జకవర్గ స్థాయి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు డాక్టర్ బంగారు లక్ష్మణ్, మధ్యప్రదేశ్ రాష్ట్ర వ్యవహారాల ఇనార్జీ మురళీధర్‌రావు, గోవా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు సదా నంద సెట్, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి సుధాకర్, గౌరవ అతిథులుగా మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షులు హరీష్‌రెడ్డి, కూకట్‌పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, మూసాపేట్ బిజెపి కార్పొరేటర్ మహేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ ఎస్ పాలనపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగుల ఉసురు తీస్తూ వారి జీవితాలతో ఆటలాడు తున్నారని మండిపడ్డారు. కనీసం గ్రూప్ 1, 2 పరీక్షలు సరిగ్గా నిర్వహిం చలేని అసమర్థ పాలన కెసిఆర్ ప్రభుత్వమేననీ అన్నారు. కనీసం ప్రభు త్వ ఉద్యోగులకు ఒకటో తారీఖు జీతాలు చెల్లించే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి, తిరిగి అప్పులు తీర్చేందుకు ప్రభుత్వ భూములు, ఆస్తులను అమ్మి పాలనను కొనసాగిస్తున్న దౌర్భాగ్య స్థితితో కెసిఆర్ ప్రభుత్వం ఉందని అన్నారు. ఇవికాక తేలికపాటి వర్షాలకే హైదరాబాద్, వరంగల్ వంటి ముఖ్యమైన నగరాలు జలదిగ్బంధం అవుతు న్నాయని తెలిపారు. తొమ్మిదేండ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఏ రంగం లోనూ అభివృద్ధి సాధించలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఫ్లైఓవర్లు ఇతర నిర్మాణాలను చేయించి తామే అందిస్తున్నామంటూ గొప్పలు చెప్పుకోవడం బిఆర్‌ఎస్ నాయకులకే చెల్లిందని తెలిపారు. దళితబంధు, బీసీబంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేవలం సొంత పార్టీ కార్యకర్తలకే అందిస్తూ అర్హులైను పక్కనపెట్టి వారి కన్నీళ్ళకు కారణమైన కెసిఆర్ ప్రభుత్వాన్ని రాన్ను ఎని కల్లో తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అదేవిధంగా బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షులు ఓటర్ రీవెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రతి బిజెపి కార్యకర్త తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి బిజెపి గెలుపుకు నాంది పలకాలని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి అసెంబ్లీ స్థాయి బిజెపి నాయకులు, మహిళా మోర్చాతో పాటు వివిధ మోర్చాల విభాగాలు, శక్తి కేంద్రం ఇంచార్జీలు, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షుల సమ్మేళనంలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

# సాహితీమూర్తుల ప్రభావం సమాజంపై ఎక్కువ: మంత్రి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 15 ప్రభాతవార్త :** ప్రజలను చైతన్య వంతులను చేయడంలో సాహిత్యవేత్తలు, సాహితీమూర్తుల పాత్ర చాలా ముఖ్యమైనదని తెలం గాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. సమాజాన్ని సన్మార్గంలో నడపడం, దిక్సూచిగా వారి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, అలాంటి సాహితీ మూర్తులు ఎక్క డున్నా గుర్తించడం, సముచితంగా గౌరవించడం మంచి సంప్రదాయమని, అందులో డా. కె.ఐ. వరప్రసాదరెడ్డి దిట్టని, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ సాహిత్యసేవలు చేయడంలో ఆయనకు ఆయనే సాటని మంత్రి కొనియాడారు. శాంతావసంతా ట్రస్టు సమర్పణలో శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మవిభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆదివారం ఉదయం తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రధానకార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విశిష్ట అతిథులు ఎల్.వి. సుబ్రహ్మణ్యం. జి.బి. శంకరరావులు, పురస్కారాల ప్రదాత డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి తదిత రులతో కలిసి ప్రముఖ సాహితీమూర్తులు డా. వేటూరి ఆనందమూర్తిని డా. వరప్రసాద్‌రెడ్డి ఉత్తమసాహితీవేత్త (2023) పురస్కారం, డా. తాడే పల్లి పతంజలి,డా. సి.మృణాళినిలను 2022, 2023 సంవత్సరాలకుగాను కోడూరు వెంకటరమణారెడ్డి సాహితీ సేవారత్న పురస్కారాలు, పురస్కారాల తోపాటు ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు, జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సత్కరిం చారు. వరప్రసాదరెడ్డి పురస్కార స్వీకర్తల గురించి వివరించగా, చెన్నయ్య అధ్యక్షోపన్యాసంలో సాహితీమూర్తులను గౌరవించడంలో వరప్రసా దరెడ్డి కి మరెవ్వరూ సాటిలేరని, తనతల్లి పేరున స్థాపించిన శాంతా బయో టెక్నిక్స్ ద్వారా 14రకాల టీకామందులు కోట్లాదిమందిని ప్రాణాం తకమైన వ్యాధులనుండి రక్షిస్తునేఉన్నాయని, అలాగే ప్రత్యేక ట్రస్టు ఏర్పా టుచేసి అనేక ఉత్తమ గ్రంథాలను ప్రచురించారని, సాంస్కృతిక సేవలూ ఒనరిస్తున్నారని గుర్తుచేశారు. సభకుముందు పద్యగాన గాంధర్వ చంద్ర తేజచే తెలుగుపద్యసౌరభం సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను అలరించింది.



సాహితీ పురస్కార స్వీకర్తలతో మంత్రి నిరంజన్‌రెడ్డి, చెన్నయ్య, వరప్రసాదరెడ్డి, సుబ్రహ్మణ్యం తదితర అతిథులు

# కెసిఆర్ సకల జనుల ద్రోహి

## గతంలో ఇచ్చిన హామీలు మరిచి మభ్యపెట్టేందుకు కొత్తవి

## కెసిఆర్ మ్యానిఫెస్టోపై మండిపడిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, అక్టోబరు 15 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు ఎన్నికల ప్రణాళిక భయటపెట్టారని, 2014 నుంచి ఇప్పట వరకు జరిగిన అనేక ఎన్నికలలో ఇచ్చిన ఏ హామిని అమలు చేయలేదని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఆదివారం పార్టీన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశాలో మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యాడంటూ మండిపడ్డారు. దళితుడిని సిఎం చేస్తానని, దళితులకు మూడు ఎకరాల స్థలం, నిరుద్యోగ భృతి, నిజాం షుగర్స్ ఓపెనింగ్, మహిళా సంఘాలకు పావలావడ్డీ, రైతు రుణమాఫీ, ఉచిత ఎరువులు, ఇలా వందల హామీలు ఇచ్చి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన నయవంచకుడు కెసిఆర్ అన్నారు. ఆయన చెప్పిన మాటలకు చేసే చేతలకు వల్లించే చిలకపలుకులకు పొంతనలేదన్నారు. ఎన్నికల హామీలు, నీటి మూటలే తప్ప ఎందులోనూ చిత్తశుద్ధి లేదన్నారు. అప్పులు పెంచారు, అవినీతి పెంచారు, అహంకారం పెంచుకున్నారే తప్ప రాష్ట్ర సంపద పెంచలేదన్నారు. బెస్ట్ ఎకనామికల్ పాలసీ అని కెసిఆర్ అంటున్నాడు, అది బెస్ట్ కాదు, వరెస్టు ఎకనామికల్ పాలసీ అన్నారు. పవర్ పాలసీ బెస్ట్ పాలసీ అని అన్నాడు, అది డేంజన్ పాలసీ అన్నారు. రూ.45వేల కోట్ల అప్పులతో డిస్కంలు విద్యుత్ వ్యవస్థ కుప్పకూలిపోయే పరిస్థితిలో ఉందన్నారు. బెస్ట్ డ్రింకింగ్ వాటర్ కాదు, బెస్ట్‌లిక్కర్ డ్రింకింగ్ వాటర్ పాలసీ అన్నారు. ఇక బెస్ట్ ఇరిగేషన్ కాదు, అది బెస్ట్ కమిషన్ ఇరిగేషన్‌పాలసీ అన్నారు. అత్యుత్తమ దళిత పాలసీ కాదు, బెస్ట్ కరప్షన్ ప్యామిలీ పాలసీ అన్నారు. ఇచ్చిన హామీలు అమలు కాకుండా కొత్తవి ఇస్తున్నారన్నారు. 2014,2018 అసెంబ్లీ ఎన్నికలు 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఏ హామీలు ఇచ్చారో కెసిఆర్ బయట పెట్టి మాట్లాడాన్నారు. 24జిల్లా కేంద్రాలలో నిమ్స్ స్థాయిలో 24 హాస్పిటల్స్ కడతామని హామి ఇచ్చి ఏ ఒక్కటి కట్టలేదన్నారు. అనేక కార్పోరేషన్‌లు పెట్టి నాబార్డు, బ్యాంకుల్లో విచ్చల విడిగా పెట్టి అప్పులుచేశారన్నారు. ఇవన్ని ప్రజలకు చెప్పకుండా, తెలంగాణాను ఉద్ధరిస్తామని మళ్లీ మేనిఫెస్టో చెబుతున్నాడన్నారు. తెలంగాణ ప్రజలను ఒక్కటే కోరుతున్నా, కెసిఆర్ చెప్పేవి, కళ్లబొల్లి మాటలు, మీరు చెప్పేవి అన్ని అబద్దాలు అన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలది మోసం చేసే చరిత్ర వీటిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. 90 లక్షల మందికి మేలు చేస్తామంటే ప్రజలు నమ్మరన్నారు. పెట్రోల్ మీద కేంద్రం తమకు వచ్చే ఆదాయం తగ్గించుకోని ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. మహిళా సంఘాలకు పావలా వడ్డీ, తొమ్మిది సంవత్సరాలుగా ఇవ్వడం లేదన్నారు.

# నేటి నుంచి ఎడ్‌సెట్ ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్

## 19 వరకు దరఖాస్తు చేసుకోవాలి

## 21, 22 న వెబ్ ఆప్షన్లు, 29న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీఈడీ కోర్సుల్లో చేరడానికి నిర్వహించే ఎడ్‌సెట్-2023 సెకండ్‌మరియు ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్ నేటి(సోమవారం) నుంచి ప్రారంభం కానుంది. ఇందుకు సంబంధించి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నేటి నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ, సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహిస్తారు. ఈ నెల 20న అర్హులైన అభ్యర్థుల లిస్టునుప్రకటించి, తప్పుల సవరణకు అవకాశం కల్పించారు. వెబ్ ఆప్షన్లకు అక్టోబర్ 21,22 తేదీల్లో అవకాశం కల్పించారు. అక్టోబర్23న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ ఆప్షన్స్‌కు అవకాశం కల్పించారు.అక్టోబర్ 29న సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 30నుంచి నవంబర్ 4వరకు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో కాలేజీల్లో చేరాలని అధికారులు తెలిపారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సర కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం హైదరాబాద్‌లో ఆదివారం జరగగా ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్ రావు ఏడాది పాటు నిర్వహించిన కార్యక్రమాలకు సంబంధించిన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, సంఘం పత్రిక ప్రధాన సంపాదకులు ఇన్నారెడ్డి, రాష్ట్ర నాయకులు మనోహర్ చిత్తలూరి ప్రసాద్, గీత, త్రివేణి, విజయ, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ రఘోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే ఏకైక ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ టీఎస్ అన్నారు. ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయించిన ఘనత సంఘానిదేనని గుర్తు చేశారు. ఉద్యోగులకు పూర్తి నగదు రహిత చికిత్స అందే విధంగా హెల్త్ స్కీమ్ రూపొందిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయడం సాధించిన గొప్ప విజయమన్నారు. తెలంగాణ 2వ పీఆర్‌సీ కూడా మంచి పిట్మెంట్ సాధించి ఉపాధ్యాయులకు కానుకగా అందిస్తామని రఘోత్తమ్‌రెడ్డి తెలిపారు. నిలిచిపోయిన పదోన్నతుల ప్రక్రియ కూడా కొనసాగేలా సంఘం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న 33 జిల్లాల నాయకులు ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమాలాకర్‌రావు ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికపై చర్చించి అనంతరం ఆమోదం తెలిపారు. సమావేశంలో తీసుకున్ననిర్ణయాలను సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని, గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా వేతనాలు అందించాలని అలాగే హెల్త్ కార్డులు అందజేయాలని పలు తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు.

# మేనిఫెస్టోలను నమ్మి మోసపోవద్దు

## ఎన్నికల్లో కేసీఆర్‌ను ఓడించాలి: ప్రవీణ్ కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు మేనిఫెస్టోలు నమ్మి మోసపోవద్దని బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చేందుకు సిద్ధమవుతున్న కేసీఆర్‌ను ఓడించాలని ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో ప్రవీణ్‌కుమార్‌పాల్గొన్నారు. కేసీఆర్ ఇచ్చే అబద్ధపు హామీల మేనిఫెస్టోలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దన్నారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయలేదని గుర్తు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రతి పేద కుటుంబానికి అన్యాయంజరిగిందని ప్రవీణ్ కుమార్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను ఓడించి బీఎస్‌పీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీఆర్‌ఎస్ మేనిఫెస్టోలో విద్యార్థి, నిరుద్యోగుల ఊసేది?

## ప్రశ్నించిన ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఎన్నికల కోసం అధికార బీఆర్‌ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోలో విద్యార్థులు, నిరుద్యోగులకు ప్రాధాన్యత ఇవ్వలేదని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) విమర్శించింది. రెండు దఫాలుగా కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరోసారి మోసం చేసేందుకు సీఎం కేసీఆర్ సిద్ధమవుతున్నారని సంఘం రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. గత 9 ఏళ్లుగా అధికారంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగులకు చేసేందేమీ లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 2014, 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే మరోసారి కాపీ కొట్టి రెట్టింపు చేస్తామని మరోసారి మోసం చేస్తోందని విమర్శించారు. గత రెండు దఫాలుగా ఇచ్చిన హామీలనే అమలు చేయని కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగ యువత, మేధావులు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. మేనిఫెస్టోలో విద్యార్థులు, నిరుద్యోగులకు ఎక్కడా ప్రాధాన్యత ఇవ్వలేదని మండిపడ్డారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ. ఆర్ కృష్ణయ్య

# బిసి బిల్లు కోసం నవంబర్‌లో బహిరంగ సభ: ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ మొదటి వారంలో సికింద్రాబాద్ పేరెడ్‌గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీ ఆర్.కృష్ణయ్య వెల్లడించారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలను మోసం చేస్తున్నాయని పార్లమెంట్‌లో బిల్లు పెడితేనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. కాచిగూడ మున్నూరు కాపు భవన్‌లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘాల రాష్ట్ర స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ బిల్లు సాధించడమే ఏకైక లక్ష్యం అన్నారు. భారీ బహిరంగ సభకు సీఎంలు స్టాలిన్, నితిష్‌కుమార్, వైఎస్ జగన్, సిద్దిరామయ్యలను ఆహ్వానించినట్లు చెప్పారు. బీసీ బిల్లు పెట్టకపోతే మోది ప్రభుత్వంపై బీసీల తిరుగుబాటు తప్పదన్నారు. మహిళా బిల్లులో సబ్‌కోటా విదించాలని, అన్ని రాజకీయ పార్టీలు ఈ రెండు బిల్లులకు పూర్తి మద్దతు తెలుపాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీసీలకు 50 శాతం టికెట్లు ఇవ్వాలని బీఆర్‌ఎస్ పార్టీ కూడ పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు. సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు డా. వినయ్‌కుమార్ మాట్లాడుతూ బీజేపీ అగ్రకులాల పార్టీగా మారిందని,బండిసంజయ్‌ని తొలగించి కిషన్‌రెడ్డిని అధ్యక్షపదవిలో కూర్చోబెట్టారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి బీసీల వ్యతిరేకి అని పొన్నాల లక్ష్మయ్యను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సమావేశంలో పాల్గొన్న పలువురు బీసీ నేతలు ఆర్‌కృష్ణయ్య సారధ్యంలో పార్టీ పెట్టి 119 నియోజక వర్గాల్లో పోటీచేయాలని కోరారు. వారికి ఆర్‌కృష్ణయ్య నచ్చజెప్పారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం,నీల వెంకటేష్, లాల్‌కృష్ణ, కోల జనార్ధన్, సుధాకర్, నందగోపాల్, అనంతయ్య, వేముల రామకృష్ణ, రాజ్‌కుమార్ తధితరులు పాల్గొన్నారు.



ఆదివారం న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

## కాంగ్రెస్‌ని ఫాలో అవుతున్న కెసిఆర్

### బీ ఫామ్ కూడా 51 మందికే ఇచ్చారు
### మేము 55 మంది టిక్కెట్లు ఖరారు చేశాం
### మేము మహాలక్ష్మీ అంటే సౌభాగ్యలక్ష్మీ అన్నారు
### బిఆర్ఎస్ మేనిఫెస్టోపై రేవంత్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్15:** బిఆర్ఎస్ మేనిఫెస్టోపై తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కౌంటర్ ఇచ్చారు. తాము 55 మంది టిక్కెట్లు ఖరారు చేశామని, కెసిఆర్ కంటే నాలుగు అభ్యర్థులను ఎక్కువే ఇచ్చామన్నారు. కాంగ్రెస్ తొలి జాబితా విడుదలైందని, అభ్యర్థులకు అభినం దనలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఆదివారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. కెసిఆర్ తన అభ్యర్థులకు బిఫామ్ ఇచ్చారని, కానీ మేము 55 మంది టిక్కెట్లు ఖరారు చేశామన్నారు. గతంలో కెసిఆర్‌ని అందరూ అనుకరణ చేస్తున్నారని అనే వాళ్లు...కానీ ఈ మధ్య కెసిఆర్ కాంగ్రెస్‌ను ఫాలో అవుతున్నారన్నారు. సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలు ఇచ్చాకా... కెసిఆర్ కనపడకుండా పోయారని, చలి జ్వరం వచ్చింది రెస్ట్ అని కెటిఆర్ చెప్పాడని ఎద్దేవా చేశారు. కెసిఆర్‌కి శాశ్వత విశ్రాంతి అవసరమని వ్యాఖ్యానించారు.' మా మేనిఫెస్టోతో ఆగం ఐతరు అన్నాడు. మేము మహాలక్ష్మి అంటే సౌభాగ్యలక్ష్మీ అని కెసిఆర్ అన్నాడు. మేము సిలిండర్ 5 వందలు అంటే, కెసిఆర్ 400 అన్నాడు. సారా వేలం పాటల పోటీ జరిగినట్లు మమ్మల్నీ కాపీ కొట్టాడు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ బుర్ర కూడా కరప్ట్ అయ్యింది. కెసిఆర్ ఆలోచన సామర్థ్యం కోల్పోయారు. కెసిఆర్ స్వయం ప్రకాశి కాదు. కెసిఆర్ పరన్న జీవి, కెసిఆర్ నకలు కొట్టి మేనిఫెస్టో ఇచ్చాడు. మేము 4వేలు పెన్షన్ ఇస్తాం అంటే, ఎలా సాధ్యం అన్నాడు. మరి మీరు ఎలా ఇస్తారు. కెసిఆర్ లెక్క మేము ఉత్తుతి హామీ ఇవ్వలేం. హామీ ఇస్తే అమలు చేస్తాం' అని స్పష్టం చేశారు. కెసిఆర్... కాంగ్రెస్ మేనిఫెస్టోకి ఇది అమలు చేసే మేనిఫెస్టోనే అని స్పష్టత ఇచ్చారని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో డబ్బులు పట్టుకుంది ఎవరివి, పోయింది ఎవడికి, అర్థం పర్థం లేని ఆరోపణలు చేయడానికి బుర్ర ఉండాలి అని మంత్రి కెటిఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమాలో ఐటమ్ సాంగ్స్‌కి తీసుకువచ్చినట్లు మహారాష్ట్రలో నుంచి నలుగురిని తీసుకువచ్చి చేర్చుకున్నాడు. డబ్బులు ఇచ్చి చేర్చుకుంటుంది మీరు. డబ్బులు పంచుతుంది కాంగ్రెస్ అని బిఆర్ఎస్ ఆరోపణ చేయడం ఏంటీ అని ప్రశ్నించారు. ఈనెల 17న అమర వీరుల స్థూపం దగ్గరికి రా...డబ్బులు... మందు ప్రజలకు పంచను అని ప్రమాణం చేద్దాం రా..12 గంటలకు రండి. ప్రమాణం చేద్దాం' అని సవాల్ చేశారు. 17వ తేదీ అమరవీరుల స్థూపం దగ్గరికి వచ్చి ప్రమాణం చేసి... ఫార్మ్ హౌస్‌కి వెళ్లి రెస్ట్ తీసుకో అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగులకు మొదటి తేదీ రోజు జీతం ఇవ్వు, పెన్షన్‌దారులకు పెన్షన్ ఇవ్వు. నవంబర్ 1వ తేదీన వేసి చూపించు... అప్పుడు నీ మేనిఫెస్టో నమ్ముతారు జనం అని పేర్కొన్నారు. కెసిఆర్ మాటలు చూస్తే ఆత్మస్థైర్యం కోల్పోయిన వ్యక్తి కనిపించాడు, కెసిఆర్ ఎక్స్పైరీ డేట్ వచ్చింది. శేష జీవితం రెస్ట్ తీసుకోండి. ఎన్నికల బరిలోంచి తప్పుకోండి.మీ ఆరోగ్యం...రాష్ట్రఆర్థికపరిస్థితి క్షీణించింది' అని వ్యాఖ్యానించారు.

## అలంపూర్‌లో బిఆర్ఎస్ శ్రేణుల అసంతృప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్15:** బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పార్టీ అభ్యర్థులకు బి ఫామ్‌లు అందజేయడంతోపాటు ఒక్కోఅభ్యర్థికి రూ.40లక్షల చొప్పున చెక్‌లను అందజేశారు. అలంపూర్,కోదాడ, కొత్తగూడెం అభ్యర్థులను మార్చే అవకాశం ఉందని తెలుస్తోంది. వరంగల్ ఈస్ట్‌లోనూ అభ్యర్థిని మారుస్తారని ప్రచారం సాగుతోంది. అలంపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంకు బిఫామ్ ఇవ్వాల్సి ఉండగా, ఆయనను మినహాయించి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తం అభ్యర్థులకు బిఫారాలు అందజేశారు. అక్కడ స్థానికంగా ఉండే బలమైన నేత ఒకరు మరొక అభ్యర్థిని సూచించడంతో అబ్రహాంకు బి ఫారం ఇవ్వలేదని సమాచారం.

## చంద్రబాబు జైలు గదిలో ఎసి ఎసిబి కోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్‌స్కామ్‌లో నేరారోపణపై చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌ఖైదీగా ఉన్నగదికి ఎసి ఏర్పాటు చేయాలని విజయ వాడ ఎసిబి కోర్టు ఆదేశించింది. రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌ఖైదీగా చంద్రబాబు ఉంటున్నారు. తగిన గాలి లేనందున, అధిక ఉష్ణోగ్రత వలన ఆయనకుచ చర్మవ్యాధులు వచ్చాయని చంద్రబాబు కుటుంబసభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యంపై జైలు అధికారులు, వైద్యుల బృందం మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.ఆయన ఆరోగ్యపరిస్థితి బాగుందని స్పష్టం చేసారు.అయితే తగిన గాలి అందనందున శరీరంపై ర్యాష్ ఉంద న్నారు. చంద్రబాబు రెగ్యులర్‌గా వాడుతున్న మందులు కాక,ఆయన వైద్యులతో సంప్రదించిన మీదటనే మరికొన్ని మందులు అందించామని స్పష్టం చేసారు. జైలు అధికారులు వైద్యుల సూచనను ఎసిబి కోర్టుకు వివరిస్తామని,న్యాయమూర్తి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.ఈ క్రమంలో చంద్రబాబు న్యాయవాదులు ఎసిబి కోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసారు. దీనిపై జైలు అధికారులు,వైద్యులతో ఎసిబి కోర్టు న్యాయమూర్తి చర్చించి,ఆయన గదికి ఎసి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో మీకేమన్నా అభ్యంతరమా అని ఆమె సిఐడి న్యాయవాదిని అడిగారు. న్యాయమూర్తి నిర్ణయాన్ని గౌరవిస్తామని ఆయన స్పష్టం చేసారు. చంద్రబాబుకు ఆరోగ్యపరంగా సదుపాయాలు కల్పించినా కోర్టు తెలియపర్చాలని ఆదేశించారు.



రాజమహేంద్రవరంలో నారా భువనేశ్వరి మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్న దృశ్యం

## చేతులకు తాళ్లు కట్టుకుని నారా భువనేశ్వరి నిరసన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , అక్టోబరు 15, ప్రభాతవార్త :** టిడిపిఅధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆదివారం రాత్రి 7గంటల నుండి 7.05 గంటల వరకు టిడిపి రాష్ట్ర వ్యాప్తంగా 'న్యాయానికి సంకెళ్లు' కార్యక్రమా నికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా రాజ మహేంద్రవరంలోని విద్యానగర్‌లోని క్యాంప్ కార్యాలయం వద్ద నారా భువనేశ్వరి మహిళలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. భువనేశ్వరి తన చేతులకు తాళ్లు కట్టుకుని నిరసన తెలిపారు. బాబుతో నేను, న్యాయానికి సంకెళ్లు అంటూ మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధర్మం నశించాలి, అన్యాయం నశించాలి అని నినాదాలు చేశారు.

# దసరా ఉత్సవాలు ఆరంభం

## కనకదుర్గమ్మ సేవలో ఎపి గవర్నర్ దంపతులు



దర్శనానంతరం వెలుపలికి వస్తున్న గవర్నర్ దంపతులు


**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15, ప్రభాత'వార్త' :** ఈ ఏడాది దసరా ఉత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. బాలా త్రిపుర సుందరిగా అభయ ప్రధానం చేస్తున్న దుర్గమ్మను వేలాదిగా భక్తజనం ఆదివారం మొదటిరోజున దర్శించు కున్నారు. పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి లోటు రాకుండా సులభంగా దర్శన మయ్యేలా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ మీడియాకు వెల్లడించారు.

అలాగే అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి భక్తులకు సేవలందించాలని రాష్ట్ర ప్రణాళిక మండలి ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు ఆదేశించారు. కనకదుర్గ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కె ఎస్ రామారావు, పాలక మండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**దుర్గమ్మ సేవలో గవర్నర్ దంపతులు :** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ వేదపండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు, జాయింట్ కలెక్టర్ డా పి సంపత్‌కుమార్, ఆలయ ఇఒ, ఛైర్మన్‌లు గవర్నర్ దంపతులకు స్వాగతం పలికారు.

అనం తరం గవర్నర్‌దంపతులకు దుర్గమ్మదర్శన ఏర్పాట్లు చేసి, వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మ ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటాన్ని అందజేశారు. అదేవిధంగా దుర్గమ్మను సోమవారం రాష్ట్ర మంత్రులు ఆర్‌కె రోజా, పినిపే విశ్వరూప్, ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు, నగరసిపి క్రాంతిరాణాటాటా దర్శించుకున్నారు.

## చంద్రబాబుకు ఆరోగ్యం బాధ్యత ప్రభుత్వానిదే: పవన్



**విజయవాడ,అక్టోబరు15,ప్రభాతవార్త ప్రతినిధి:** విపక్షాలను అపహాస్యం చేసే నీచమైన రాజకీయాన్ని అధికార పార్టీ నాయకులు మానుకోవాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.విపక్షనేత చంద్రబాబు ఆరోగ్య విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దన్నారు.ఈ వైఖరి చాలా అమానుషమన్నారు, ఆయన పట్ల జైలులో ఎంతో అవమాన వీయంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఆయన ఆరోగ్య సమస్య లపై మానవతా దృక్పథంతో వ్యవహరిం చాలన్నారు.జనసేన రాష్ట్ర కార్యా లయం ద్వారా విడుదల చేసిన ప్రకటనల్లో అధికార పార్టీ నాయకులు, గౌరవనీయ మంత్రు ల స్థానంలో ఉన్నవారు, కనీసం ప్రజాప్రతి నిధులు కాని ఉచిత సలహాదారులు చంద్రబాబు ఆర్యోగం పట్ల చులకనగా, దిగజారి మాట్లాడు తున్నారన్నారు.ఇదెంత సైకో తనమో ఆలోచించాలన్నారు.ఆయన ఆరోగ్యం విష యంలో రాజకీయ కక్ష దోరణి సరికాదన్నారు, వైద్యులు నివేదికలను పట్టించుకోక పోవడం సరికాదన్నారు. జైళ్ల శాఖ అధికారులు వ్యాఖ్యలు ప్రభుత్వ వైఖరిని సూచిస్తున్నా యన్నారు, చంద్రబాబు ఆరోగ్యం విషయంలో ప్రభుత్వమే బాధ్యత వహిం చాలన్నారు. చంద్రబాబు విషయంలో ధర్మం గెలుస్తోందన్నారు,ఆయనపై మళ్లి,మళ్లి కేసులు పెట్టాలని చూస్తున్నారన్నారు. చంద్రబాబు ఆరోగ్య విషయంలో పూర్తిభద్రత బాధ్యతను ప్రభుత్వం వహించాల న్నారు.త్వరలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్య మిస్తామన్నారు.జగన్ అరాచకాలకు కాలం చెల్లిందన్నారు.

## 2024 జనవరినెల సేవాటిక్కెట్లు 18న విడుదల

### 23న అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్‌లైన్‌లో

**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనాలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం రానున్న నూతన ఏడాది జనవరి 2024నెలకు సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, ఆర్జితసేవలకు సంబంధించిన టిక్కెట్లను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. జనవరికి సంబంధించి ఆర్జితసేవలు సుప్రభాతం, తోమాల, అర్చన,అష్టదళపాదపద్మారాధన టిక్కెట్లు ఆన్‌లైన్‌లో లక్కీడిప్ కోసం 18వతేదీ బుధవారం ఉదయం 10గంటల నుండి 20వతేదీ ఉదయం 10గంటల వరకు నమోదు చేసుకోవాలి. లక్కీడిప్‌లో టిక్కెట్లు పొందిన భక్తులు 22వతేదీ మధ్యాహ్నం 12గంటల లోపు రుసుం చెల్లించి వాటిని ఖరారుచేసుకోవాల్సి ఉంటుంది. కల్యాణోత్స వం, ఆర్జితబ్రహ్మోత్స వం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవల టిక్కెట్లను ఈనెల 21వతేదీ శనివారం ఉదయం 10గంటలకు విడుదల చేస్తారు. వర్చువల్ సేవా టిక్కెట్లను 21వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు, అంగప్రదక్షణ టోకె న్లను 23వతేదీ ఉదయం 10గంటలకు, శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్‌దర్శనం, గదుల కోటాను 23వ తేదీ ఉదయం 11గంటలకు విడుదల చేస్తారు. వృద్ధులు, దివ్యాంగులు దర్శనటోకెన్లను 23న సాయంత్రం 3గంటలకు విడుదల చేస్తారు. ఇక 300 రూపా యలు ప్రత్యేక ప్రవేశదర్శనాల టిక్కెట్లను 24వతేదీ మంగళవారం ఉదయం 10గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుండగా, అదేనెలకు సంబంధించి తిరు మల, తిరుపతిలో వసతికోసం గదులు బుక్‌చేసుకు నేందుకు 25వతేదీ ఉదయం 10గంటలకు కోటా విడుదల చేస్తారు. ఇక 2023 డిసెంబర్ నెలకు సంబంధించి ఈనెల 27వతేదీ ఉదయం 11గంట లకు శ్రీవారి సేవకోటాను, ఉదయం 12గంటలకు నవనీతసేవ కోటాను, మధ్యాహ్నం 3గంటలకు పరకామణి సేవకోటాను టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. భక్తులు "తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి. ఇన్"వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి.

## నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో 14రాష్ట్రాల కళాకారులు: జెఇఒ సదాభార్గవి



**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మో త్స వాల్లో వాహనసేవలముందు ప్రదర్శనలకు 14రాష్ట్రాల నుండి కళాకారులు వచ్చారని టిటిడి జెఇఒ సదాభార్గవి తెలిపారు. కళాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. బ్రహ్మోత్స వాల్లో మరింతగా భక్తులకు ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉంటాయన్నారు. కళాబృందాల ప్రదర్శనల వీడియోను ముందుగానే తెప్పించుకుని పరిశీలించి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఆదివారం సాయంత్రం కళాబృందాల వివరాలను అన్నమయ్య భవనంలో మీడియాప్రతినిధులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, ఒడిశా,మహారాష్ట్ర, అస్సాం, కేరళ, మధ్యప్రదేశ్, గుజరాత్, హర్యానా, పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్,రాజస్థాన్ వంటి రాష్ట్రాల నుండి కళాబృందాలు వస్తున్నట్లు జెఇఒ తెలిపారు. గరుడసేవరోజు అన్ని రాష్ట్రాల కళా బృందాలు తమ ప్రదర్శనలిస్తారన్నారు. తిరుపతి లోనూ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటా యన్నారు.

## సనాతన హైందవ ధర్మ సిద్ధాంతాలు అనుసరణీయం

### మానవీయ విలువలతో సుసంపన్న జీవితానికి వేదవిజ్ఞానం అవశ్యం: టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి



**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** వేదాలు ఏ ఒకవర్గానికి మాత్రమే పరిమితం కావని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో, మానవీయ విలువలతో సుసంపన్నమైన జీవితాన్ని గడపడానికి అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సనాతన హైందవ ధర్మంలో బోధించిన సిద్ధాంతాలను అనుసరించినపుడే నైతిక విలువలతో కూడిన జీవితం అలవడుతుందని అన్నారు. భారతదేశంలో కొన్ని వేల సంవత్సరాల నుండి వేదవిజ్ఞానం పరిఢవిల్లుతోందని, వేద ప్రామాణికంగా నడుచుకోవాల న్నారు. ఏడుకొండల వేంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాల ఆరంభసూచకంగా ఆదివారం ఉదయం తిరుమలలోని నాదనీ రాజన వేదికపై ఎస్వీ ఉన్నత వేదఅధ్యయన సంస్థ ఆధ్వర్యంలో నిర్వ హించిన శ్రీనివాస వేదవిద్వత్ సదస్సు ప్రారంభోత్సవానికి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజర య్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ వ రా స వ జా తి ధర్మబద్ధమైన జీవితాన్ని గడపడానికి బోధించే పవిత్ర గ్రంధాలు వేదాలు అన్నారు. వేదాలు బోధించే "పంచాదశ సంస్కారాల"ప్రాముఖ్యతను గురించి ఉపన్యసిస్తూ ,వేదం అజ్ఞానంలో ఉండే మానవుడ్ని విజ్ఞానం వైపు నడిపించడంతో బాటు సంస్కారం అందించి సర్వోన్నతుడైన మహోన్నత వ్యక్తిగా తీర్చిదిద్దుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వేదపండితుడు బ్రహ్మశ్రీ చిర్రావూరి శ్రీరామశర్మ, ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖకుమార్, ఆరోగ్యఅది .కారిణి డాక్టర్ శ్రీదేవి, ఎస్వీఉన్నత వేదఅధ్యయన సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ విభీషణశర్మ ,పండితులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపు రద్దీ

**శ్రీకాళహస్తి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి ఆదివారం వారాంతపు రద్దీ చోటు చేసుకుంది.రెండు రోజులుగా ఆలయానికి రద్దీ చోటు చేసుకుంది.శనివారం వచ్చిన భక్తులు విద్యుత్ సమస్యతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. ఆదివారం వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆదివారం ఉదయం నుంచి ఎటు చూసినా భక్తుల సందడి చోటు చేసుకుంది. ఆలయంలో వెలసిన ముక్కంటీశుని దర్శించుకొని శాంతి సౌఖ్యాలు ప్రసాదించాలని కోరుకుంటున్న భక్తులు, సమీపంలోని అభయ వెంకటేశ్వరుని సంపద కోసం వేడుకుంటున్నారు.మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. రద్దీ రోజుల్లో కనీసం 3వేలకు మించి భక్తులు హాజరౌతున్నారు.

**ఎటు చూసినా భక్త జనమే..** ఎటు చూసినా భక్త జనమే అన్నట్లుమారింది. సన్నిధివీధి అంతా జన మయంగా మారింది. ఓ వైపు కాలినడకన వచ్చే భక్తులు మరో వైపు వాహనాల రద్దీతో కిట కిట లాడింది. అయితే భక్తుల కోసం నిర్మించిన జ్ఞాన ప్రసూంబ సదన్‌లోని 27 గదులను ప్రోటోకాల్‌పేరుతో కొన్ని అధికారుల పేర్లతో కొన్ని పంచుకోవటంతో వచ్చిన సామాన్యభక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఆదివారం అధికారికంగా దేవస్థానం జారి చేసినసమాచారం మేరకు 20 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు తెలిపారు.రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా సుమారు 3వేలు దాటాయి.. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో తమిళ నాడు, కర్నాటకలకు చెందిన భక్తుల సంఖ్య అదికంగా ఉంటుంది.

# నవరాత్రి బ్రహ్మోత్సవాలు



నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో తొలిగా బంగారుతిరుచ్చిపై మలయప్ప

## నేత్రపర్వంగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు

### బంగారు తిరుచ్చిపై మలయప్ప కటాక్షం

**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠంలో అర్చనామూర్తిగా వెలసిన శ్రీవేంకటేశ్వరుని నవరాత్రి బ్రహ్మోత్స వాలు అంగరంగవైభవంగా ఆదివారం ఉదయం మొదలయ్యాయి. బ్రహ్మోత్స వాలకు శుభసూచకంగా శనివారంరాత్రి అంకురార్పణ కార్యక్రమం జరిగింది. ఆదివారం ఉదయం ఆలయంలో నిత్యకైంకర్యాలు ముగించుకున్న శ్రీదేవిభూదేవిమలయప్పస్వామివారు ఆలయం నుండి వెలుపలకు బంగారు తిరుచ్చిపై వేంచేపు చేశారు. అక్కడ ఆలయ అర్చకుల కర్పూర నీరాజనాలు అందుకున్న ఉత్స వమూర్తులు ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మో త్సవ శోభ ఉట్టిపడేలా విద్యుత్‌దీపాలంకరణలు,పుష్పాలంకరణలు టిటిడి చేపట్టింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యుడు సుబ్బరాజు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాల దీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## పెద్దశేషునిపై పురుషోత్తముడు కటాక్షం



**తిరుమల,అక్టోబరు 15 ప్రభాతవార్తప్రతి నిధి:** సత్యయుగంలో వైకుంఠంలో శ్రీమహావిష్ణువు ద్వాపరయుగంలో శ్రీకృష్ణునిగా... కలియు గంలో అనేక అవతారాలలో పండరిపురంలో శ్రీపాండురంగ స్వామిగా పూజలందుకుంటు న్నాడు. కలియుగ వైకుంఠం తిరుమలలో మొదలైన శ్రీవేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్స వాల్లో మొదటిరోజు ఆదివారం రాత్రి మలయప్పస్వామివారు ఉభయదేవేరులతో కలసి ఏడుతలల పెద్దశేషునిపై భక్తులకు దర్శనమిచ్చాడు. రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద పెద్ద శేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని, అక్కడనుండి ఊరేగుతూ భక్తులను కటాక్షించాడు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాలు, డ్రమ్స్ వాయిద్యాలు,ఇతర కళాప్రదర్శనల నడుమ స్వామివారివాహనసేవ అత్యంత రమణీయంగా సాగింది. ఈ వాహనసేవలోపెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, సివిఎస్ఒ నరసింహకిశోర్, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## తిరుపతిలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం

**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధ్యాత్మిక... ధార్మికక్షేత్రం తిరుపతి నగరంలో మరింత పవిత్రత,భక్తిభావం ఉట్టిపడేలా తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిరోజూ నిర్వహించ తలపెట్టిన శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష యజ్ఞం ప్రజలందరికీ దోహదపడుతుందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం తిరుపతి అలిపిరివద్దఉన్న సప్త గోప్రదక్షిణ మందిరం ప్రాంతంలో ఈ విశేష యజ్ఞం నిర్వహించేందుకు స్థలాన్ని ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ భక్తులు తమ శుభకార్యాలు, విశేషమైన రోజుల్లో స్వామివారి అనుగ్రహం కోసం సంకల్పం చెప్పుకుని యజ్ఞం నిర్వహించుకునేలా టిటిడి ధర్మకర్తలమండలి ఇటీవల నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా టిటిడి చెన్నై స్థానిక సలహామండలి ఛైర్మన్ శేఖర్‌రెడ్డితో కలసి టిటిడి ఇంజనీరింగ్ అధికారులు ఆదివారం ఉదయం స్థలాన్ని పరిశీలించారు. ఇక్కడ నిరంతరాయంగా,నిర్విరామంగా ఈ విశేష యజ్ఞం నిర్వహించనూన్నారు.

## భువనేశ్వరిని కలిసి సంఘీభావం తెలిపిన మాజీ మంత్రి కొండ్రు, మాజీ ఎమ్మెల్యే బండారు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,అక్టోబరు 15, ప్రభాతవార్త :** రాజమండ్రిలో లోకేష్ క్యాంపు ఆఫీస్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని మాజీ మంత్రి కొండ్రు మురళీ మోహన్, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావులు కలిసి తమ సంఘీభావం తెలిపారు.

చంద్రబాబు నాయుడుని అక్రమంగా జైలుకు పంపడం దారుణమని, ఆయన ఆరోగ్యం గురించి అడిగి తెల్సు కున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో జరుగుతున్న బాబుతో నేను కార్య క్రమం ద్వారా ఇంటింటికి తిరిగి చంద్రబాబు గురించి ప్రతీ ఒక్కరికీ వివరిస్తున్నామని భువనేశ్వరికి సత్యానందరావు తెలిపారు.

## టిటిడి వెబ్‌సైట్ పేరు మార్పు

### టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ అందుబాటులో




**తిరుమల, అక్టోబరు 15ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిచెందిన హిందూ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్ ఇప్పటివరకు నిర్వహిస్తున్న అధికారిక వెబ్‌సైట్ పేరు మరోసారి మార్పుచేసింది. భక్తులు ఆన్‌లైన్ బుకింగ్‌కు ఈ వెబ్‌సైట్‌పై ఆధారపడేవారు. ఇప్పటివరకు "తిరుపతి బాలాజి,ఎపి.జిఇవి.ఇన్"గా భక్తులకు అన్ని రకాల సేవలకు అందుబాటులో ఉన్న ఈ వెబ్‌సైట్‌కూడా కొందరు సైబర్‌నేరగాళ్లు మార్ఫింగ్‌చేసి నకిలీవి సృష్టించడంతో ముందుగానే టిటిడి ఐటి విభాగం అప్రమత్తమైంది. సైబర్‌నేరగాళ్లు నకిలీ వెబ్‌సైట్, నకిలీ యాప్ రూపొందించకుండా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ,ఐటి విభాగం జిఎం సందీప్‌రెడ్డి చర్చించి టిటిడి అధికారిక వెబ్‌సైట్ మార్పుచేయాలని నిర్ణయించారు. ఇకనుండి దేశవిదేశాల్లో ఉన్న భక్తులకు "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"అని మార్చింది. తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని తిరు మల ఆలయానికి సంబంధించిన దర్శనాలు, వసతి సౌకర్యం, డొనేషన్లు, ఇతరత్రా అవసరమైన సమాచారంతోబాటు టిటిడి అనుబంధంగా ఉన్న ఆలయాల సేవలు, విశేషాలు ఈ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది. భక్తులు దీన్ని గమనించి ఇకపై తమకు అవసరమైన టిటిడి సేవలను దర్శన టిక్కెట్లు బుకింగ్, గదులు, డొనేషన్లు ,విరాళాలు ఇవ్వడం వంటివి ఈ టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌ద్వారానే బుక్‌చేసుకోవాల్సి ఉంటుంది. ఒన్ వెబ్‌సైట్, ఒన్ యాప్ అంశంలో భాగంగా అధికారిక వెబ్‌సైట్ పేరుమార్పుచేసినట్లు టిటిడి వర్గాల సమాచారం.

# 'లియో' సెన్సేషనల్ రికార్డు



తమిళ సినిమా అంతా కూడ భారీ అంచనాలు పెట్టుకుని ఎదురుచూస్తున్న మోస్ట్‌అవైటెడ్ చిత్రం 'లియో'.. ఈచిత్రం కోసం అందరూ వెయిట్ చేస్తున్నారు. తమిళం సహా తెలుగులో కూడ సాలిడ్ బజ్‌ను నెలకొల్పుకున్న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కూడ హవా కనబరుస్తోంది.. ఓవర్సీస్ బుకింగ్స్ సహా ఇతర అంశాల్లో కూడ లియో సూపర్‌ట్రెండింగ్‌లో కంటిన్యూ అవుతుండగా, లేటెస్ట్‌గామోస్ట్ పాపులర్ ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ యాప్ బుక్‌మై షోలో అయితే ఈచిత్రం ఏకంగా 1 మిలియన్ ఇంట్రెస్ట్స్‌తో బిగ్గెస్ట్ రికార్డు కొట్టింది.. తమిల్ నంచి రెండో సినిమాగా ఇది నిలవగా, సౌత్‌ఇండియాలో కూడ చాలా తక్కువ చిత్రాలు అందుకున్న రేర్ ఫీట్‌లో ఇది ఒకటిగా నిలిచింది.. మొత్తానికి లియో విషయంలో ఎలాంటి అంచనాలు ఉన్నాయో ఆడియెనన్స ఎంత ఆసక్తిగా ఉన్నారో అర్థం అవుతోంది.. ఇక ఈచిత్రంలో అర్జున్ సార్జా, సంజయ్ దత్ సహా గౌతమ్ మీనన్, త్రిష తదితరులు నటించారు. అనిరుధ్ సంగీతం అందించారు. అలాగే 7 స్క్రీన్ స్టూడియోస్ నిర్మాణన వహించిన ఈచిత్రం ఈ అక్టోబర్19 గ్రాండ్‌గా పాన్‌ఇండియస్థాయిలో రిలీజ్‌కాబోతోంది.

# రీరిలీజ్ డేట్ ఫిక్స్




టాలీవుడ్‌లో రీసెంట్‌గా కొత్త ట్రెండ్ సృష్టిస్తున్న రీరిలీజ్ ట్రెండ్‌లో పలు తెలుగు సినిమాలు సహా తమిళ డబ్బింగ్ చిత్రాలు కూడ వచ్చి సూపర్ సక్సెస్ అందుకుంటున్నాయి..ఈ క్రమంలోమెగాస్టార్ చిరంజీవి నుంచి ఇపుడు ఓసూపర్ హిట్ చిత్రం రీరిలీజ్‌కు సిద్ధమైంది.. ఆ చిత్రమే తన కెరీర్‌లో ఓ సాలిడ్ ఎంటర్‌టైనర్ అండ్ ఎమోషనల్ డ్రామా అయిన చిత్రం శంకర్‌దాదా ఎంబిబిఎస్.. ఈచిత్రం మెగా స్టార్ కెరీర్‌లో ఉన్న పెదనద హిట్స్‌లో ఒకటి.. పైగా కామెడీ కూడ ఓ రేంజ్‌లో ఉంటుంది. దీంతోఈచిత్రానికి కూడ చాలా మంది ఫ్యాన్స్ ఉనానరు.. ఇక ఫైనల్‌గా ఈచిత్రానికి రీరిలీజ్ డేట్‌గా నవంబర్ 4ని ఫిక్స్‌చేశారు. ఈచిత్రానికి జయర్ సి.పర్జానీ దర్శకత్వం వహించారు. శ్రీకాంత్ మంచి పాత్రలో కన్పించారు. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందించారు.

# అజిత్, లోకేష్ మూవీ అప్‌డేట్

కోలీవుడ్‌మూవీస్‌లోమంచి క్రేజ్ అండ్ డిమాండ్ ఉన్న కొందరు దర్శకుల్లో టాలెంటెడ్ ఫిలిం మేకర్స్‌లోకేష్ కనగరాజ్ ఒకరు. తన గత చిత్రాలు ఖైదీ, విక్రమ్ చిత్రాలతో ఒక సరికొత్త సినిమాటిక్ యూనివర్స్‌కి గేట్లు తెరిచిన లోకేష్ ఇక్కడ నుంచి తెలుగు ఆడియెన్స్‌లో కూడ తన





సినిమాలు కోసం చాలా మంది ఎదురు చూసేలా చేశారు.. తన సినిమాటిక్‌యూనివర్స్‌లో రానున్న రోజుల్లో మరింత మంది బిగ్‌స్టార్ట్‌స యాడ్ కానుండగా, తమిళ్ నుంచి అక్కడ విజయ్‌తో సమానమైన మరో బిగ్గెస్న స్టార్ అజిత్ కుమార్ విషయంలో చేసిన సాలిడ్ అప్‌డేట్ వైరల్‌గా మారింది.. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, తన సినిమాటిక్ యూనివర్స్‌లో ఇపుటి వరకు చేయని స్టార్‌ని ఎవరిని అయినా పెట్టాల్సి వస్తే ఎవరికి పెడతారు. అని అడగ్గా,, తాను అజిత్ సార్‌తో వర్క్ చేయాలని అనుకుంటున్నట్టు తెలిపారు. దీంతో ఇంట్రెస్టింగ్ అంశం అజిత్ ఫ్యాన్స్‌లో ఎగ్జయిటింగ్‌గా మారింది..

# 'హాయ్ నాన్న' యూనిక్ మూవీ : నాని

సండే అంటే ఫ్యామిలీ టైమ్.. నాచురల్‌స్టార్‌నాని తన పాన్ ఇండియా చిత్రం హాయ్ నాన్న నుంచి మనసుకుని హత్తుకునే టీజర్‌ను విడుదల చేశారు.. ఈ సండే మరింత ప్రత్యేకంగా నిలిచింది.. నాని, బేబీ కియారా ఖన్నా మధ్య అందమైన ప్రయాణంతోతండ్రీ కూతుళ్ల కథగా టీజర్ ప్రారంభం అవుతుంది.. తర్వాత నాని మృణాల్ ఠాకూర్ లవ్ జర్నీని ప్రజెంట్ చేసింది.. బేబి కియారా అతని కూతురా? నాని, మృణాల్‌ని ఇంతకుముందు కలిశాడా? మృణాల్ వేరొకరితో తన పెళ్లికి ముందు నానికి ఎందుకు ప్రపోజ్ చేసింది;? ఈ ప్రశ్నలనినంటికకీ సమాధానలు




తెలియాలంటే సినిమా చూడాల్సిందే.. దర్శకుడు శౌర్యున్ తన మొదటి సినిమాతోనే మ్యాజిక్ చేశారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు హాయ్ నాన్న యూనిట్ సమాధానాలు చెప్పింది.. నాని మాట్లాడుతూ, ఈచిత్రం చాలా యూనిక్ సబ్జెక్టు అని అన్నారు. ఒక్కొక్క ప్రమోషన్ కంటెంట్ వచ్చేకొద్దీ కథ, కాన్సెప్ట్ గురించి తెలుస్తూనే ఉంటుంది.. ఇది టీజర్ ఈవెంట్ కాబట్టి అన్నీ టీజ్ చేయటానికే (నవ్వుతూ). నిజానికి నేను ఏదీ పెద్దగా కాలిక్యులేట్ చేసి చేయను.. మనసుకు నచ్చింది చేసేస్తాను... ఈ రోజు వరకూ చేసిన ప్రతిసినిమాకూడా ప్రేక్షకులు గొప్పగా ఆదరించారని అన్నారు. నాకు నచ్చింది ప్రేక్షకులకు నచ్చుతుందనే భరోసా ఇచ్చారు. డిసెంబర్ 7న అది మరో సారి ప్రూవ్ అవుతుందని అన్నారు.


# డెవిల్‌లో పవర్‌ఫుల్ పొలిటీషియన్‌గా




నందమూరి కళ్యాణ్‌రామ్ తాజాగా నటిస్తున్న చిత్రం డెవిల్.. అభిషేక్ నామా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తునానరు.. ఆదివారం ఈ మూవీలో పవర్‌ఫుల్ పొలిటీషియన్ పాత్రలో నటిస్తున్న హీరోయిన్ మాళవికా నాయర్ పాత్రకు సంబంధించిన లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. మణిమేకల పాత్రలో మాళవికా నాయర్ కన్పించ నుంది.. ఆమె లుక్ పోస్టర్‌ను గమనిస్తే .. డిఫరెట్ హెయిర్ స్టైల్‌లో కన్పిస్తునాననరు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 24న విడుదల చేయనున్నారు. డెవిల్ చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహ స్యాన్ని ఆయన చేధించే బ్రిటీషు సీక్రెట్ ఏజెం ట్‌గా నందమూరి కళ్యాణ్‌రామ్ ఆకట్టుకో నున్నారు.. దేవాన్ష్ నామా సమర్ప కుడిగా అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక, నిర్మాతగా రూ పొందిస్తున్నారు.

# విజయ్ చిత్రం టైటిల్‌కు ముహూర్తం

టాలీవుడ్ రౌడీస్టార్ విజయ్ దేవరకొండ హీరోగా నటించిన రీసెంట్ మూవీ 'ఖుషి'తోమళ్లీ తాను ఫైనల్‌గా ట్రాక్‌లోకి వచ్చారు.. ఇక తదుపరి ప్రాజెక్టులపై మరిన్ని అంచనాలు ఏర్పడ్డాయి.. ఇక ఈచిత్రాల్లో తన సెన్సేషనల్ హిట్ దర్శకుడు పరశురామ్ పెట్లతో ఓ చిత్రం చేస్తున్నారు.




ఈసినిమా ఇపుడు శరవేగంగా కంప్లీట్ అవుతోంది.. మరి ఈచిత్రం రిలీజ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈసినిమా విషయంలో ఇపుడు మేకర్స్ టైటిల్‌పై ఆసక్తికర అప్‌డేట్ ఇచ్చారు. సినిమా టైటిల్ రివీల్‌పై నామకరణ అంటూదీన్ని ఈ అక్టోబర్18న సాయంత్రం 6 గంటలకు రివీల్ చేయనున్నట్టు తెలిపారు. దీన్ని ఓ స్పెషల్ టైటిల్ టీజర్‌గా అనౌన్స్ చేస్తున్న ట్టుగా కన్ఫర్మ్ చేశారు. మరి ఈ టైటిల్ టీజర్ ఎలా ఉంటుందో అని ఎదురు చూస్తున్నారు. ఈచిత్రానికి గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారు. మృణాళ్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తోంది..

# ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతుంది

నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి దర్శకత్వంలో షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌లోరూపొందుతున్న చిత్రం భగవంత్ కేసరి... కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఈచిత్రం దసరా కానుకగా ఈనెల

**'భగవంత్ కేసరి' యూనిట్ ప్రెస్‌మీట్‌లో బాలయ్య**




19న విడుదల కానుంది. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, దుర్గమ్మ వారి నవరాత్రులు జరుపుకుంటున్న ఈ తరుణంలో నా 108వ చిత్రంగా భగవంత్ కేసరి ప్రేక్షకుల ముందుకు రావటం ఆనందంగా ఉందన్నారు. దుర్గ అంటే స్త్రీ శక్తి అని అన్నారు. ఈ సినిమా కథ కూడ స్త్రీ శక్తికి సంబంధించినదే అని అన్నారు. . దుర్గమ్మవాహనం పులి అన్నారు. ఈ సినిమాలో కూడ అమ్మాయిని పులిలా పెంచాలనే మాట ఉందన్నారు. ఈ చిత్రం చేయటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అనానరు. భగవంత్ కేసరి పాత్ర కూడ గుర్తుండిపోతుందన్నారు. సినిమాతో పాటు ఇందులోపాత్రలు కూడ చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.అంతచక్కగా పాత్రలను దర్శకుడు అనిల్ రావిపూడి మలిచారన్నారు. తనతోమళ్లీ కలసి పనిచేయటానికి ఎదురు చూస్తూంటానని అన్నారు. 19న మా భగవంత్ కేసరి సినిమా విడుదల కాబోతోందని అన్నారు. తప్పకుండా మీ అందరి ఆశీర్వాదం ఉంటుందన్నారు..




న్యూ ఫొటోషూట్
కీర్తి సురేష్

# కోకాపేట్‌లో అందాల బేబీ సందడి



కోకాపేట్‌లోసెలెస్టీ స్కిన్ లేజర్ క్లినిక్‌ను సినీనటులు ఆనంద్ దేవరకొండ, విరాజ్‌తో కలిసి వైష్ణవి చైతన్య పాల్గొన్నారు. ఈసందర్భంగా సెలబ్రిటీలు సందడి చేశారు. నిర్వాహకులు డాక్టర్ రాజ్ కిరీటి , డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కాజల్ అగర్వాల్‌తో రాశిఖన్నా...

టాలీవుడ్‌లో ప్రస్తుతం హీరోయిన్స్‌గా మంచి అవకాశాలతోఅలాగే విజయాలతోముందుకు దూసుకెళ్తున్నారు. వారిలోకాజల్ అగర్వాల్, రాశిఖన్నా ఉన్నారనే సంగతి తెలిసిందే.. ప్రస్తుతం బాలకృష్ణతో భగవంత్ కేసరి , కమల్‌హాసన్‌తో ఇండియన్2, లేడీ ఓరియెంటెడ్ మూవీ సత్యభామ చిత్రాలు చేస్తున్నారు కాజల్. మరోవైపు తమిళంలో అరణ్మణై4, మేధావి, హిందీలో యోధ మూవీస్‌ను రాశిఖన్నా చేస్తున్నారు.. అయితే విషయం ఏంటంటే.. తాజాగా కాజల్ అగర్వాల్ ఇంటికి రాశిఖన్నా వెళ్లి ఆమె ఫ్యామిలీతో కలిసి సరదాగా గడిపిన పిక్స్‌ను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌చేసింది రాశిఖన్నా.. ఈ రోజుకి చాలా కృతజ్ఞతలు , ఎట్టకేలకు తనని కలుసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది అంటూ రాశిఖన్నా పెట్టిన పోస్టుకు,



ఇటువంటి లవ్లీ బ్యూటిఫుల్ డివైన్, పాజిటివ్ అమ్మాయిని కలుసుకోవటం సరదాగా గడపటం, ఎంతోసంతోషంగా ఉందని కాజల్ రిప్లై ఇచ్చింది. ఈ సందర్భంలో వీరిద్దరూ కలిసి దిగిన లవ్లీ ఫొటో ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# సాయితేజ్‌లో పక్కా మాస్ షేడ్‌తో 'గాంజా శంకర్'

మెగా సుప్రీం హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా దర్శకుడు సంపత్ నంది కాంబినేషన్‌లో తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ ఎంటర్‌టైనర్ అందరికీ తెలిసిందే.. మరి ఇది తేజ్ కెరీర్‌లో 17వ చిత్రంగా తెరకెక్కుతోంది.. ఈసినిమా నుంచి మేకర్స్ ఆదివారం ఓఫస్ట్ హై ని లాంచ్ చేస్తున్నట్టుగా తెలి పారు.. మరి ఈచిత్రంపై మొదటి నుంచి కూడ ఉన్న మాస్ టైటిల్ 'గాంజా శంకర్'తోనే



మేకర్స్ ఈ సినిమాను కన్ఫర్మ్ చేయగా, పక్కా మాస్‌షేడ్‌లో అయితే తేజ్‌ను దర్శకుడు సంపత్ నంది ప్రెజెంట్ చేస్తున్నట్టుగా ఈసినిమా మోషన్ పోస్టర్ టీజర్ చూస్తే అర్థం అవుతుంది.. ఇక తనని ఇంట్రో చేసిన విధానం కానీ తేజ్ మేకోవర్ నెవర్ బిఫోర్ ఉన్నట్టు కన్పిస్తునానయి.. అలాగే ఇందులోబీమ్స్ సిసిరోలియో ఇచ్చిన స్కోర్ కూడ ఆదిరింది.. ఒక మాస్ కొలాబరేషన్‌లో సాలిడ్ ట్రీట్ ఇవ్వటానికి వీరు సిద్దంగా ఉన్నాని చెప్పాలి.. ఈచిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ నిర్మాణం వహిస్తున్నాయి.

# విదేశాలకు కొబ్బరిపాలు ఎగుమతి



సాధించగలమా అంటూ కూర్చోక.. వచ్చిన అవకాశాలను అందుకుంటే ఏదైనా సాధించొచ్చని అనుభవపూర్వకంగా తెలుసుకున్నారామె. అదే ఆమెను ఉద్యోగిని నుంచి వ్యాపారవేత్తగా మార్చింది. విదేశాలకూ ఉత్పత్తులను ఎగుమతి చేస్తూ ఎందరికో స్ఫూర్తి గా నిలిచిన సుమీలా జయరాజ్ మనోగతమిది.

మాది కేరళలోని చావక్కడ్. లిటరేచర్‌లో పిజి చేశాక వివాహమైంది. మావారు ముంబయిలో ఉద్యోగం చేస్తుండటంతో అక్కడికెళ్లా. కవలపిల్లలకు తల్లినయ్యా. ఆరేళ్లకు మావారు ఉద్యోగరీత్యా విదేశాలకెళ్లడంతో పిల్లలతో కేరళ వచ్చా. ఖాళీగా ఉండలేక ఎక్స్‌ట్రా వర్జిన్ కొబ్బరి నూనె తయారుచేసే ఓ ప్రైవేటు సంస్థలో అసిస్టెంట్ మేనేజర్‌గా చేరా. కోకోనట్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారంతో ఈ సంస్థ పనిచేసేది. వినియోగదారుల నుంచి ఆర్డర్లు తీసుకొనే బాధ్యత నాదే. ప్రపంచ నలుమూలల నుంచి ఆర్డర్లు వచ్చేవి. ఓసారి లండన్, అమెరికా నుంచి పెద్దద అర్డరు రావడం చేసి ఆశ్చర్యపోయా. మూడేళ్ల అనుభవంతో దేశవిదేశాల్లో ఈ నూనెకు ఉన్న డిమాండ్ అర్థమై, సొంతంగా తయారు చేయాలనుకున్నా.

**ఔషధంలా....** శుద్ధ కొబ్బరినూనెతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై మరింత అధ్యయనం చేశా. దీనిలో భాగంగా తిరువనంతపురం క్యాన్సర్ ఆసుపత్రిలో పనిచేస్తునన ఓ అంకాలజిస్ట్‌ను కలిశా. అక్కడి 72 మంది క్యాన్సర్ బాధిత చిన్నారులకు కీమోథెరపీ చేసినప్పుడు కలిగే నోటి అల్సర్‌కు ఔషధంలా దీన్ని వాడుతున్నట్లు తెలిసింది. ఇలా బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని తెలిశాక ఉద్యోగానికి రాజీనామా చేసి 2012లో గ్రీన్‌నట్ ఇంటర్నేషనల్ ప్రారంభించా. మైసూరులోని సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్‌ఐ)లో శిక్షణ తీసుకొని, ఇంటి ఆవరణలో సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీ రిసెర్చ ఇన్‌స్టిట్యూట్ (సిఎఫ్‌టిఆర్‌ఐ)లో శిక్షణ తీసుకొని, ఇంటి ఆవరణలో ఇద్దరు మహిళల సాయంతో తయారీ మొదలుపెట్టా. స్థానికంగా చిన్నచిన్న డెలివరీలు ఇచ్చేదాన్ని. ఒక కో ఆపరేటివ్ సంస్థ అధికారి మా యూనిట్‌కొచ్చి వారి మా యూనిట్‌కొచ్చి వారి బ్రాండ్ పేరుతో విక్రయిస్తామని అడిగితే సరేనన్నా. ఏడాదికల్లా ఆర్డర్లు పెరిగాయి. దీంతో ఒక పెద్ద యూనిట్ అద్దెకు తీసుకొని 2021లో సొంతంగా గ్రీనౌరా బ్రాండ్ ప్రారంభించా. శిక్షణ తీసుకొని రెండేళ్లలోనే కొబ్బరి నూనె, పాలు పొడి, చట్నీ, కోకోనట్ వాటర్ వెనిగర్, హెయిర్‌నరకీం, ఊరగాయ వంటి పదికిపైగా ఉత్పత్తులు తయారు చేసునతన్నా. ఇది రూ.18 కోట్ల ప్రాజెక్టు.




వ్యాపారాభివృద్ధిలో సవాళ్లు ఉన్నాయి. పెట్టుబడి, మెషినరీ కొనుగోళ్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగా. చివరకు రూ.70 లక్షల రుణం దొరికింది. కొవిడ్‌లో పూర్తిగా యూనిట్‌ను మూసేయాల్ని వచ్చింది. అయినా సిబ్బందికి జీతాలిచ్చా. ఏడాది తర్వాత తిరిగి ప్రారంభించా. ఫుడ్ సేఫ్టీతోపాటు ఐఎస్ఓ సర్టిఫికేషన్ పొందాం. ఉత్పత్తులకు కావాల్సిన కొబ్బరి కాయలను స్థానిక రైతుల నుంచి తీసుకుంటాం. మా ఉత్పత్తులు దేశవ్యాప్తంగా సూపర్ మార్కెట్లలో, ఈ కామర్స్ వెబ్‌సైట్ ద్వారా విక్రయిస్తునానన౦. లండన్, న్యూజీలాండ్, మలేషియా, సింగపూర్‌కూ ఎగుమతి చేస్తునానన౦. 50 కుటుంబాలకు ఉపాధినిస్తూ కేరళ ప్రభుత్వం నుంచి ఉత్తమ వ్యాపారవేత్త బెస్ట్ ఎంటర్‌ప్రైజ్, బెస్ట్ ఉమన్ మేనేజ్డ్ ఎంటర్‌ప్రైజ్ వంటి పురస్కారాలు అందుకున్నా. ఇవన్నీ భవిష్యత్తులో మరిన్ని ఉత్పత్తులు తయారు చేయాలనే స్ఫూర్తినిచ్చేవే. ❑

# దుర్గామాత మెచ్చే నైవేద్యాలు



**చిట్టిగారెలు :** తొమ్మిదిరోజులు దుర్గమ్మ.. మహిషా సురుడితో యుద్ధం చేస్తుంది. అలసట రాకుండా 'మాష చక్రములు' అంటే చిట్టిగారెల్ని పెడతారు. అమ్మవారికి ఇష్టమైన మిను ములతో వీటిని చేస్తారు.



**కట్టెపొంగలి :** పెసరపప్పు, బియ్యం, జీలకర్ర, అల్లం, పిచ్చి మిర్చి వేసి.. తయారు చేసే కట్టె పొంగలిని భవానీ మాత ఎంతో ఇష్టంగా ఆరగిస్తుందట.





**నువ్వులన్నం :** నువ్వులు, కొబ్బరి ఉప్పు, కారం వేసి ఈ అన్నాన్ని వండు తారు. అసురులతో పోరాడే కాళికకు నువ్వుల్లో ఉండే విష్ణుశక్తి తోడవ్వాలని కోరుకుంటూ ప్రదంగా నివేదిస్తారు.



**దద్యోజనం :** శాంతి రూపాన్ని కోరు కుంటూ, అందరికీ చల్లని దీవెనలు అందించ మంటూ అన్నపూర్ణాదేవికి పెరుగుతో చేసిన దద్యోజనం ప్రసా దంగా నివేదిస్తారు.



**చిత్రాన్నం:** దుర్గమ్మ మెచ్చే ప్రసాదాల్లో నిమ్మకాయ పులిహోర కూడా ఒకటి. పోపు సామగ్రి వేసి రుచకరంగా చేసే దీన్ని అమ్మవారు ఇష్టంగా ఆరగి స్తార నేది నమ్మకం.

**గుడాన్నం :** లలితా సహస్రనామాల్లో 'గూడాన్నఃప్రీత మానస' అంటూ చదువు కుంటాం ఇది అమ్మవారికి ఎంతో ఇష్టమైన ప్రాసదం. పెసరపప్పు, బియ్యం, ఉడకబెట్టి బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి, నెయ్యి, ఎండు ఫలాలను వేసి తయారు చేస్తారు. సకల శుభాలూ అందించమని కోరుతారు.



**అప్పాలు :** అమ్మవారి క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి. ఆయన మెచ్చే అప్పాల్నే అమ్మవారికి నివేదిస్తారు. గోధుమ పిండి, బియ్యప్పిండి, బెల్లం, సుగంధ ద్రవ్యాల పొడి వాడి వీటిని చేస్తారు.



**శాకాన్నం :** తొమ్మిది రకాల కూరగాయలు, తొమ్మిది రకాల సుగంధ ద్రవ్యాల పొడి వేసి నవశక్తికి నైవేద్యంగా అమ్మకు పెడతారు.

**కదంబర ప్రసాదం :** దశమిరోజున పదకొండు రకాల కూరగాయలు, పప్పు, బియ్యంతో చేసిన కదంబాన్ని అమ్మవారికి నైవేద్యంగా నివేదిస్తారు. ❑



## నేటి అలంకరణ

# శ్రీ గాయత్రిదేవిగా దుర్గమ్మ



"ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ముఖైస్త్రీ క్షణైః
యుక్తామిందు నిబద్ధరత్న మకుటాం తత్వార్థ వర్ణాత్మికామ్
గాయత్రీం వరదాభయాంకుశకశాశ్శుభ్రంకపాలం గదాం
శంఖం చక్రమధార వింద యుగళం హస్తైర్వహం తీం భజే"

**అలంకారం :** అమ్మవారిని ఆరెంజ్ లేదా తెలుపు వర్ణంతో ఉన్న పట్టుచీరతో అలంకరిస్తారు.
**మంత్రం:** "ఓం భూర్భువస్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి ధియో యోనః ప్రచోదయాత్" అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ అమ్మను ధ్యానించాలి.
**నైవేద్యం:** అల్లపు గారె నివేదన చేసి, గాయత్రీ స్తోత్రాలు పారాయణ చేయాలి. అలాగే గాయత్రీ స్వరూపంగా వేదం చదువుకున్న బ్రాహ్మణులకు అర్చన చేయాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

# నేడు ముద్దపప్పు బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** శనగపప్పు, బెల్లం, పాలు

# ముఖ చర్మంపై మ్యాజిక్



ఏదైనా వేడుకకు హాజరు కావాలంటే అప్పటికప్పుడు ముఖాన్ని మెరిసేలా చేసేశక్తి అవిశగింజల జెల్‌లో ఉంది. ఇంట్లోనే నిమిషాల్లో తయారు చేసుకోగలిగే ఈ జెల్‌తో మ్యాజిక్ ఎలా చేయొచ్చో తెలుసుకుందాం.

**తయారీ :** పావుకప్పు అవిశగింజలకు రెండు కప్పుల నీటిని కలిపి పదినిమిషాలు ఉండికించాలి. చాల్లారాక చిక్కగా వచ్చిన జెల్‌ను విడిగా వడకట్టి పొడి సీసాలో భద్ర పరచుకోవాలి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టుకుని వారం పాటు వినియోగించుకోవచ్చు.

**మొదటి దశలో ..** ముఖాన్ని శుభ్రపరచుకున్నాక రెండు చెంచాల ఆవిశ జెల్‌ను తీసుకుని, చెంచా తేనె/పాలు వేసి, అప్లై చేసి, మర్దన చేయాలి. తర్వాత చల్లనినీటితో కడిగేయాలి. దీంతో చర్మంపై మురికి పోతుంది.

**రెండో దశలో..** స్క్రబ్బింగ్ కోసం రెండు చెంచాల అవిశగింజ లను మిక్సీలో మెత్తగా పొడిగా చేయాలి. ఇందులో జెల్‌ను రెండు చెంచాలు వేసి పేస్టులా చేసుకొని ముఖానికి పట్టించాలి. మృదువుగా 5 నిమిషాలు మర్దనా చేసి కడిగేస్తే చాలు. చర్మ రంధ్రాల్లోని మురికి పోతుంది.

**మూడో దశలో ..** చర్మ రంధ్రాలను మూయడానికి ఓ గిన్నెలో చెంచా జెల్‌ను తీసుకోవాలి. దీనికి సమాన పరిమాణంలో గ్లిజరిన్/కలబంద గుజ్జు/రోజ్‌వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మృదువుగా రాసి మద్దన చేయాలి. దీంతో చర్మం బిగుతుగా మారుతుంది.

**నాలుగువ దశలో..** రెండు చెంచాల గోధుమపిండికి సరిపడినంత జెల్ వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని ముఖానికి పట్టించి అయిదు నుంచి పది నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత చేతివేళ్లను తడిచేసుకుని మృదువుగా మర్దనా చేసి, చల్లని నీటితో శుభ్రం చేసుకుంటే మెరిసే మోము మీ సొంతమవుతుంది. నలుగురిలోనూ మిమ్మల్ని ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. ❑

# పిల్లలతో ఇలా ఆడేయండి..

ఆరోగ్య మనో, ఉత్సాహం నింపడానికనో.. పిల్లల్ని స్కూలు నుంచి వచ్చాక కొద్దిసేపు ఆడుకోనిస్తాం. బయటేమో వర్షాలు. తడిస్తే జలుబు, జ్వరాలంటూ ఇబ్బంది పడతా రని మన భయం. వాళ్లకేమో నీళ్లలో ఆడటమంటే సరదా. అలాగని ఇంట్లోకూర్చొని ఆడుకోమంటే బోర్ అనేస్తుంటారు. అలాంటప్పుడు ఈ మార్గాల్ని అనుసరించేయండి.



- ఎంత నచ్చి కొనుక్కున్నా ఒకే బొమ్మలతో రోజూ కూర్చొని ఆడమంటే వాళ్లకి మాత్రం ఏం ఉత్సాహముంటుంది? కాబట్టి, ఎక్కువసేపు కూర్చోబెట్టే ఆటలపై దృష్టిపెట్టండి. ఒక డబ్బాలో కొన్ని పదాలను రాసి చిన్న చీటిలుగా చేయండి. డ్యాన్స్, ఎక్సర్‌సైజ్, ఆలోచనకు పదునుపెట్టే ఏదైనా పని చేయడం, పొడుపు కథలు.. ఇలా భిన్న అంశాలకు ప్రాధాన్యమివ్వండి. వ్యాయామం, బుర్రకు పదును, చదవడం.. ఇలా బోలెడు విషయాలకు చోటిచ్చినట్టవుతుంది. అయితే మీరూ భాగస్వాముల వ్వడం తప్పనిసరి.
- జిగ్‌సా పజిల్స్.. ఒక ఫొటో లేదా పెయింట్ చిన్న చిన్న ముక్కలుగా విడిపోయి ఉంటుంది. వాటన్నిటినీ ఒకచోట చేరిస్తే కానీ దాని అందం తెలీదు. సమయం తీసుకోవడమే కాదు. బోలెడు విషయాల్నీ నేర్పిస్తుంది. పూర్తిచేయడానికి ఏకాగ్రత, ఓపిక నిశిత పరిశీలన వంటి ఎన్నో లక్షణాలు కావాలి. అవన్నీ అలవడతాయి. మీరూ ఓ చేయి వేస్తే.. ఇంకాస్త ఉత్సాహంగా పూర్తిచేస్తారు.
- బొమ్మలతో కూడిన పజిల్స్ దొరుకుతున్నాయి. బొమ్మకు తగ్గ స్పెల్లింగ్ చేర్చడం, రంగులు వేయడం లాంటి భిన్న రకాలను ఎంచుకుంటే సరి. ఇద్దరు ముగ్గురుండి కలిసి పూర్తిచేస్తే బోలెడు కాలక్షేపం పైగా ఆలోచనతోపాటు భావప్రకటన నైపుణ్యాలూ మెరుగుపడ తాయి.
- రంగు రంగుల క్లేని తెచ్చి నచ్చిన వాటిని రూపొం దించమనండి. లేదూ మీరే పిండిలో రంగులు కలిపిచ్చినా సరే. ఆ చిన్న మెదళ్లలో ఎంత సృజనాత్మకత ఉందో తెలుస్తుంది. వాళ్లకు తెలియలేదా.. మీరే ఫలానా నువ్వు, పండు, జంతువును చేయమని చెప్పండి. ఉత్సాహంగా చేస్తేస్తారు. మీరూ వాళ్లతో పోటీపడి చేస్తే ఇంకా మంచిది. అయితే రసాయన రహితమైన వాటిని ఎంచుకోవడం మాత్రం మర్చిపోవద్దు.

**చెలి చిట్కా**



మురుకులు కరకర లాడుతూ రుచిగా ఉండాలంటే.. శనగ పప్పు మర పట్టించే ముందు దోరగా వేయించండి. ❑

# పొట్ట తగ్గాలంటే..

కొందరు మహిళలకి పిల్లలు పుట్టాక పొట్ట రావడం చూస్తుంటాం. దెంతో భారంగా ఉంటుంది. దీని వల్ల అందం తగ్గుతోందని బాధ ఒక పక్కు.. చూపేవాళ్లు ఏమనుకుంటోరో అనిపించే న్యూనత మరో పక్క. ఈ పరిస్థితి నుంచి బయటపడేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసిన ప్రయోజనం లేకపోయింది? అయితే దండ యోగా చేసి చూడండి, తప్పకుండా ఫలితం ఉంటుంది. పొట్ట, పిరుదుల దగ్గరున్న కొవ్వు తగ్గడానికి ఈ సాధన చేయండి.



కింద కూర్చుని మోకాళ్ల కింది భాగంలో కర్రను ఉంచి చేతులతో పట్టుకోవాలి. కాళ్లను కాస్త పైకి లేపాలి. మొదట మోకాళ్ల జాయింట్ల దగ్గర కాస్త దగ్గరగా మడిచి కాళ్లను కొంచెం ముందుకు జాపాలి. అనక కర్రను ఊతంగా పట్టుకుని మెకాళ్లను వెనక్కి తీసుకురావాలి. ఇందులో పాదాలను కింద పెట్టకూడదు. శరీర బరువంతా పిరుదుల మీదే ఉంచాలి. కర్ర సాయంతో మెకాళ్లను మెల్లగా ముందుకి. వెనక్కి జరుపుతుండాలి. ఇది కొంచెం నౌకాసనాన్ని తలపిస్తుంది. కర్ర వాడటం వల్ల ఎక్కువసార్లు చేయగలుగుతాం. పిరుదుల మీద బరువు మోపుతూ సాధన చేస్తాం కనుక పొట్ట, పిరుదుల వద్ద పేరుకున్న కొవ్వు వేగంగా కరిగిపోతుంది. ఈ యోగసాధనతో పదిహేను రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. ❑

# తలనొప్పిని తరిమేయండి ..

నిద్రలేమి, పిల్లల కోసమంటూ మధ్యలో లేస్తుండటం, ఉద్యోగినులైతే అదనంగా తెర సమయం, కనిపించని ఒత్తిడి.. ఎన్ని కారణాలో తలనొప్పికి! అందుకే మనలో చాలామందిలో ఈ సమస్య తరచూ కనిపిస్తుంటుంది. త్వరగా తగ్గించుకోవాలా? ఈ చిట్కాలు ప్రయత్నించేయండి.



- పనిలో బాగా నిమగ్నమైతే కళ్లు రెప్పకొట్టడం మర్చిపోతుం టాం. ముఖ్యంగా స్క్రీన్‌ని చూసేప్పుడు ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. కళ్లు పొడిబారి తలనొప్పికి దారి తీస్తాయి. కళ్లు మూసుకొని కనుగుడ్లను గుండ్రంగా క్లాక్, యాంటీ క్లాక్ పద్ధతిలో తిప్పాలి. తర్వాత రెంటినీ ఒక దగ్గరికి తీసుకురావడం నలు మూలలకీ తీసుకెళ్లడం లాంటి వ్యాయామాలు చేస్తే త్వరగా ఉపశమనం ఉంటుంది.
- కళ్లు మూసుకుని నుదుటి మీద నుంచి పక్కల వరకు మృదువుగా మసాజ్ చేసుకుంటే సరి. మజిల్ టెన్షన్ వల్ల వచ్చిందైతే ఈ మర్దనాతో దూరమవుతుంది.
- చాలాసార్లు వేడివేడి టీ లేదా కాఫీ తాగుతుంటాం కదా! ఏదైనా చల్లటి వస్తువునో, చన్నీటిలో ముంచి తీసిన కర్చీఫ్‌నో నుదుటి మీద పెట్టుకొని అలా కొద్దిసేపు కళ్లు మూసుకోండి. దెబ్బకు నొప్పి దూరమవుతుంది. బియ్యాన్ని వస్త్రంలో చుట్టి వేడి చేసి కాపడంలా పెట్టుకున్నా ఫలితం ఉంటుంది.
- సువాసనలూ కొన్నిసార్లు తలనొప్పిని దూరం చేస్తాయి. నొప్పి అనిపించినప్పుడు వాటి వాసన చూస్తే ఒత్తిడి దూరమై ఉపశమనం కలుగుతుంది. అల్లం లేదా చామంతి వంటి పూల టీలను తాగినా త్వరిత ప్రయాజనం కలుగుతుంది.
- ఒంట్లో నీటిశాతం తగ్గినా ఈ సమస్యకు దారితీస్తుందట. అలాంటప్పుడు కొబ్బరినీళ్లు కానీ గ్లూకోజ్ కలిపిన నీళ్లను కానీ తాగిచూడండి. పనిఒత్తిడి, ఆందోళన వల్ల వచ్చిన నొప్పి అయితే నెమ్మదిగా ఊపిరి పీల్చి వదలడం లాంటివి చేస్తే తగ్గిపోతుంది. రోజులో కనీసం 7 గంటల నిద్ర ఉండేలా చూసుకోవడమూ తప్పనిసరే. ❑

# మూత్రపిండాల శుభ్రత కోసం..

**మూత్రపిండాలు శుభ్రపడాలంటే** కొత్తిమీరతో ఇంట్లోనే ఇలా చేస్తే..

ఏళ్ల తరబడి మన మూత్రపిండాలు నీరంతరంగా రక్తాన్ని వడగడుతూ, ఉప్పు, విషాలు, మలినాలను తొలగిస్తూ ఉంటాయి. ఈ క్రమంలో మూత్రపిండాల పనితీరు కొంత మేరకు కుంటుపడుతూ ఉంటుంది. ఈ పరిస్థితిని సరిదిద్దాలంటే మూత్రపిండాలను శుభ్రం చేసుకోవాలి. ఇందుకోసం..

ఒక కొత్తిమీర కట్టను తీసుకుని, ఆకులను శుభ్రంగా నీళ్లతో కడగాలి. తర్వాత సన్నగా తరిగి, గిన్నెడు నీళ్లలో వేసి, 10 నిమిషాల పాటు మరిగించాలి. చల్లారిన తర్వాత వడగట్టి సీసాలో నింపి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. ఈ నీటిని ప్రతి రోజూ తాగుతూ ఉంటే, మూత్రపిండాలు శుభ్రపడతాయి.



ఫలితంగా శరీరంలో చోటుచేసుకునే మార్పును ప్రత్యక్షంగా గ్రహించవచ్చు. శరీరం తేలికవడంతోపాటు, చలాకీగా తయారవుతుంది. మలబద్ధకం వదిలిపోతుంది. పేగుల కదలికలు మెరుగవుతాయి. ❑

# వన్డే ప్రపంచ కప్‌లో సంచలనం!



## డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను ఓడించిన పసికూన అఫ్ఘానిస్థాన్
## 69 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను మట్టికరిపించిన అఫ్ఘాన్
## అఫ్ఘాన్ 284 పరుగులు చేయగా.. ఇంగ్లాంగ్ 215 పరుగులకు ఆలౌట్

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** వన్డే ప్రపంచకప్-2023లో సంచలనం నమోదయింది. 2019 డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్‌ను పసికూన ఆఫ్ఘనిస్తాన్ ఓడించింది. 69 పరుగుల తేడాతో ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘన్ మట్టికరిపించింది. న్యూఢిల్లీ వేదికగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్‌ను ఓడించింది. న్యూఢిల్లీలోని అరుణ్‌జెట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడిన ఆఫ్ఘనిస్తాన్ మొదట బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఆఫ్ఘన్ 49.5 ఓవర్లకు 284 పరుగులకు ఆలౌట్ అయింది. ఆ తరువాత 285 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలోనే కేవలం 215 పరుగులకే కుప్పకూలింది. దీంతో 69 పరుగులతో పసికూన ఆఫ్ఘనిస్తాన్ ఇంగ్లాండ్‌ను ఓడించింది. ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘన్ ఓడించడంతో పాయింట్ల పట్టికలో ఇంగాండ్‌తో సమానంగా చేరింది. అయితే రన్‌రేట్‌లో ఇంగ్లాండ్ కంటే ఆఫ్ఘనిస్తానే ముందుండటం విశేషం. అలాగే ఇంగ్లాండ్‌ను ఆఫ్ఘనిస్తాన్ ఓడించడంతో ఇప్పటి వరకు పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో ఆస్ట్రేలియా చివరి స్థానం(10వ స్థానం)కు పడిపోయింది. ఆస్ట్రేలియా గత వరల్డ్ కప్ టోర్నమెంట్లలో 5 సార్లు ప్రపంచ విజేతగా నిలిచింది. కానీ ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌ల వరకు పాయింట్లను పరిగణలోకి తీసుకుంటే ఆసీస్ చివరిస్థానానికి పడిపోయింది. 2015లో వరల్డ్ కప్ ద్వారా ఆరంగేట్రం చేసిన ఆఫ్ఘనిస్తాన్ ఆ ఎడిషన్‌లో 6 మ్యాచ్‌లు ఆడగా.. అందులో కేవలం ఒక్క మ్యాచ్‌లోనే గెలిచింది. ఆ తరువాత 2019 వరల్డ్ కప్‌లో 9 మ్యాచ్‌లు ఆడినప్పటికీ ఒక్క మ్యాచ్ కూడా గెలవని ఆఫ్ఘన్ .. ఇప్పుడు 2019 ప్రపంచ విజేతగా ఉన్న ఇంగ్లాండ్‌ను ఓడించింది.

తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ రహ్మానుల్లా గుర్బాజ్ 80(57 బంతుల్లో.. 8ఫోర్లు, 4 సిక్సర్లు) ఇక్రమ్ అలీఃల్ 58(66 బంతులు), ఇబ్రహీం జద్రాన్(28), రషీద్ ఖాన్(23) ముజీబ్ ఉర్ రెహ్మాన్(28) రాణించడంతో 49.5 ఓవర్లలో 284 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో క్రిస్ వోక్స్ 4 వికెట్లు, మార్క్ వుడ్ 2 వికెట్లు, రీస్ టాప్లే ఒక వికెట్, జో రూట్ ఒక వికెట్ తీశారు. ఇక 285 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 40.3 ఓవర్లలోనే 215 పరుగులకు ఆలౌట్ అయింది.

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్‌లో హ్యారీ బ్రూక్ 66 మినహా మిగతా ఆటగాళ్లు రాణించకపోవడంతో ఇంగ్లాండ్ ఓటమి పాలైంది. హ్యారీ బ్రూక్ తరువాత మలాన్ 32, ఆదిల్ రషీద్ 20, మార్క్‌వుడ్ 18, జో రూట్ 11, సామ్ కర్రన్ 10, లివింగ్ స్టోన్ 10 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్ చేయ గలిగారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో ముజీబ్ ఉర్ రెహ్మాన్ 3 వికెట్లు తీయగా, రషీద్ 3, నబీ 2, నవీన్ ఉల్ హక్ ఒకటి, ఫజల్ హక్ ఫారూఖీ ఒక వికెట్ తీసి ఇంగ్లాండ్‌ను 215 పరుగులకే ఆలౌట్ చేశారు.

## మా ఓటమికి అదే కారణం: బాబర్ ఆజం

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్ టోర్నీలో పాకిస్థాన్‌కు మరోసారి టీమిండియా చేతిలో పరాభవం ఎదురైంది. ఈ ఐసిసి ఈవెంట్ చరిత్రలో చిరకాల నరపత్యర్థిపై గెలవాలన్న పాక్ ఇంకోసారి భంగపాటుకు గురైంది. భారత్ వేదికగా పటిష్ట రోహిత్ సేన ముందు బాబర్ ఆజం బృందం తలవంచక తప్పలేదు. ఈ నేపథ్యంలో ఓటమిపై స్పందించిన పాక్ కెప్టెన్ బాబర్ ఆజం స్పందిస్తూ మాకు శుభారంభమే లభించింది. నేను,ఇమామ్ కలిసి మెరుగైనభాగస్వామ్యం నమోదు చేశాం.ఇక రిజ్వాన్, నేనూ నార్మల్‌గా ఆడాలనుకున్నాం. కానీ అకస్మాత్తుగా మా బ్యాంటింగ్ ఆర్డర్ కుప్పకూలిపోయింది. సరైన రీతిలో ఇన్నింగ్స్ ముగించలేక పోయాం. మేము ఇన్నింగ్స్ మొదలెట్టిన తీరుకు కనీసం 280-290 పరుగులు స్కోరు చేసేవాళ్లం. కొత్త బంతితో మా బౌలర్లు స్థాయికి తగ్గట్లు రాణించలేకపోయారు అని పరాజయానికి కారణాలు విశ్లేషించారు. ఇక టీమిండియా సారథి అద్భుత రీతిలో బ్యాంగ్ చేశాడనన బాబర్.. సూపర్ ఇన్నింగ్స్ ఆడాడంటూ హిట్‌మ్యాన్‌ను ప్రశంసించాడు. కాగా ఈ మ్యాచ్‌లో బాబర్ ఆజం 50 పరుగులు పూర్తిచేసుకోగానే సిరాజ్ అతడిని క్లీన్‌బౌల్డ్ చేసి పెవిలియన్‌కు పంపాడు.



# వన్డే ప్రపంచకప్‌లో రికార్డుల మోత

**న్యూఢిల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో రికార్డుల మోత మోగుతుంది. పరుగుల వరద పారుతోంది. సెంచరీల జోరు కొనసాగుతోంది. వికెట్ల వేట హోరెత్తిస్తోంది. ఈ మెగా టోర్నీ ఇప్పుడు కొత్త రికార్డులకు వేదికగా నిలుస్తోంది.ప్రపంచకప్ ఆరంభమై పదిరోజులు గడిచింది. 12 మ్యాచ్‌లు మాత్రమే పూర్తయ్యాయి. కాని రికార్డులు మాత్రం ఊహించని స్థాయిలో బద్దలవుతున్నాయి. ఆరంభ మ్యాచ్ మొదలు భారత్-పాక్ పోరువరకు దాదాపు అన్ని మ్యాచ్‌ల్లో ఏదో ఒక కొత్త రికార్డు నమోదైందనే చెప్పాలి. ప్రపంచకప్ చరిత్రలోనే అత్యధిక స్కోరు, అత్యధిక ఛేదన రికార్డులు ఇప్పటికే ఆవిష్కృతమయ్యాయి.

ఈ మెగా టోర్నీ తొలి మ్యాచ్‌లో 2019 ఛాంపియన్ ఇంగ్లాడ్‌తో అప్పటి రన్నరప్‌న్యూజిలాండ్ తలపడింది. మొదట ఇంగ్లాండ్ 282/9 స్కోరుకే పరిమితమైంది. అయితే ఆ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్లందరూ రెండంకెల స్కోరు సాధించారు. వన్డే చరిత్రలోనే ఓ ఇన్నింగ్స్‌లో 11 మంది ఆటగాళ్లు రెండంకెల స్కోర్లు చేయడం ఇదే తిఒలిసారి. ఛేదనలో కాన్వే, రచిన్ శతకాలతో చెలరేడంతో న్యూజిలాండ్ అలవోకగా విజయాన్ని అందుకుంది. అయితే ఈక్రమంలో అభేద్యమైన రెండో వికెట్‌కు 273 పరుగులు జోడించిన కాన్వేనరచిన్ నరపపంచకప్ చరిత్రలో న్యూజిలాండ్ తరఫున ఏ వికెట్‌కైనా అత్యుత్తమ భాగస్వామ్యం నమోదు చేశారు. అలాగే రచిన్ ప్రపంచకప్ ఆరంగేట్రంలో శతకం సాధించిన అతిప్ని వయస్సుడిగా కివీస్ ఆటగాడిగా నిలిచాడు. అంతే కాకుండా 82 బంతుల్లోనే సెంచరీ చేసిన అతను న్యూజిలాండ్ తరఫున ప్రపంచకప్‌లో అత్యంత వేగంగా శతకం చేసిన ఆటగాడిగానూ చరిత్ర సృష్టించాడు. అనంతరం శ్రీలంకపై దక్షిణాఫ్రికా కొత్త చరిత్ర సృష్టించింది. ఆ జట్టులో డికాక్, వాండర్‌డసెన్, మార్క్రమ్ సెంచరీలు బాదడంతో ఆ జట్టు ఏకంగా 428/5 స్కోరు చేసింది. ప్రపంచకప్ చరిత్రలోనే ఓ జట్టు చేసిన అత్యధిక స్కోరు ఇదే. అలాగే ఈ మెగా టోర్నీ చరిత్రలో ఒకే ఇనినంగ్స్‌లో మూడు శతకాలు నమోదు చేయడం కూడా ఇదే మొదటిసారి. 49 బంతుల్లోనే సెంచరీ అందుకునన మార్క్రమ్ ప్రపంచకప్‌ల్లో అత్యంత వేగవంతమైన శతకం రికార్డును ఖాతాలో వేసుకున్నాడు.

ఈ ప్రపంచకప్‌లో ఇప్పటివరకూ టీమ్ ఇండియా ఆటగాళ్లు కూడా కొన్ని రికార్డులు తమ ఖాతాలో వేసుకున్నారు. ఈ టోర్నీలో ఆస్ట్రేలియాతో భారత్ తన తొలి మ్యాచ్ ఆడింది అయితే ఈ మ్యాచ్‌లో వద్దనుకునే ఓ రికార్డును భారత్ సాధించింది. ఓ వన్డే మ్యాచ్‌లో భారత టాప్-4 ఆటగాళ్లలో ముగ్గు డకౌఇట్ కావడం ఇదే తొలిసారి. ఈ మ్యాచ్‌లో ఈషాన్, రోహిత్, శ్రేయస్ సున్నాకే వెనుదిగిన సంగతి తెలిసిందే. ఇక ఈ మ్యాచ్‌లోనే ఆసీస్ ఓపెనర్ వార్నర్.. ప్రపంచకప్‌లో తక్కువ ఇన్నింగ్స్ (19)ల్లో వెయ్యి పరుగులు సాధించిన ఆటగాడిగా సచిన్, డివిలియర్స్‌ను వెనక్కి నెట్టాడు. మరో వైపు పేసర్ స్టార్క్ ప్రంచకప్‌ల్లో తక్కువ ఇనినంగ్స్ (19)ల్లో 50 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఇక అఫ్ఘాన్‌పై భారీ విజయంతో పాటు కొన్ని రికార్డులను భారత్ ఖాతాలో వేసుకుంది. ఈ మ్యాచ్‌లో సెంచరీ చేసిన రోహిత్‌శర్మ.. ప్రపంచకప్‌ల్లో అత్యధిక శతకాలు (7) చేసిన ఆటగాడిగా సచిన్ (6)ను వెనక్కి నెట్టాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి అత్యధిక సిక్సర్లు కొట్టిన ఆటగాడిగా క్రిస్‌గెల్ (553)నూ రోహిత్ అధిగమించాడు.ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యంత వేగవంతమైన సెంచరీ (63 బంతుల్లో) రికార్డునూ సొంతం చేసుకున్నాడు. అలాగే ప్రపంచకప్‌ల్లో తక్కువ ఇన్నింగ్స్ (19)లోనే వెయ్యి పరుగులు పూర్తిచేసిన ఆటగాడిగా వార్నర్ సరసన రోహిత్ నిలిచాడు. ఇక పాక్‌తో జరిగిన మ్యాచ్‌తో వన్డేల్లో 300కు పైగా సిక్సర్లు కొట్టిన తొలి భారత బ్యాటర్‌గా రోహిత్ నిలిచాడు. 157 వికెట్లతో ప్రపంచ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు సాధించిన ఎడమచేతి వాటం మణికట్టు స్పిన్నర్‌గా కుల్‌దీప్ ఘనత సాధించాడు.ఈ ప్రపంచకప్‌లో ఉప్పల్‌లో జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో న్యూజిలాండ్ మ్యాచ్‌లో కివీస్ స్పిన్నర్ మిచెల్ శాంటర్న్ ఓ రికార్డు అందుకున్నాడు. ఉప్పల్ స్టేడియంలో వన్డేలో అయిదు వికెట్లు తీసిన తలి బౌలర్‌గా లినిచాడు. ఇదే వేదికలో జరిగిన శ్రీలంక-పాక్ పోరులోనూ లంకపై పాక్ 345 పరుగుల ఛేదనతో ఐర్లాండ్ నెలకొల్పిన రికార్డును పాక్ తిరగరాసింది. ఈ మ్యాచ్‌లో శతకం చేసిన అబ్దుల్లా షఫీక్ ప్రపంచక్ ఆరంగేట్రం మ్యాచ్‌లో సెంచరీ చేసిన తొలి పాక్ ఆటగాడిగా నిలిచాడు. ఇలా ఇపనపటికే ఎన్నో రికార్డులు బద్దలయ్యాయి.

## అప్పుడు నా బౌలింగ్ అర్థం చేసుకోవడం వారికి కష్టమే: కుల్‌దీప్



**న్యూఢిల్లీ:** అహ్మదాబాద్ వేదికగా పాక్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బౌలర్లకు సహకారం లభించలేదని.. 270 పరుగులైనా చేజ్ చేసేందుకు అవకాశం ఉందని భారత క్రికెటర్ కుల్‌దీప్ యాదవ్ తెలిపాడు. పాకిస్థాన్‌పై ఒకే ఓవర్‌లో రెండు కీలక వికెట్లు పడగొట్టిన కుల్‌దీప్ ఈ ప్రపంచకప్‌లో అద్భుత బౌలింగ్‌తో అలరిస్తున్నాడు. అతడిబౌలింగ్‌లో స్వీప్‌షాట్లకు యత్నించి మరీ బ్యాటర్లు పెవిలియన్‌కు చేరడం గమనార్హం. పాక్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్ కూడా ఇలానే స్వీప్ షాట్ కొట్టేందుకు యత్నించి బౌల్డయ్యాడు. ఇఫ్తికార్‌ను ఔట్ చేసేందుకు ఏదైనా ప్లాన్ చేశారు? అనే నరప్రశ్నకు కుల్‌దీప్ ఆసక్తిర సమాధానం ఇచ్చాడు. 'ఇఫ్తికార్ కోసం ఎలాంటి ప్రణాళికలు వేయలేదు. లెగ్ స్టంప్ మీదుగా బంతిని విసరాలని ప్రయత్నించా. అయితే గూగ్లీ పడింది. కానీ కాస్త దూరంగా పడిందనిపించింది. ఇలాంటి ఆల్‌ను స్వీప్ చేయాలంటే చాలా కష్టం. అయితే, ఇఫ్తికార్ వికెట్ లక్కీగా వచ్చింది. దీంతో మిగతా వారిపై ఒత్తిడి పెరిగిపోయింది. నా చేతి నుంచి బంతి విడుదలయ్యేటప్పుడు బ్యాటర్లు అర్థం చేసుకోవడం కష్టం. దానిని మామూలు షాట్‌గా ఆడదామా? స్వీప్ షాట్ కొడదామా? అనే సందిగ్ధత కలుగుతుంది. స్వీప్ షాట్‌కు నరపయత్నిస్తున్నారంటే వారికి ఆ షాట్ తెలిసి ఉంటుంది. అయితే ఎక్స్‌ట్రా బౌన్స్ అయిన బంతిని ఆడేందుకు వారు ఛాన్స్ తీసుకోరు. ఇదే విషయంపై నేను కెప్టెన్‌తో మాట్లాడా. అప్పుడే రెండు వికెట్లు ఒకే ఓవర్‌లో వచ్చాయి. సిరాజ్ బౌలింగ్‌లో బాబర్ వికెట్ రావడమే టర్నింగ్ పాయింట్. ఆ తర్వాత ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీయడంతో వారు కోలుకోలేకపోయారు. అయితే, ఇంత స్కోరుకే పరిమితంచేయాలని అనుకోలేదు. పిచ్‌ను బట్టి 270 పరుగులైనా ఛేదించవచ్చు. సింగిల్స్ చాలా సులువుగా వస్తాయి. వికెట్ తీయడమే చాలా కష్టం. ఫుల్లర్ డెలివరీలతో బ్యాటర్లు సులభంగా బౌండరీలు కొట్టేయగలరు. దీంతో లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశాం. మరీ ఎక్కువగా సీమ్‌కైనా, స్పిన్‌కైనా పిచ్ సహకారం లభహించలేదు. అయితే, సింగిల్స్‌ను కట్టడి చేయడంతో ప్రత్యర్థి బ్యాటర్లపై ఒత్తిడి పెరిగిపోయింది. ఆ తర్వాత వికెట్లు వాటంతటవే వచ్చేశాయి' అని కుల్‌దీప్ తెలిపాడు.

# ఇన్వెస్టర్ల కోసం 'ఫ్రేమ్‌వర్క్'ను తీసుకొచ్చిన సెబి

**ముంబై, అక్టోబరు 15:** జీవిత బీమా పథకాలు, ఎఫ్‌డి పెట్టుబడులు, షేర్ మార్కెట్లో పెట్టుబడులు ఇవన్నీ మన సొమ్ముకు నమ్మకమైన రాబడి కోసం పెడుతూ ఉంటారు. అయితే ఈ పెట్టుబడుల నిర్వహణ, విత్‌డ్రా వంటి ఖాతాదారుడు బతికి ఉన్నంత వరకూ పర్లేదు కానీ, అనుకోని పరిస్థితుల్లో ఖాతాదారుడు మరణిస్తే వాటిని



ఉపసంహరించుకోవడం కష్టంగా ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని సెబి కెవైసి రిజిస్ట్రేషన్ ఏజెన్సీ ద్వారా పెట్టుబడిదారుడి మరణాన్ని నివేదించడానికి ఒక యంత్రాంగాన్ని ప్రవేశ పెట్టింది. కొత్త ఫ్రేమ్ వర్క్ జనవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుంది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి సహజ వ్యక్తులు అయిన పెట్టుబడి దారులు లేదా ఖాతాదారులతో ఇంటర్‌ఫేస్‌లను కలిగి ఉన్న నియంత్రిత సంస్థలు, నమోదిత మధ్యవర్తుల బాధ్యతలతో సహా కార్యాచరణ నిబంధనలను ఉంచింది. పెట్టుబడిదారుడి మరణాన్ని మరణించిన పెట్టుబడిదారుడి మరణ ధ్రువీకరణ పత్రం, పాన్‌తో పాటు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ వంటి ఏజెన్సీలకు నివేదించాలి. సెబి యొక్క తాజా నిబంధనల ప్రకారం పెట్టుబడి దారుడి మరణాన్ని జాయింట్ అకౌంట్ హోల్డర్లు, నామినీలు, న్యాయ ప్రతినిధి, కుటుంబసభ్యులు నివేదించవచ్చు. పెట్టుబడిదారుడి మరణం గురించి సమాచారం అందుకున్న తర్వాత సంబంధిత మధ్యవర్తి నోటిఫైయర్ లేదా నామినీ నుంచి పాన్‌తో పాటు మరణ ధ్రువీకరణ పత్రాన్ని పొందాలి. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ మోడ్ ద్వారా మరణ ధ్రువీకరణ పత్రాన్ని ధ్రువీకరించాలి. సంబంధిత మధ్యవర్తి నోటిఫైయర్ లేదా నామినీ నుంచి పెట్టుబడిదారుడి మరణం గురించి సమాచారాన్ని స్వీకరించిన తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం పొందే స్థితిలో లేకుంటే మరణించిన పెట్టుబడిదారుడికి సంబంధించి కెవైసి స్థితి ఫ్లాగ్ చేశారని, అది నామినీకి తెలియ చేయాలి. మరణ ధ్రువీకరణ పత్రం ధ్రువీకరణ తర్వాత కెఆర్ఎ కెవైసి రికార్డ్‌ను సిస్టమ్‌లో 'శాశ్వతంగా బ్లాక్ చేస్తుంది. అలాగే ఈ అప్ డేట్‌ను అన్ని లింక్ చేసిన మధ్యవర్తులకు తెలియ చేస్తుంది. కెఆర్ఎ బ్లాకింగ్‌కు సంబంధించిన ధ్రువీకరణ పొందాక అదే రోజున మరణించిన పెట్టుబడి దారుడి ఫోలియో ఖాతాలోని అన్ని డెబిట్ లావాదేవీల ను బ్లాక్ చేయాలి. షేర్ల బదలీ ప్రక్రియ గురించి కుటుంబ సభ్యుడు లేదా నామినీ ఏదైనా ఇతర నోటిఫైయర్‌కు 5రోజుల పాటు తెలియ చేస్తుంది. మరణ ధ్రువీకరణ పత్రం సమర్పణలో ఆలస్యమైతే సంబంధిత మధ్యవర్తి, సమా చారానికి సంబం ధించిన తదుపరి పని దినం నాటికి కెఆర్ఎ సిస్టమ్‌లో కెవైసి సవరణ అభ్యర్థనను సమర్పించాలి. పెట్టుబడిదారుడి మరణంపై సమాచారం స్వీకరించబడింది. నిర్ధారణ వేచి ఉంది అని వస్తుంది. తాజా సెబి సర్క్యులర్ ప్రకారం భౌతిక రూపంలో సెక్యూరిటీలను కలిగిఉన్న తమ పెట్టుబడిదారులకు అలాంటి కేంద్రీకృత యంత్రాంగానికి ప్రయోజనకరమైన ప్రాప్యతను అందించాలనుకునే లిస్టెడ్ కంపెనీలు తమ ఆర్‌టిఎల ద్వారా కెఆర్ఎతో కెనెక్టివిటీని ఏర్పాటు చేసుకోవచ్చు.

## మూడింతల రాబడినిచ్చిన 'ఫండ్స్'

**ముంబై, అక్టోబరు 15:** ప్రస్తుత కాలంలో చాలామంది స్టాక్ మార్కెట్‌లో తమ డబ్బును ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నప్పటికీ భయంతో వెనకడుగువేస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయంగా మ్యూచువల్ ఫండ్స్ ఎంచుకుంటున్నారు. చిన్న ఇన్వెస్టర్లు కూడా సిప్ రూపంలో పొదుపుకు అలవాటు పడుతున్నారు. పిల్లల చదువులు, సొంతింటి కల, వివాహం లేదా ఇతర అవసరాలకు డబ్బును దాచుకుంటున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చుల కారణంగా పిల్లల భవిష్యత్తు కోసం చాలా మంది మంచి ఫండ్స్ కోసం ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎస్‌బిఐ మాగ్నమ్ చిల్డ్రన్స్ బెనిఫిట్ ఫండ్ మూడేళ్లలోనే 3 రెట్లు రాబడిని అందించింది. ఇది లాక్ ఇన్ పిరియడ్ కలిగి ఉంటుంది. కనిష్టంగా 5 యేళ్లు దీనికి లాక్ ఇన్ పిరియడ్ ఉంటుంది. దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు మంచి రాబడులను అందించేందుకు ఫండ్ మొత్తాన్ని ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో పెట్టుబడి పెడుతోంది. దీని ఎక్స్‌పెన్స్ రేషియో డైరెక్ట్ ప్లాన్ కింద 0.94 శాతంగా ఉంది. యేడాదిలోపు ఫండ్ నుంచి నిష్క్రమిస్తే 3 శాతం ఎగ్జిట్ లోడ్ చెల్లించాల్సి



ఉంటుంది. ఎవరైనా ఇన్వెస్టర్ దీనిలో అత్యల్పంగా రూ.500 నుంచి తన సిప్‌ని ప్లాన్ చేసుకోవచ్చు. ఆగస్టు 31, 2023 నాటికి ఫండ్ కింద ఎసెట్స్ అండర్ మేనేజ్‌మెంట్ రూపంలో రూ.1,182.26 కోట్లను నిర్వహిస్తున్నారు. ఈ స్కీమ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, కెమికల్, ఎఫ్ఎంసిజి, వాటి రంగాల్లో 29 కంపెనీల్లో పెట్టుబడులను కలిగి ఉంది. అలాగే 0.85శాతం డెట్ కింద ఇన్వెస్ట్ చేసింది. 16.28శాతం ఇతర అసెట్ క్లాస్‌లలో పెట్టుబడి పెట్టబడింది. ఫండ్ పనితీరును గమనిస్తే 29 సెప్టెంబరు 2020న స్కీమ్ ప్రారంభమైనప్పుడు ఇందులో ఎవరైనా ఇన్వెస్టర్ రూ.10 లక్షలు పెట్టుబడిగా పెట్టినట్లయితే, ప్రస్తుతం దాని విలువ రూ.30.10 లక్షలుగా ఉంది. అలాగే సిప్ ద్వారా నెలకు రూ.10వేల పెట్టుబడి పెట్టిన వ్యక్తి మొత్తం రూ.3.60 లక్షల పెట్టుబడితో మూడేళ్లలో రూ.5.41 లక్షలు పొందేవారు.

## బ్యాంకు లాకర్‌లో ఇవి పెట్టడం నిషేధం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** మనలో చాలా మంది బ్యాంకు లాకర్లను వినియోగిస్తుంటారు. విలువైన బంగారం వస్తువులు, డాక్యుమెంట్ల కోసం ఎక్కువ మంది వీటిని తీసుకుంటూ ఉంటారు. కొందరు కరెన్సీ నోట్ల కట్టలను కూడా ఉంచుతారు. లాకర్ నిబంధనలను ఆర్‌బిఐ ఇటీవల సవరించింది. ఈ మేరకు కస్టమర్లతో నూతన లాకర్ ఒప్పందం చేసుకోవాలంటూ 2023 డిసెంబరు 31 వరకు గడువు ఇచ్చింది. చట్టబద్ధమైన వాటి నిల్వ కోసమే బ్యాంకు లాకర్ వినియోగించుకోవాలని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. అందుకని లాకర్ వినియోగదారులు, నిబంధనల మేరకే నడుచుకోవాలి. నిబంధనల ప్రకారం, ఆభరణాలు, డాక్యుమెంట్లను లాకర్లలో పెట్టుకోవచ్చు. కానీ నగదును ఉంచకూడదు. అలాగే ఆయుధాలు, పేలుడు పదార్థాలు, డ్రగ్స్ వంటి వాటిని కూడా లాకర్లలో పెట్టకూడదు. లాకర్‌లో పెట్టడానికి అనుమతి ఉన్నవి కూడా జాగ్రత్తగా పదిల పరచుకోవాలని లాకర్ నిబంధనలు సూచిస్తున్నాయి. డాక్యుమెంట్లు అయితే లామినేట్ చేసి పెట్టుకోవాలి. జ్యుయెల్లరీ అయితే ప్లాస్టిక్ లేదా మెటల్ బ్యాక్సుల్లో పెట్టి ఉంచుకోవచ్చు. లాకర్‌లో ఉంచినవాటికి నష్టం ఏర్పడితే అన్ని సందర్భాల్లోనూ బాధ్యత బ్యాంకులపై వేయడానికి కుదరదు. బ్యాంకు నిర్లక్ష్యం, ఉద్యోగుల మోసం వల్ల నష్టం ఏర్పడితే పరిహారం పొందొచ్చు. దోపిడీ, అగ్ని ప్రమాదాల వంటి వాటి కారణంగా లాకర్‌లో ఉంచిన వాటికి నష్టం జరిగితే పరిహారం పొందొచ్చు.



## వాణిజ్యం

## ఫ్యూయల్ క్రెడిట్ కార్డుతో డబ్బు ఆదా..

**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** ఈ రోజుల్లో చాలా మంది ఉద్యోగులు చేస్తున్న తరుణంలో తమ బ్యాంకుల నుంచి క్రెడిట్ కార్డులను పొందుతున్నారు. వీటి ద్వారా బహుమతులు, తగ్గింపులను పొందుతున్నారు. ఈ క్రమంలోనే చాలా మంది ఇంధన భారాన్ని తగ్గించుకునేందుకు ఫ్యూయెల్ కార్డులను ఎంపిక చేసుకుంటున్నారు. ఎలక్ట్రిక్ వాహనాలకు మారేంత వరకు కార్లు, టూవీలర్లకు తప్పకుండా పెట్రోల్, డీజిల్ కొనుగోలు తప్పనిసరి. అయితే మీరు ఇంధన క్రెడిట్ కార్డుని ఉపయోగించడం ద్వారా కచ్చితంగా ఇంధన ఖర్చులను తగ్గించుకోవచున. ఇవి తగ్గింపులు, ఉత్తేజకరమైన రివార్డులు, ఇంధన సర్‌ఛార్జ్ మినహాయింపులను పొందడంలో వాహనదారులకు సహాయపడతాయి. బిపిసిఎల్, ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం వంటి చమురు కంపెనీలు బ్యాంకుల భాగస్వామ్యంతో ఫ్యూయెల్ క్రెడిట్ కార్డులను అందిస్తున్నాయి. ఫ్యూయల్ క్రెడిట్ కార్డుతో ప్రయాణ బీమా, రోడ్‌సైడ్ అసిస్టెన్స్, హోటల్ స్టే, డైనింగ్ వంటి ఇతర ప్రయోజనాలను కూడా కస్టమర్‌లు పొందవచ్చు. ఇంధన క్రెడిట్ కార్డులను పొందడానికి వేర్వేరు బ్యాంకులు వివిధ అర్హత ప్రమాణాలను కలిగి ఉన్నాయి. కాబట్టి ముందుగాబ్యాంకును సంప్రదించి మీరు అర్హులో కాదో తెలుసుకోవడం ఉత్తమం. వీటి ప్రయోజనాలను పరిశీలిస్తే, ఫ్యూయెల్ కార్డులు మీరు ఇంధనాన్ని కొనుగోలు చేసిన ప్రతిసారీ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. ఉచిత ఇంధనం, గిఫ్ట్ వోచర్‌లు, ట్రావెల్ రివార్డులు, క్యాష్‌బ్యాక్‌తో పాటు మరిన్నింటిని పొందడానికి రీడీమ్ చేయగల రివార్డ్ పాయింట్‌లను అందిస్తాయి. ఈకార్డులు సర్‌ఛార్జ్ మినహాయింపులను కూడా అందిస్తాయి. వీటిలో ప్రతి ఇంధన చెల్లింపులపై ఒకశాతం నుంచి 2.5శాతం వరకు ఆదా చేసుకోవచ్చు. ముందుగా ఆఫర్‌లు,ప్రయోజనాలు, వడ్డీరేటు, ఫీజులు అర్హత ప్రమాణాలను సరిపోల్చడం ఉత్తమ మార్గం.

## ఎన్ఆర్ఐలకు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలు!

**ముంబై, అక్టోబరు 15:** భారతీయ బీమా సంస్థలు ఏదైనా గ్లోబల్ లోకేషన్‌లో నివసిస్తున్న ఎన్ఆర్ఐలకు ప్రత్యేక బీమా పథకాలను అందిస్తున్నాయి. విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం, భారతీయ మూలాల ప్రజలు వారి కుటుంబ అవసరాలను తీర్చడానికి బీమా పథకాలు పొందేందుకు అవకాశం ఇస్తుంది. ఫెమా చట్టం ప్రకారం భారతీయ జీవిత బీమా కంపెనీల్లో బీమా పొందిన వ్యక్తులు భారతదేశంలో నివసించాల్సిన అవసరం ఉండదు. ఎన్ఆర్ఐల కోసం భారతీయ జీవిత బీమా కంపెనీలు ఆన్‌లైన్ ద్వారా బీమా పథకాలను పొందేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. ఈ ఆన్‌లైన్ పథకాల వల్ల పాలసీ ఫీచర్లతో పాటు ప్రీమియం రేట్లు ఇతర కంపెనీలతో బేరీజు వేయడానికి ఉపయోగపడతాయి. అయితే ఎన్ఆర్ఐ జీవిత బీమా పొందాలంటే వారి ఆరోగ్య పరిస్థితికి సంబంధించి డాక్యుమెంట్లు బీమా సంస్థకు అందించాల్సి ఉంటుంది. భారతదేశంలోని బీమా సంస్థల ద్వారా బీమా పొందిన ఎన్ఆర్ఐకు ప్రీమియం రేట్లు వారు నివసించే దేశాన్ని బట్టి మారుతూ ఉంటాయి. ఒక్కోసారి నివసించే దేశాన్ని ఒట్టి బీమా సంస్థలు పాలసీను కూడా తిరస్కరించే అవకాశం ఉంటుంది. తక్కువ రిస్క్ ఉండే దేశాల్లో నివసించే ఎన్ఆర్ఐలు ఎలాంటి అడ్డంకులు లేకుండా పాలసీను పొందవచ్చు. ప్రమాదకర దేశాలు నిత్యం



రాజకీయ అస్థిరతతో ఉంటాయి. అందువల్ల నివాసితులను ప్రభావితం చేసేలా పౌర సంఘర్షణలతో పాటు హింసాత్మక ఘటనలు జరిగే అవకాశం ఉంటుంది. ఎన్ఆర్ఐలు భారతీయ బీమా సంస్థల్లో పాలసీను తీసుకుంటే కొన్ని మినహాయింపులను పరిశీలించాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా పన్ను మినహాయింపులను సరి చూసుకోవాల్సి ఉంటుంది. ఎందుకంటే బీమా మెచ్యూర్ అయ్యాక పన్ను మినహాయింపుల కారణంగా గణనీయమైన రాబడిని పొందవచ్చు. అయితే ఈ పన్ను మినహాయింపులు వాళ్లు నివసించే దేశానికి అనుగుణంగా ఉంటుంది. ప్రీమియం చెల్లింపులను ఖాతాదారులు విదేశీ కరెన్సీలో లేదా నాన్ రెసిడెంట్ ఆర్డనీరి ఖాతా (ఎన్ఆర్ఒ), నాన్ రెసిడెంట్ ఎక్స్‌టర్నెల్ (ఎన్ఆర్ఇ), ఫారిన్ కరెన్సీ నాన్ రెసిడెంట్ (ఎఫ్‌సిఎన్ఆర్) ఖాతాలతో సహా వివిధ భారతీయ బ్యాంకు ఖాతాల ద్వారా చేయవచ్చు. ముఖ్యంగా పాలసీ డాక్యుమెంట్లు మనం ప్రీమియాన్నిఎలా చెల్లించాలో నిర్ధారిస్తాయి. బీమా పాలసీ విదేశీ కరెన్సీలో నిర్ణయిస్తే ప్రీమియంలు ఎన్ఆర్ఐ ఖాతా ద్వారా సేకరిస్తారు. అలాగే డెత్ క్లెయిమ్ చేయాలంటే నామినీ పాలసీ డాక్యుమెంట్‌లో నిర్దేశించిన తుది మెచ్యూరిటీలకు సంబంధించి అవి పేర్కొన్న కరెన్సీలో అందిస్తారు. డెత్ క్లెయిమ్‌కు సంబంధించి పేర్కొన్న అన్ని వివరాలను నామినీ అందించాలి. ముఖ్యంగా ఎన్ఆర్ఐ మరణించిన దేశంలోని భారత రాయబారి కార్యాలయం ధ్రువీకరించిన మరణ ధ్రువీకరణ పత్రం అందించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.